స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 138 | మంగళవారం, అక్టోబర్ 6, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 12 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 138 | TUESDAY, OCTOBAR 6, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 12 | RS : 5-00 |


## రేవంత్ సర్కార్ కుట్రలు

- వారసత్వ కట్టడాలను కూల్చేసే పన్నాగం బొగ్గు గని ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలి
- లేకుంటే పెద్ద ఎత్తున మేం ఉద్యమిస్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2 లో..

## ఫారమ్-6 మార్పులకు
# అనుమతి ఇవ్వలేదు



- మార్పు ఎవరు చేశారో తెలుసుకుంటాం
- రికార్డులు చూశాకే పూర్తిస్థాయి విచారణ
- ఫారమ్-6 మార్పులపై సుప్రీం వ్యాఖ్యలు
- సీఈసీ జ్ఞానేశ్ నిర్ణయాలపై పిటిషన్లు..
- కేంద్రం, ఈసీకి సుప్రీం నోటీసులు జారీ
- వారంలో సమాధానం ఇవ్వాలని ఆదేశం
- 'సర్' కోసం అదనపు డిక్లరేషన్ చేర్చాం
- ఫారమ్-6ను సవరించలేదని ఈసీ స్పష్టం

న్యూఢిల్లీ: కొత్త ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఉపయోగించే ఫారమ్-6లో చేసిన మార్పులపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సవరించిన ఫారమ్-6కు తాము అనుమతి ఇవ్వలేదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. ఈ వ్యవహారాన్ని పూర్తిగా పరిశీలిస్తామని చెప్పారు. ఫారమ్-6లో అసలు మార్పు జరిగిందా? జరిగితే ఎవరు చేశారు? అనే విషయాలను తేల్చాల్సి ఉందని కోర్టు తెలిపింది. దీనికి సంబంధించిన రికార్డులు తమ ముందుకు వచ్చిన తర్వాతే అంశాన్ని లోతుగా పరిశీలిస్తామని సీజేఐ చెప్పారు. "సవరించిన ఫారమ్-6ను మేం ఆమోదించలేదు. ఇది స్పష్టం" అని జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. అయితే ఫారమ్-6ను సవరించలేదని ఎన్నికల సంఘం చెబుతోంది. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (సర్) కోసం కొత్త ఓటర్లకు అదనపు డిక్లరేషన్ మాత్రమే మిగతా 2లో..

## బోగస్ ఫారం-7లపై
## చర్యలు తీసుకోండి

- కొన్ని ప్రాంతాల్లో ముందే ప్రింట్ చేసిన ఫారం-7లు భారీగా సమర్పిస్తున్నట్లు సమాచారం
- దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు
- అధికారులకు సీఈవో సుదర్శన్‌రెడ్డి ఆదేశం




2 లో..



## ప్రొద్దుటూరులో జల్ జీవన్ మిషన్ ప్రత్యేక
# పైలాన్ ఆవిష్కరణ

- తాగునీటి ప్రాజెక్టుల సమాచారానికి ప్రత్యేక వేదిక రూ.30,156 కోట్ల పనుల వివరాల ప్రదర్శన
- ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నీరే ప్రభుత్వ లక్ష్యం
- గ్రామీణ మౌలిక వసతుల బలోపేతానికి పెద్దపీట
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

ప్రొద్దుటూరు, అక్టోబర్ 5 (వార్త వేదిక సూర్య):

రాష్ట్ర ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న జల్ జీవన్ మిషన్ – అమరజీవి జలధార కార్యక్రమానికి సంబంధించి ప్రత్యేక సమాచార పైలాన్‌ను ప్రొద్దుటూరు పట్టణంలోని అమృత్ నగర్ కూడలిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న తాగునీటి ప్రాజెక్టుల వివరాలను ప్రజలకు చేరవేయాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక పైలాన్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రూ.30,156 కోట్ల భారీ వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న తాగునీటి ప్రాజెక్టుల సమాచారాన్ని ఈ పైలాన్‌లో పొందుపరిచారు. గ్రామీణ ప్రాంతాలకు రక్షిత తాగునీరు అందించేందుకు చేపడుతున్న వివిధ పథకాలు, బహుళ గ్రామాల నీటి సరఫరా పథకాలు, తాగునీటి మౌలిక వసతుల విస్తరణకు సంబంధించిన ముఖ్య వివరాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా ప్రదర్శించారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ప్రభుత్వ సంకల్పాన్ని ఈ పైలాన్ ప్రతిబింబిస్తోందని అధికారులు పేర్కొన్నారు. మిగతా 2లో..

## సన్నబియ్యం ధరల పెరుగుదలపై
# హరీశ్‌రావు ఆందోళన

- నిత్యావసర ధరల నియంత్రణలో ప్రభుత్వం విఫలమైందని విమర్శ
- ధరల పెరుగుదలపై వెంటనే సమీక్ష నిర్వహించాలని డిమాండ్
- బ్లాక్‌మార్కెట్, అక్రమ నిల్వలపై చర్యలు తీసుకోవాలని సూచన




హైదరాబాద్, అక్టోబర్ 5 (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలో సన్నబియ్యం సహా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, ధరల నియంత్రణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. సామాన్య ప్రజలపై పెరుగుతున్న ధరల భారం తీవ్ర ప్రభావం చూపుతున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. నిత్యావసరాల ధరలను అదుపులోకి తీసుకురావడానికి తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సన్నబియ్యం ధరలు కేవలం 4నెలల వ్యవధిలోనే 25 శాతం వరకు పెరిగాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. రికార్డు స్థాయిలో పంట ఉత్పత్తి సాధించామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ మార్కెట్లో బియ్యం ధరలు ఆకాశాన్ని అంటడం వెనుక కారణాలు ఏమిటో ప్రజలకు వివరించాలని కోరారు. ఉత్పత్తి పెరిగినప్పుడు ధరలు తగ్గాల్సి ఉండగా పెరగడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. రైతులకు కనీస మద్దతు ధర కూడా సరిగా అందడం లేదని, మరోవైపు వినియోగదారులు అధిక ధరలకు బియ్యం కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. రైతు, వినియోగదారుడు ఇద్దరూ నష్టపోతుండగా మధ్యవర్తులు మాత్రం భారీగా లాభపడుతున్నారని ఆరోపించారు. ఈ పరిస్థితిపై ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బియ్యంతో పాటు ఉల్లి, వెల్లుల్లి, పలి నూనె, పెసరపప్పు, కందిపప్పు వంటి నిత్యావసర వస్తువుల ధరలు కూడా భారీగా పెరిగాయని హరీశ్‌రావు తెలిపారు. ధరల పెరుగుదలతో మిగతా 2లో..



## మహిళలపై నేరాలను అరికట్టండి

- శిక్షలతో దుండగులకు వణుకు పుట్టాలి
- సామాజిక వ్యతిరేక శక్తుల్లో భయం సృష్టించాలి
- ఢిల్లీ పోలీసులకు సుప్రీంకోర్టు కీలక సూచన
- ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో అత్యాచార ఘటనలపై విచారణ

2 లో..



## స్విస్ అధ్యక్షుడు గై పార్మెలిన్‌తో
# ప్రధాని మోదీ భేటీ

- భారత్-స్విట్జర్లాండ్ సంబంధాల బలోపేతంపై దృష్టి
- పలు కీలక అంశాలపై అభిప్రాయాల మార్పిడి

న్యూఢిల్లీ: భారత పర్యటనకు వచ్చిన స్విట్జర్లాండ్ సమాఖ్య అధ్యక్షుడు గై పార్మెలిన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. హైదరాబాద్ హౌస్‌లో జరిగిన ఈ సమావేశానికి ముందు ఇరు నాయకులు ఆత్మీయంగా పలకరించుకుని పరస్పర అభివాదాలు చేసుకున్నారు. ఈ భేటీ భారత్-స్విట్జర్లాండ్ ద్వైపాక్షిక సంబంధాలకు మిగతా 2లో..





## సింగరేణి కార్మికులకు
# దసరా బొనాంజా

- ఒక్కో ఉద్యోగికీ రూ.1,10,250 బోనస్
- బోనస్‌పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కీలక ప్రకటన

హైదరాబాద్, అక్టోబర్ 5 (వార్త వేదిక సూర్య):

దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకుని సింగరేణి కార్మికులకు కేంద్రం బోనస్‌ను ప్రకటించింది. ఈ మేరకు ఒక్కో ఉద్యోగికి రూ.1,10,250 చొప్పున బోనస్ ఇవ్వాలని నిర్ణయించినట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, సింగరేణి భవిష్యత్తు కోసం యాజమాన్యం, కార్మికులు మరింత సమన్వయంతో పనిచేయాలని కోరారు. మిగతా 2లో..



## డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ ఏర్పాటు చేయండి

- ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు నిర్మించండి
- అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి
- గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు డీపీఆర్ వేగవంతం చేయాలి
- కేంద్ర మంత్రి గడ్కరీకి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విజ్ఞప్తి

2 లో..

## 9లోగా రూ.లక్ష కట్టకపోతే
# ఇందిరమ్మ ఇల్లు రద్దు!

- హైదరాబాదు లబ్ధిదారులకు అల్టిమేటం..
- ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం తుది హెచ్చరిక
- అక్టోబరు 9 లోగా డబ్బులు చెల్లించాలని ఆదేశం



హైదరాబాద్, అక్టోబర్ 5 (వార్త వేదిక సూర్య):

హైదరాబాద్ నగరంలో క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల టవర్ల లబ్ధిదారులకు తెలంగాణ హౌసింగ్ బోర్డు కీలక ప్రకటన చేసింది. లబ్ధిదారులు తమ వాటాగా చెల్లించాల్సిన లక్ష రూపాయల మొత్తానికి అక్టోబరు 9వ తేదీని తుది గడువుగా నిర్ణయించింది. ఈ గడువులోగా డబ్బు చెల్లించని వారి ప్రొవిజినల్ అలాట్‌మెంట్ లెటర్లను ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే రద్దు చేస్తామని స్పష్టం చేసింది. తెలంగాణ హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్, హౌసింగ్ కమిషనర్ వి.పి.గౌతమ్ ఆదివారం ఈ వివరాలు వెల్లడించారు. క్యూర్ పరిధిలోని 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 5,501 మందికి ప్రొవిజినల్ అలాట్‌మెంట్ లెటర్లు జారీ చేయగా, ఇప్పటివరకు 3,271 మంది (దాదాపు 59.46 శాతం) మాత్రమే తమ చెల్లింపులు పూర్తి చేసినట్లు తెలిపారు. మిగిలిన లబ్ధిదారులు కూడా వెంటనే స్పందించి, గడువులోగా ఆన్‌లైన్‌లో చెల్లింపులు పూర్తి చేయాలని ఆయన కోరారు. అక్టోబరు 9 తర్వాత గడువును పొడిగించే ప్రసక్తే లేదని కమిషనర్ గౌతమ్ తేల్చిచెప్పారు. గడువులోగా చెల్లించడంలో విఫలమైన వారి కేటాయింపులను రద్దు చేసి, ఆ ఖాళీలను వెయిటింగ్ లిస్టులో ఉన్న సుమారు 35వేల మంది అర్హులైన దరఖాస్తుదారులకు కేటాయిస్తామన్నారు. మిగతా 2లో..

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY సంపుటి:2 | సంచిక: 138 మంగళవారం 6 అక్టోబర్, 2026

## సన్నబియ్యం ధరల పెరుగుదలపై హరీశ్‌రావు ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

సామాన్య కుటుంబాల వంటింటి బడ్జెట్ పూర్తిగా దెబ్బతింటోందని పేర్కొన్నారు. పెరుగుతున్న ధరల కారణంగా ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరల నియంత్రణ బాధ్యత కలిగిన పౌరసరఫరాల శాఖ తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. మార్కెట్లలో ధరల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించి అవసరమైన చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వ యంత్రాంగం ప్రేక్షక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రజల ఇబ్బందుల ను దృష్టిలో ఉంచుకొని వెంటనే సమీక్ష సమావేశం నిర్వహించాలని కోరారు. బ్లాక్‌మార్కెట్, అక్రమ నిల్వలు, కృత్రిమ కొరత సృష్టించడం, అధిక లాభాల కోసం ధరలను పెంచడం వంటి అంశాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పని చేసి సన్నబియ్యం సహా నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని, సామాన్య ప్రజలపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని కోరారు.

## 9లోగా రూ.లక్ష కట్టకపోతే ఇందిరమ్మ ఇల్లు రద్దు!

(మొదటి పేజీ తరువాయి)

రాబోయే నెలల్లో లాటరీ పద్ధతిలో ఈ కేటాయింపులు ఉంటాయని ఆయన వివరించారు. అయితే, ప్రభుత్వం ఆన్‌లైన్‌లో డబ్బు చెల్లించాలని చెబుతుండటంతో, ఆ పద్ధతి తెలియని పలువురు లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. పథకం, కేటాయింపు, చెల్లింపులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం లబ్ధిదారులు తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ ను సందర్శించాలని లేదా హౌసింగ్ బోర్డు కాల్ సెంటర్ 040-24603572లో సంప్రదించాలని అధికారులు సూచించారు. కేటాయింపుదారులకు వారి రిజిస్టర్డ్ మొబైల్ నంబర్లకు వాట్సాప్ ద్వారా కూడా సమాచారం పంపుతున్నట్లు వారు తెలిపారు.



## మహిళలపై నేరాలను అరికట్టండి

న్యూఢిల్లీ: మహిళలపై నేరాలకు పాల్పడే సామాజిక వ్యతిరేక శక్తుల మనసుల్లో భయాన్ని సృష్టించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నేరం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే, నేరాలు జరగకుండా నివారించడమే అత్యంత ముఖ్యమని ఢిల్లీ పోలీసులకు హితవు పలికింది. ఇటీవల ఢిల్లీ-జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్)లో వరుసగా చోటుచేసుకున్న అత్యాచార ఘటనలపై సుమోటోగా విచారణ చేపట్టిన ధర్మాసనం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా పోలీసుల పనితీరుపై పలు సూచనలు చేసింది. విచారణ సందర్భంగా జస్టిస్ పార్థీవాలా మాట్లాడు తూ.. "మహిళలపై దాడులకు పాల్పడాలను కునే దుండగులకు తాము పట్టుబడితే తీవ్ర మైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందనే భయం ఉండాలి. అలాంటి వాతావరణాన్ని మీరు కల్పించాలి" అని పోలీసులను ఆదేశిం చారు. నేరాలను అరికట్టేందుకు నివారణ చర్యలను మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా న్యాయస్థానం నొక్కి చెప్పింది. ఢిల్లీలో మహిళల భద్రతకు సంబంధించి పలు నిర్దిష్ట ఆదేశాలను ధర్మాసనం జారీ చేసింది. సమస్యాత్మక ప్రాంతాల్లో బీట్ పెట్రోలింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని, వెలుతురు సరిగా లేని ప్రదేశాలను గుర్తించి వెంటనే లైటింగ్ సౌకర్యం మెరుగుపరచాలని సూచించింది. అలాగే, నిఘా వ్యవస్థలను పటిష్ఠం చేయాలని తెలిపింది. దుండగులు, పోకిరీలు ఎక్కువగా గుమికూడే అక్రమ తినుబండారాల కేంద్రాలు, మద్యం దుకాణాలపై కఠిన చర్య లు తీసుకోవాలని ఆదేశించింది. ముఖ్యంగా విద్యాసంస్థల సమీపంలో అమ్మాయిలను వేధించే వారిపై ఉక్కుపాదం మోపాలని స్ప ష్టం చేసింది. దేశ రాజధాని పరిధిలో మైనర్లపై జరిగిన లైంగిక దాడులతో సహా వరుస అత్యాచార ఘటనల నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ కేసును సుమోటోగా విచారణకు స్వీకరిం చింది. గతంలో కూడా కోర్టు మహిళల భద్రత పై ఆడిట్ నిర్వహించాలని, ఇతర తాత్కాలిక చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసిన విష యం తెలిసిందే. తాజా విచారణలో తీసుకున్న చర్యలపై పూర్తి వివరాలతో నివేదిక సమర్పిం చాలని ఢిల్లీ పోలీసులను ధర్మాసనం ఆదేశిం చింది.

# ఫారమ్-6 మార్పులకు అనుమతి ఇవ్వలేదు

(మొదటి పేజీ తరువాయి)

జత చేశామని వివరిస్తోంది. ఈ అదనపు ప్రకటనను జులైలో చేర్చారు. ఇందులో తల్లిదండ్రులు లేదా తాత, అమ్మమ్మల పాత ఓటరు జాబితా వివరాలను అనుసంధానించాల్సి ఉంటుంది. ఫారమ్-6 రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్-1960లో భాగం. ఈ నిబంధనల్లో మార్పులు చేయాలంటే అధికారికంగా సవరణ చేయాల్సి ఉంటుంది. సెప్టెంబరు 29న తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాకేత్ గోఖలే ఈ అంశాన్ని లేవనెత్తారు. ఫారమ్-6 మార్పులకు సంబంధించి ఎన్నికల సంఘం నుంచి ఎలాంటి ప్రతిపాదన తమ వద్ద లేదని న్యాయశాఖ ఆర్టీఐ సమాధానంలో చెప్పినట్లు ఆయన తెలిపారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఒంటరిగానే నిర్ణయాలు తీసుకున్నారా? అనే అంశంపైనా సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది. ఈ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వానికి, భారత ఎన్నికల సంఘానికి (ఈసీఐ) నోటీసులు జారీ చేసింది. వారం రోజుల్లోగా తమ స్పందన తెలియజేయాలని ఆదేశించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీ, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లపై విచారణ జరిపింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, ఫారం 6లో మార్పులు వంటి పలు కీలక నిర్ణయాలను సీఈసీ జ్ఞానేశ్ కుమార్ మిగతా ఇద్దరు కమిషనర్ల ఆమోదం లేకుండా ఏకపక్షంగా తీసుకున్నారని పిటిషనర్లు ఆరోపించారు. ఎన్నికల సంఘం వంటి బహుళ సభ్యుల కమిషన్‌లో నిర్ణయాలు ఏకగ్రీవంగా లేదా మెజారిటీ ప్రాతిపదికన జరగాలని, కానీ ఇక్కడ అలా జరగలేదని వారు కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, ఈసీ తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తామని స్పష్టం చేసింది. "రాజ్యాంగబద్ధమైన సంస్థలు చట్టానికి లోబడి పనిచేయాలి. ఒకవేళ తీసుకున్న నిర్ణయాలు చట్టవిరుద్ధమని తేలితే, వాటిని రద్దు చేస్తాం" అని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. అయితే, సీఈసీగా జ్ఞానేశ్ కుమార్ విధులకు ఆటంకం కలిగించేలా లేదా ఆయనను సస్పెండ్ చేసేలా ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడానికి కోర్టు నిరాకరించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల సంఘానికి ఉన్న అధికారాలను సీఈసీ ఒక్కరే కాకుండా, ముగ్గురు సభ్యుల కమిషన్ సంయుక్తంగా వినియోగించేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్లు తమ పిటిషన్‌లో కోరారు. ప్రస్తుతం సుప్రీంకోర్టు నోటీసులతో ఈ వ్యవహారంపై కేంద్రం, ఈసీ ఎలాంటి వివరణ ఇస్తాయనేది ఆసక్తికరంగా మారింది. గత 10 నెలల్లో 'సర'కు సంబంధించిన నిర్ణయాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి పలుమార్లు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు ఇటీవల ఓ కథనం వెలువడిన విషయం తెలిసిందే.

# బోగస్ ఫారం-7లపై చర్యలు తీసుకోండి

హైదరాబాద్, అక్టోబర్ 5 (వార్త వేదిక సూర్య):

ఓట్ల తొలగింపు కోసం బోగస్ ఫారం-7 సమర్పిస్తే చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో ముందే ప్రింట్ చేసిన ఫారం-7లు భారీగా సమర్పిస్తున్నట్లు సమాచారం అందుతోందని సీఈవో తెలిపారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇస్తే చట్ట ప్రకారం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అనర్హులకు ఓటు ఉన్నట్లయితే అభ్యంతరం వ్యక్తం చేస్తూ తొలగించాలని కోరుతూ ఫారం 7 సమర్పించాల్సి ఉంటుంది. అయితే హైదరాబాద్‌లోని ముషీరాబాద్, గోషామహల్, చంద్రాయణగుట్ట నియోజకవర్గాల్లో కొందరి ఓటు తొలగించేందుకు భారీగా బోగస్ ఫారం-7లు సమర్పిస్తున్నారని ఇటీవల సీఈవోకు కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసింది. దీంతో అప్రమత్తమైన సీఈవో కార్యాలయం రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల ఎన్నికల అధికారులకు ఆదేశాలు జరిపింది. ఫారం-7లపై క్షుణ్ణంగా విచారణ జరిపిన తర్వాతే ఓటు తొలగించాలని స్పష్టం చేసింది. ఫారం-7తో పాటు కొత్త ఓటు కోసం ఫారం-6 ఇతర అప్లికేషన్‌లలో కూడా ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమచారం, డిక్లరేషన్ ఇస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిందేనని సీఈవో స్పష్టం చేశారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు ఎల్లుండితో ముగియనుంది. ర్?లో భాగంగా తెలంగాణలో అనేక ప్రాంతాల్లో ఎవరి పేర్లు తొలగించాలో పేర్కొంటూ ప్రింటెడ్? ఫారం-7 పత్రాలు లభించాయి. హైదరాబాద్ పరిధిలోని ముషీరాబాద్ నియోజకవర్గంలోని పోలింగ్ బూత్ పరిధిలో పత్రాలు లభించాయని సుదర్శన్?రెడ్డికి కాంగ్రెస్? పార్టీ ఎన్నికల విభాగం నేతలు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ బహదూర్‌పుర నియోజకవర్గంలో ప్రింటెడ్? పారం-7 పత్రాలు శుక్రవారం దర్శనమిచ్చాయి. తాజాగా శనివారం గోషామహల్ నియోజకవర్గంలోనూ లభించాయి. దీంతో అసలు ఈ పత్రాలు ఎక్కడి నుంచి వస్తున్నాయి. ఎవరు వీటిని ప్రింట్? చేస్తున్నారు. బీఎల్?వోలకు ఎవరు ఇస్తున్నారు. ఎవరైనా ప్రణాళిక ప్రకారం చేస్తున్నారా అనే అనుమానం రాజకీయ పార్టీల్లో నెలకొంది. ఫారం-6ను వినియోగించి కొత్త ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. అదే ఫారం-8 ను వినియోగించి అడ్రస్?లో మార్పులు, పేర్లలో తప్పులను సరిచేసుకొనే అవకాశం ఉంది. అయితే ఫలానా వ్యక్తి ఓటును తొలగించాలని దరఖాస్తు చేసుకోవాంటే ఫారం-7ను వినియోగించుకోవాల్సి ఉంటుంది. సంబంధిత ఓటరుపై అనుమానం కలిగినా, అది నకిలీ ఓటు లేదా డూప్లికేట్? ఓటు అని సందేహం కలిగినా, సంబంధిత ఓటరు మృతి చెందినా, వ్యక్తులు సంబంధిత చిరునామాలో లేకపోయినా ఇలా అనేక కారణాలతో ఫారం-7 ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. ఇక్కడి లభించిన వాటిలో తొలగించాల్సిన ఓటరు వివరాలను ఫారం-7లో ప్రింట్? చేసి వాటిని కట్టలు కట్టలుగా తెచ్చి బీఎల్?వోలకు ఇస్తుండటంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అవగాహన ఉన్న బీఎల్?వోలు ఎవరూ ఇలాంటి ప్రింటెడ్? పారాలను తీసుకోరు. ఈ విషయం తెలియని వారు స్వీకరించి ముందుకువెళ్లే అవకాశం ఉంది. అలా జరగడంతోనే ఈ విషయం వెలుగులోకి వచ్చింది. గ్రేటర్? హైదరాబాద్? పరిధిలోని ఈ తరహా ఘటనలు బయటకు వస్తుండటంతో ఎన్నికల అధికారులు దృష్టి సారించారు. ముషీరాబాద్? నియోజకవర్గంలో జరిగిన ఘటనపై విచారణకు ఆదేశించారులో తెలంగాణలో ఇప్పటి వరకు ఫలానా వారి ఓట్లను తొలగించాలంటూ ఎన్నికల అధికారులకు దాదాపుగా 29 వేల దరఖాస్తులు అందాయి. దీంతో తప్పుడు ఫారాలు సమర్పిస్తే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సీఈవో ఆదేశించారు. ఓటర్ల జాబితా నుంచి నిజమైన ఓటర్ల పేర్ల తొలగింపునకు ప్రీ-ఫిల్డ్ ఫారం-7 దరఖాస్తుల కుట్రపై హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్‌కు టీపీసీసీ ఫిర్యాదు చేసింది. టీపీసీసీ ఎన్నికల సమన్వయ కమిటీ చైర్మన్ పులిపాటి రాజేష్ కుమార్, సభ్యులు ఫిర్యాదు చేశారు. ముషీరాబాద్, బహదూర్‌పురా, గోషామహల్ నియోజకవర్గాల్లో ఒకే తరహా ఘటనలు జరిగాయని ఆరోపించారు. ప్రీ-ఫిల్డ్ ఫారం-7లను ఎవరు తయారు చేశారు, ఎక్కడ ప్రింట్ చేశారు, ఎవరు పంపిణీ చేశారు? అనే దానిపై దర్యాప్తు చేయాలని కోరారు. ఓటర్ల వ్యక్తిగత ఎన్నికల సమాచారాన్ని ఎక్కడి నుంచి సేకరించారో తేల్చాలని కోరారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయం పాత్రపైనా కూడా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఆరోపణలు నిజమైతే రాజకీయ హోదాతో సంబంధం లేకుండా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

## రేవంత్ సర్కార్ కుట్రలు

హైదరాబాద్, అక్టోబర్ 5 (వార్త వేదిక సూర్య):

రేవంత్ రెడ్డి సర్కార్ రాష్ట్రంలో భూములు దోచుకోవడం అయిపోయింది. ఇక భూముల లోపల ఉన్న సంపద దోచుకొని, వారసత్వ కట్టడాలను కూల్చడానికి రేవంత్ సర్కార్ కుట్రలు పన్నుతుందని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ మేరకు ఎక్స్ లో ఆరోపించారు. రామప్ప దేవాలయానికి అతి సమీపంలో ఓపెన్ కాస్ట్ బొగ్గు గని ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవడం దారుణమని అన్నారు. మీటర్ల కొద్ది లోతులో తవ్వకాలు, బ్లాస్టింగ్స్ చేయడం వల్ల తెలంగాణ శిల్పకళకు ప్రతిరూపం, యునెస్కో ద్వారా ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాల యానికి, రామప్ప చెరువుకు తీవ్ర ముప్పు వాటిల్లనుందని ఆందోళన వ్యక్తం చేశారు. వారసత్వ సంపదను ధ్వంసం చేసే కుట్రలను బీఆరఎస్ వ్యతిరేకిస్తుందని వెల్లడించారు. ప్రఖ్యాత రామప్ప దేవాలయానికి హాని చేసే ఓపెన్ కాస్ట్ బొగ్గు గని ప్రతిపాదనను వెంటనే వెనక్కి తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## కేబీఆర్ పార్క్ చుట్టూ శాశ్వతంగా వన్‌వే

### జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ ప్రకటన

హైదరాబాద్, అక్టోబర్ 5 (వార్త వేదిక సూర్య):

హైదరాబాద్ నగరంలోని కేబీఆర్ పార్క్ చుట్టూ ప్రస్తుతం ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న వన్-వే ట్రాఫిక్ విధానాన్ని శాశ్వతం చేయనున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ సోమవారం ప్రకటించారు. దీనితో పాటు, ఈ ప్రాంతంలో గతంలో ప్రతిపాదించిన హెచ్-సిటీ ఇన్‌ఫ్రా పనుల్లో కొన్నింటిని రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ నిర్ణయం ద్వారా సుమారు రూ. 400 కోట్ల మేర ప్రజాధనం ఆదా కానుంది. సోమవారం కేబీఆర్ పార్క్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ మార్గాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించిన అనంతరం కమిషనర్ మీడియాతో మాట్లాడారు. వన్-వే విధానం, ఫ్రీ-లెఫ్ట్ టర్న్‌ల ఏర్పాటు వల్ల ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గి, వాహనాల రాకపోకలు మెరుగుపడ్డాయని ఆయన తెలిపారు. సవరించిన ప్రణాళిక ప్రకారం, నాగార్జున సర్కిల్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు ఆరు వరుసల స్టీల్ బ్రిడ్జి (ఫ్లైఓవర్) నిర్మిస్తామని, దీనిని ఏడాది కాలంలోనే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. అలాగే కేబీఆర్ పార్క్ సమీపంలో ఒక అండర్‌పాస్?ను కూడా నిర్మించనున్నట్లు పేర్కొన్నారు.

## డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ ఏర్పాటు చేయండి

హైదరాబాద్, అక్టోబర్ 5 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్రప్రభుత్వం సహకరించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి రాష్ట్ర ఆర్?అండ్?బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్? రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కనెక్టివిటీని మరింత బలోపేతం చేయడంతో పాటు హైదరాబాద్?లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడం, రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం, ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేసేలా పలు కీలక ప్రాజెక్టులకు కేంద్రం సాయం అందించాలని ఆయన కోరారు. గుజరాత్?లో స్టాట్యూ ఆఫ్ యూనిటీ ప్రాంగణంలో జరుగుతున్న 'చింతన్ శివిర' --2026 కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి గడ్కరీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.ఎల్బీనగర్-హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ వెంటనే మంజూరు చేయాలని కేంద్రమంత్రి గడ్కరీకి కోమటిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎన్?హెచ్?-65, 602 లేన్ల విస్తరణ, ఆర్?ఆర్?ఆర్ ఉత్తర--దక్షిణ భాగాలు, హైదరాబాద్--అమరావతి ఎక్స్‌ప్రెస్‌వే అంశాలపై చర్చించారు. హైదరాబాద్--శ్రీశైలం ఎన్?హెచ్?? -765పై ఎలివేటెడ్ కారిడార్ కోసం విజ్ఞప్తి చేసినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ తూర్పు ప్రాంతంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం చూపేందుకు ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు సుమారు 6 కి.మి మేర డబుల్ డెక్కర్ విధానంలో ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఎన్‌హెచ్ - 65లో ఎల్‌బీనగర్--మల్కాపూర్ సెక్షన్‌ను సర్వీస్ రోడ్లతో సహా ఆరు (602) లేన్లుగా అభివృద్ధి చేసేందుకు రూ.545 కోట్లతో కేంద్రం అనుమతులు ఇచ్చిందని తెలిపారు. ఎక్కువగా నిర్మాణాలు ఉన్న ప్రాంతాల్లో ఆరఈ వాల్‌కు బదులుగా వయాడక్ట్ విధానంలో నిర్మాణం చేపట్టాలని ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయని నితిన్? గడ్కరీకి కోమటిరెడ్డి వివరించారు. మియాపూర్ --ఎల్బీనగర్ మెట్రో రైలు కారిడార్‌ను రెండో దశలో హయత్‌నగర్ వరకు పొడిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో, మెట్రోతో సమన్వయం ఉండేలా డబుల్?డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌కు 2026--27 వార్షిక ప్రణాళికలో చోటు కల్పించి మంజూరు చేయాలని గడ్కరీని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు. తెలంగాణలో పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలకు మెరుగైన కనెక్టివిటీ కల్పించేందుకు పర్వతమాల పథకం కింద రూ.1,230 కోట్ల అంచనా వ్యయంతో ఐదు రోప్‌వే ప్రాజెక్టులకు మంజూరు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, నల్గొండ హనుమాన్ హిల్, నాగార్జునసాగర్--నాగార్జునకొండ, పెద్దపల్లి జిల్లా మంథని రామగిరి కోట, నిజామాబాద్ కిల్లా రామాలయం ప్రాంతాల్లో ఈ రోప్‌వేలను ప్రతిపాదించినట్లు తెలిపారు.తెలంగాణ-- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలిపే హైదరాబాద్--విజయవాడ--మచిలీపట్నం ఎన్?హెచ్? - 65ను ఆరు(602) లేన్లుగా విస్తరించే ప్రాజెక్టును వేగవంతం చేయాలని మంత్రి కోమటి రెడ్డి విజ్ఞప్తి చేశారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి సీఆర్?ఐఎఫ్ పథకం కింద తెలంగాణ రాష్ట్రంలో 33 రహదారి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. మొత్తం 511.68 కి.మి. పొడవుతో చేపట్టనున్న ఈ పనులకు రూ.1,227.75 కోట్ల అంచనా వ్యయం అవుతుందని తెలిపారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రతిపాదించిన ఈ పనులు రాష్ట్రవ్యాప్తంగా సమతుల్య ప్రాంతీయ అభివృద్ధికి ఎంతో కీలకమని, వీటిని పరిశీలించి 2026--27 సీఆర్.ఐఎఫ్ పథకం కింద మంజూరు చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డులోని ఉత్తర భాగానికి ఆర్థిక, కేంద్ర మంత్రివర్గ ఆమోదం త్వరగా ఇవ్వాలని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు. సంగారెడ్డి--నర్సాపూర్--తూప్రాన్--గజ్వేల్--జగదేవ్‌పూర్--భువనగిరి--చౌటుప్పల్ మార్గంలో 161.518 కి.మీ. మేర నిర్మించనున్న ట్రిబుల్ ఆర్ ఉత్తర భాగానికి భూసేకరణ వ్యయంలో 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఇప్పటికే 90 శాతానికి పైగా భూములకు అవార్డులు ఆమోదమయ్యాయని, ఎన్.హెచ్.ఏఐ టెండర్లు కూడా ఆహ్వానించినందున వీలైనంత త్వరగా ఆర్థిక, కేబినెట్ ఆమోదాలు ఇవ్వాలని కోరారు.



## ప్రొద్దుటూరులో జల్ జీవన్ మిషన్ ప్రత్యేక పైలాన్ ఆవిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)

గండికోట జలాశయం ఆధారంగా అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో నిర్మిస్తున్న ప్రధాన తాగునీటి ప్రాజెక్టులతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న పనుల వివరా లను కూడా ఇందులో చేర్చారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి కొరతను శాశ్వతంగా నివారించేందుకు చేపడుతున్న చర్యలు, కొత్త పైపులైన్ల నిర్మాణం, నిల్వ కేంద్రాల ఏర్పాటు, పంపింగ్ వ్యవస్థల అభివృద్ధి వంటి అంశాలను ప్రత్యేకంగా వివరించా రు. ఈ ప్రాజెక్టుల ద్వారా లక్షలాది కుటుంబాలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు తొమ్మిది వేల గ్రామాల్లో అమలు చేస్తున్న ఏకగ్రామ తాగునీటి పథకాల వివరాలు కూడా పైలాన్‌లో పొం దుపరిచారు. ఇరవై ఎనిమిది జిల్లాల పరిధిలో జరుగుతున్న పనుల పురోగతి, భవిష్యత్ లక్ష్యాలు, ప్రాజెక్టుల విస్తీర్ణం వంటి అంశాలను ప్రజలకు తెలియజేసేలా రూపొందించారు. గ్రామీ ణాభివృద్ధి, ప్రజారోగ్య పరిరక్షణలో తాగునీటి ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఈ సందర్భంగా అధికారులు వివరించారు. కార్యక్రమంలో మాట్లాడిన నాయకులు రాష్ట్ర అభివృద్ధికి తాగునీటి రంగం అత్యంత ముఖ్యమని పేర్కొన్నా రు. ప్రతి కుటుంబానికి నాణ్యమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. నీటి వనరుల సమర్థ వినియోగం, ఆధునిక మౌలిక వసతుల కల్పన, గ్రామీ ణ ప్రాంతాల్లో జీవన ప్రమాణాల మెరుగుదల కోసం ప్రభు త్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రజల భాగస్వామ్యం తో ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్థనరెడ్డి, స్థానిక శాసన సభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి, మైదుకూరు శాసన సభ్యుడు పుట్టా సుధాకర్ యాదవ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించే లక్ష్య సాధనలో జల్ జీవన్ మిషన్ కీలక మైలురాయిగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

## స్విస్ అధ్యక్షుడు గై పార్మెలిన్‌తో ప్రధాని మోదీ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

మరింత బలం చేకూర్చే దిశగా కీలకంగా మారింది. సమా వేశంలో ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న స్నేహపూర్వక సం బంధాలు, ఆర్థిక సహకారం, పెట్టుబడులు, వాణిజ్య అవకాశా లు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో భాగస్వామ్యం వంటి అంశాల పై చర్చలు జరిగినట్లు సమాచారం. పరస్పర ప్రయోజనాలకు అనుగుణంగా సహకారాన్ని మరింత విస్తరించేందుకు ఇరు దేశాలు ఆసక్తి వ్యక్తం చేశాయి. భారత్ మరియు స్విట్జర్లాండ్ మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న స్నేహబంధం అనేక రంగాల్లో ఫలప్రదంగా కొనసాగుతోంది. ముఖ్యంగా ఆర్థిక, పారిశ్రామిక, సాంకేతిక, విద్యా రంగాల్లో పరస్పర సహకారం మరింత బలోపేతమవుతోంది. తాజా సమావేశం ద్వారా ఈ సంబంధాలు మరింత విస్తరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రపంచ ఆర్థిక పరిస్థితులు, స్థిరమైన అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ఆవిష్కరణలు, నూతన సాంకేతికతల వినియోగం వంటి అంశాలపై కూడా ఇరు నాయకులు అభిప్రాయాలు పంచుకున్నట్లు తెలిసింది. అంతర్జాతీయ వేదికలపై పరస్పర సహకారాన్ని కొనసాగించడంపై కూడా చర్చించినట్లు సమా చారం. స్విస్ అధ్యక్షుడు గై పార్మెలిన్ భారత పర్యటనలో భా గంగా పలువురు భారత నాయకులతో సమావేశమవుతున్నా రు. ఈ పర్యటన ద్వారా వాణిజ్య, పెట్టుబడి రంగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడటంతో పాటు ఇరు దేశాల మధ్య ప్రజల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని అధికారులు భావిస్తున్నారు. భారత్-స్విట్జర్లాండ్ సంబంధాలను కొత్త దశకు తీసుకెళ్లే లక్ష్యంతో జరిగిన ఈ భేటీ ఇరు దేశాల మధ్య విశ్వాసం, సహకారాన్ని మరింత పెంచుతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ద్వైపాక్షిక సంబంధాల విస్తరణకు ఈ సమా వేశం కీలక మైలురాయిగా నిలవనుందని అభిప్రాయపడుతు న్నారు.

## సింగరేణి కార్మికులకు దసరా, దీపావళి బొనాంజా

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుత అవసరాలు, భవిష్యత్తు దృష్ట్యా సింగరేణి కూడా బొగ్గు ఉత్పత్తిని మరింతగా పెంచేందుకు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలన్నారు. రానున్న దసరా, దీపావళి, నవరాత్రుల పండుగల కానుకగా సింగరేణి కార్మికులకు ఒక్కొక్కరికి రూ.1,10,250 చొప్పున బోనస్ ఇవ్వాలని నిర్ణయమైనది. దేశానికి వెలుగులు పంచేందుకు పగలు, రాత్రి కష్టపడి పనిచేస్తున్న సింగరేణి కార్మికుల శ్రమ వెలకట్టలేనిది. సింగరేణి బొగ్గు ఉత్పత్తి సంస్థ మాత్రమే కాదు. సింగరేణి పరిశ్రమ మన తెలంగాణ రాష్ట్రానికి కొంగు బంగారం. లక్షలాది కుటుంబాలకు జీవనాధారం. దేశాభివృద్ధిలో, తెలంగాణ అభివృద్ధిలో కీలక భాగస్వామి అని అన్నారు. దేశ ప్రగతిలో, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి మరింత కీలకపాత్ర పోషించాలని కిషన్? రెడ్డి ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్?లో ట్వీట్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం కూడా సింగరేణికి ఇవ్వాల్సిన రూ.60 వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. సింగరేణి కార్మికులకు ముందస్తు దసరా, దీపావళి సుభాకాంక్షలను కిషన్? రెడ్డి తెలియజేశారు.

https://epaper.vaarthavedikasurya.com
PRGI NO: TGTEL/25/A0305
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




# యాదాద్రి భువనగిరి

## వేపచెట్టు నరికివేతపై పోలీసులకు ఫిర్యాదు

**వాల్టా చట్టం-2004 ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆర్టీఐ కమిటీ డిమాండ్**

ఆలేరు, అక్టోబర్ 5 (వార్త వేదిక సూర్య):



ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో పోలీస్ స్టేషన్, ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ వెనుక భాగంలో ఉన్న భారీ వేపచెట్టును విద్యుత్ శాఖ అధికారులు నరికివేశారంటూ ఆర్టీఐ–తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వాల్టా యాక్ట్–2004 ప్రకారం సంబంధిత అధికారులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. స్థానికుల కథనం ప్రకారం.. ఎండలో పాదచారులకు నీడనిస్తూ, పర్యావరణానికి ఉపయోగపడుతున్న వేపచెట్టును ఎలాంటి అత్యవసర పరిస్థితి లేకుండానే నరికివేయడం ఆవేదనకు గురి చేసిందని తెలిపారు. విద్యుత్ తీగలకు చెట్లు అడ్డుగా ఉన్న సందర్భాల్లో ట్రిమ్మింగ్ పేరుతో చెట్లను పూర్తిగా నరికివేయకుండా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రకృతి పరిరక్షణపై సామాజిక కవి పత్తిపాటి మంజుల చేస్తున్న అవగాహన కార్యక్రమాలను ఈ సందర్భంగా వారు ప్రస్తావించారు. నీరు, వృక్షాలు, జంతుజాతులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వేపచెట్టు నరికివేత ఘటనపై మున్సిపల్, అటవీశాఖ, పోలీసు అధికారులు సంయుక్తంగా విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తేవాలని ఆర్టీఐ కమిటీ కోరింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పర్యావరణ పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆర్టీఐ సామాజిక కార్యకర్త ముధాం మల్లేశం ఆధ్వర్యంలో పోలీస్, అటవీశాఖ, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## డీసీసీబీ నూతన భవనం ప్రారంభం

**ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

ఆలేరు , అక్టోబర్ 5 (వార్త వేదిక సూర్య):



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డీసీసీబీ) నూతన భవనాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ డీసీసీబీ సేవలు ప్రజలకు, ముఖ్యంగా రైతులకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. నూతన భవనం ద్వారా ఖాతాదారులకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి రావడంతో పాటు, రైతులు మరియు సహకార సంఘాల సభ్యులకు మరింత సౌకర్యం కలుగుతుందని తెలిపారు. డీసీసీబీ అధికారులు, బ్యాంకు సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్బందులకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం

యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 5(వార్త వేదిక సూర్య):



ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామం వద్ద ఉన్న రైల్వే గేటు కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, గతంలో అక్కడ రైల్వే బ్రిడ్జి మంజూరు చేయించినట్లు తెలిపారు. రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులను ఇక ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించాలని రైల్వే అధికారులను ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు. సోమవారం ముత్తిరెడ్డిగూడెం గ్రామ ప్రజల సమక్షంలో రైల్వే అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైల్వే గేటు వద్ద నిత్యం ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు బ్రిడ్జి నిర్మాణంతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎంపీ పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# ఆరోగ్య కార్యక్రమాల అమలులో వేగం పెంచాలి

- మాస సమీక్షలో డిఎంహెచ్ఒ డా. మనోహర్ ఆదేశాలు

యాదాద్రి భువనగిరి , అక్టోబర్ 5 (వార్త వేదిక సూర్య):



యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య, ఆరోగ్య సేవలు అందించేందుకు అమలు చేస్తున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డిఎంహెచ్ఒ డా. ఎం. మనోహర్ సూచించారు. భువనగిరి డిప్యూటీ డిఎంహెచ్ఒ కార్యాలయంలో రెండు డివిజన్లకు చెందిన రిపోర్టింగ్ సూపర్‌వైజర్లతో నిర్వహించిన మాస సమీక్ష సమావేశంలో వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరు, లక్ష్యాల సాధన, పెండింగ్ అంశాలు, కార్యక్రమాల వారీగా నమోదైన డేటాను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్సి కార్యక్రమంలో భాగంగా హైపర్‌టెన్షన్, మధుమేహం స్క్రీనింగ్, ఫాలోఅప్, ఇమ్యూనైజేషన్, హెచ్ పివి వ్యాక్సినేషన్, మాతా–శిశు ఆరోగ్యం, కుటుంబ నియంత్రణ, ఎన్ సి , ప్రభుత్వ పిహెచ్ సి ల్లో ప్రసవాలు, హెచ్ బిన్ సి , ఐఎఫ్ఎ వినియోగం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. అలాగే టిబి, లేప్రోసీ, వ్యాధుల నోటిఫికేషన్, సీజనల్ వ్యాధుల నియంత్రణతో పాటు ఇతర జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై చర్చించారు. హైపర్‌టెన్షన్, మధుమేహం వంటి అసంక్రమణ వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి, బాధితులకు నిరంతర ఫాలోఅప్ సేవలు అందించాలని డా. మనోహర్ సూచించారు. గర్భిణులకు నాణ్యమైన ఎన్ సి సేవలు, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల ప్రోత్సాహం, శిశువులకు హెచ్ బిన్ సి సేవలు అందించడంతో పాటు అర్హులైన ప్రతి చిన్నారికి టీకాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హెచ్ పివి వ్యాక్సినేషన్‌ను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు టిబి, లేప్రోసీ కేసులను సకాలంలో గుర్తించి నోటిఫై చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. అన్ని ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశం . డిఎంహెచ్ఒ పిఒ డా. సుమన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జరిగింది. డా. రామకృష్ణ, డా. వంశీకృష్ణతో పాటు రిపోర్టింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కామన్ డైట్ పూర్తిస్థాయిలో అమలు చేయాలి

**ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి**

**రెగ్యులర్ వార్డెన్లను నియమించాలి**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్**

యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 5 (వార్త వేదిక సూర్య):



యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలు, మైనారిటీ పాఠశాలల్లో కామన్ డైట్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్ డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని, సంక్షేమ హాస్టళ్లకు రెగ్యులర్ వార్డెన్లను నియమించాలని కోరారు. ఈ మేరకు సోమవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అనురాగ్ జయంతిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శాంతికుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ పాఠశాలలు, గురుకుల పాఠశాలల్లో కామన్ డైట్ సక్రమంగా అమలు కాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇటీవల సంక్షేమ హాస్టళ్లను సందర్శించిన సమయంలో విద్యార్థులు తమ సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. అదేవిధంగా జిల్లాలోని పలు సంక్షేమ హాస్టళ్లలో రెగ్యులర్ వార్డెన్లు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఇన్‌చార్జి వార్డెన్లతోనే కాలయాపన చేస్తున్నారని అన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో కొన్ని హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కందుల మధు, సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి చేడే చంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, ఉప్పల ముత్యాలు, చెక్క వెంకటేష్, సీపీఐ నాయకులు కల్లెపల్లి మహేందర్, పేరబోయిన పెంటయ్య, బంగారి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు జాను, లోకేష్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి

యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 5 (వార్త వేదిక సూర్య):



ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎలాంటి పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డితో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుంచి 131 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణికి వచ్చిన దరఖాస్తుల్లో రెవెన్యూ శాఖకు 73, సర్వే అండ్ ల్యాండ్స్‌కు 12, మున్సిపాలిటీకి 10, వ్యవసాయ శాఖకు 6, జిల్లా పరిషత్‌కు 5, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌కు 4, విద్యాశాఖకు 3 చొప్పున ఉన్నాయి. అలాగే గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, ఉపాధి కల్పన, అటవీ, పంచాయతీ శాఖలకు రెండేసి దరఖాస్తులు వచ్చాయి. మైన్స్, వైద్య ఆరోగ్య, పౌరసరఫరాలు, ఇరిగేషన్, లేబర్, సమాచార శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, బీసీ సంక్షేమ శాఖలకు ఒక్కో దరఖాస్తు చొప్పున వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, క్షేత్రస్థాయిలో విచారణ పూర్తి చేసి ఎప్పటికప్పుడు డిస్పోజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డిప్యూటీ కలెక్టర్లు కృతిక, సాత్విక్, జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రమీల, జెడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ అలివేలు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## స్టాఫ్ నర్స్ పోస్టు ఖాళీ

యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 5 (వార్త వేదిక సూర్య):

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని ఏఆర్‌టీ (యాంటీ రిట్రోవైరల్ థెరపీ) సెంటర్‌లో ఖాళీగా ఉన్న ఒక స్టాఫ్ నర్స్ పోస్టును భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ తెలిపారు. పోస్టుకు సంబంధించిన విద్యార్హతలు, అనుభవం, వయోపరిమితి, ఇతర అర్హత నిబంధనలు మరియు మార్గదర్శకాలను www.gm-cyadadri.org అధికారిక వెబ్‌సైట్‌లో ప్రచురించిన వివరాల ప్రకారం పరిశీలించుకోవాలని సూచించారు. అర్హత కలిగిన అభ్యర్థులు అక్టోబర్ 7 నుంచి 14, 2026 వరకు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పాల్గొనగలరు.

## పాఠశాల పునఃప్రారంభం

యాదాద్రి భువనగిరి , అక్టోబర్ 5 (వార్త వేదిక సూర్య):



జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల సూచనల మేరకు నిర్వహిస్తున్న మెగా డ్రైవ్‌లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం రామోజీనాయక్ తండలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సోమవారం పునఃప్రారంభించారు. జిల్లా పరిపాలన, విద్యాశాఖ, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ సహకారంతో గ్రామంలోని మహిళలకు కుట్టు మిషన్ శిక్షణను ప్రారంభించారు. మహిళలు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి వి. మాధవిలత, విద్యాశాఖ అధికారులు సి.ఎం.ఓ పి. లింగారెడ్డి, ఎం.ఈ.ఓ రాణి, ప్రాథమిక పాఠశాల హెడ్‌మాస్టర్ వేణు, మాదాపూర్ ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం మాలతి, అదనపు పీడీ, డీఆర్‌డీఓ కె. జంగా రెడ్డి, గ్రామ సర్పంచ్ బి. సతీష్, ఉపసర్పంచ్ రాములు, శిక్షణా సంస్థ డైరెక్టర్ కిషన్, ఇన్‌స్ట్రక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు పంపించి విద్యాభ్యాసానికి ప్రోత్సహించాలని అధికారులు కోరారు. మహిళలు కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని సూచించారు.

## దశదినకర్మకు హాజరైన నకరికల్లు ఎమ్మెల్యే

చౌటుప్పల్ అక్టోబర్ 5 వార్తా వేదిక సూర్య





మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ శ్రీ పబ్బు రాజ్ గౌడ్ మాతృమూర్తి కీర్తిశేషులు శ్రీమతి పబ్బు వజ్రమ్మ పరమపదించిన సందర్భంగా చౌటుప్పల్ మండలంలోని మల్కాపురం గ్రామంలోని కేఆర్సి ఫంక్షన్ హాల్ లో సోమవారం నిర్వహించిన దశదినకర్మ కు నకరికల్లు ఎమ్మెల్యే వేముల వీరేశం మరియు నాయకులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు హాజరై పబ్బు రాజ్ గౌడ్ పరామర్శించి, పబ్బు వజ్రమ్మ గారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వజ్రమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు

దండు మల్కాపురం (చౌటుప్పల్):



స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ ఎంపిక పోటీలు భువనగిరి లోని న్యూ డైమెన్షన్స్ స్కూల్ లో నిర్వహించారు. ఈ పోటీలో చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం లోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. అండర్ 17 బాలురు విభాగంలో: అజయ్ కుమార్, ఏ. జస్వంత్ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వీరు ఈనెల 12 నుంచి 14 వరకు హైదరాబాదులో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారు. అండర్ 17 బాలికల విభాగంలో: యు. శ్రీజ, యు. మేఘన, బి. నిత్య, అండర్ 14 బాలికల విభాగంలో: రస్మిక, ఎస్. జాహ్నవి, అక్షిత, తన్మెశ్రీ, అండర్ 14 బాలుర విభాగంలో: ఎస్. అరవింద్ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.

## శ్మశాన వాటికల్లో బోర్డులు ఏర్పాటు చేయాలి

**అక్రమ నిర్మాణాలను తొలగించి.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలి సీపీఎం నేత బట్టుపల్లి అనురాధ**

యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 5 (వార్త వేదిక సూర్య):



భువనగిరి పట్టణంలోని బహార్పేట 26వ వార్డులో సర్వే నంబర్ 804లో ఉన్న దళితుల శ్మశాన వాటిక భూమి కబ్జాకు గురవుతోందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ ఆరోపించారు. శ్మశాన వాటిక భూమిని పరిరక్షించి, అక్కడ స్పష్టమైన హద్దులు ఏర్పాటు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ విషయంపై గతంలో తహసీల్దార్, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు అనురాధ తెలిపారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు సర్వేయర్‌ను పం పించి భూమిని సర్వే చేయాలని సూ చించినప్పటికీ, సర్వే అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీ ఎం భువనగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య, బందెల ఎల్లయ్య, వనం రాజు, పట్టణ కమిటీ సభ్యులు దండుగిరి, దండు అమరేందర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి: 2
సంచిక: 138
మంగళవారం
6 అక్టోబర్, 2026



# నల్లగొండ

# సీఎం రేవంత్ కు పోస్టుకార్డులు రాసిన జర్నలిస్టులు

## టీయుడబ్ల్యుజె హెచ్ 143 ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

సూర్యాపేట బ్యూరో అక్టోబర్ 05:(వార్త వేదిక సూర్య)



తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడంలో ప్రధాన భూమిక పోషిస్తున్న జర్నలిస్టులు నేడు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని టీయుడబ్ల్యుజె హెచ్- 143 జిల్లా అధ్యక్షులు వజ్జె వీరయ్యయాదవ్ అన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన జర్నలిస్టుల హెల్త్ కార్డులను ప్రస్తుత ప్రభుత్వం వచ్చి మూడేళ్ళు గడుస్తున్నా హెల్త్ కార్డులను కొనసాగించే పరిస్థితి లేకపోవడంతో అనారోగ్యానికి గురైన జర్నలిస్టులు ఆర్థికంగా దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హెల్త్ కార్డులను పునరుద్ధరించి క్యాష్ లెస్ హెల్త్ కార్డులు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టీయుడబ్ల్యుజె హెచ్ 143 ఆధ్వర్యంలో సోమవారం స్థానిక వాణిజ్యభవన్ సెంటర్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్టుకార్డులు వేసే ఉద్యమాన్ని చేపట్టి మాట్లాడారు. తక్షణమే పాలక ప్రభుత్వం జర్నలిస్టుల క్యాష్ లెస్ హెల్త్ కార్డులను పునరుద్ధరించి నూతనంగా జర్నలిస్టులుగా వచ్చిన వారందరికి హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకురాష్ట్ర వ్యాప్తంగా టీయూడబ్ల్యుజె హెచ్ 143 నాయకులు అల్లం నారాయణ ఆధ్వర్యంలో ఈ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళుతామన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రభుత్వాలను నిలబెట్టడంలో ప్రధాన భూమిక పోషించే జర్నలిస్టుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అవసరమైన జర్నలిస్టుల హెల్త్ కార్డుల విషయంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ప్రభుత్వం స్పదించి క్యాష్ లెస్ హెల్త్ కార్డులను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో భవిష్యత్తులో దశలవారీగా ఉద్యమాలను ఉధృతం చేసి ప్రభుత్వాలను, ప్రభుత్వ కార్యాకలాపాలను స్తంబింపజేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే ఉన్న అక్రిడేషన్లు తగ్గించి కేబుల్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని 239 జీవో ప్రకారం చేసి అందరికి అక్రిడేషన కార్డులు ఇవ్వడంతో పాటు క్యాష్ లెస్ హెల్త్ కార్డులు అమలు చేసి ప్రభుత్వం జర్నలిస్టుల పక్షపాతిగా ఉండాలన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో మీడియా అకాడమీ ప్రతినిధులు చొరవ చూపాలని లేని పక్షంలో యూనియన్లకు అతీతంగా టీయుడబ్ల్యుజె హెచ్143 ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యుజె హెచ్ 143 ప్రతినిధులు గుండా శ్రీనివాస గుప్తా, పెద్దింటి శ్యాంసుంధర్ రెడ్డి, చల్లా చంద్రశేఖర్, పాలవరపు శ్రీనివాస్, గునగంటి సురేష్, అమరగాని నాగేందర్, రాపర్తి మహేష్, దేవరగట్ల సతీష్,పిన్నెల్లి వెంకటేష్, చౌగాని నరేందర్, గుగులోతు వీరన్న, ఉట్కూరి రవిందర్, బంధు వీరయ్య, మదూరి బ్రహ్మాచారి, బచ్చు పురుషోత్తం, జహంగీర్, బొజ్జ ఎడ్వర్డ్, వల్దాస్ ప్రవీణ్, నిదుర శ్రవణ్, శరత్, యాకయ్య, రామాచారి, దుర్గం బాలు పాల్గొన్నారు.

## పోలీస్ విధుల్లో పారదర్శకతకు ప్రాధాన్యం

### ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 5 (వార్తా వేదిక సూర్య )



పోలీస్ విధుల్లో పారదర్శకత, క్రమశిక్షణ, నిష్పక్షపాతానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని మరింత బలోపేతం చేసేలా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. సోమవారం పోలీస్ అధికారులు, ఎస్హెచ్ఓలు, ఇతర అధికారులు, సిబ్బందితో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాలో శాంతిభద్రతలు, నేర నియంత్రణ, రాత్రి గస్తీ, వాహనాల తనిఖీలు, చెక్‌పోస్టులు, ఎన్‌ఫోర్స్‌మెంట్, ర్యాలీలు, ప్రజా భద్రత, విలేజ్ పోలీసింగ్, సిబ్బంది సంక్షేమంపై ఎస్పీ సమీక్షించారు. పోలీస్ విధుల్లో రాజకీయ, వ్యక్తిగత లేదా ఇతర ప్రభావాలకు తావులేకుండా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి ఒక్కరికీ చట్టప్రకారం సమానంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ శాఖలో అవినీతికి తావు ఉండకూడదని ఎస్పీ స్పష్టం చేశారు. ముఖ్యంగా వాహనాల తనిఖీలు, చెక్‌పోస్టులు, రాత్రి పెట్రోలింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, కేసుల దర్యాప్తు వంటి విధుల్లో సిబ్బంది డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలు లేదా సమాచారం వస్తే తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. నేరాలు, అక్రమ కార్యకలాపాలు, అసాంఘిక శక్తుల కదలికలు, శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఎస్‌హెచ్‌ఓలు తమ పరిధిలోని గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ విలేజ్ పోలీస్ ఆఫీసర్లతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. విధి నిర్వహణలో పోలీస్ శాఖ క్రమశిక్షణ, ప్రవర్తనా నియమాలు, యూనిఫామ్, డ్రెస్ కోడ్‌ను తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ స్పష్టం చేశారు.

## సూర్యాపేట మీదుగానే బుల్లెట్ రైలు అలైన్‌మెంట్ ఉండాలి

### మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు డిమాండ్

**53వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు - బీజేపీ నేతల సంఘీభావం**

సూర్యాపేట, బ్యూరో అక్టోబర్ 05:(వార్త వేదిక సూర్య)




శంషాబాద్ నుండి చెన్నై బుల్లెట్ రైలు అలైన్‌మెంట్‌ను సూర్యాపేట స్టేషన్ మీదుగానే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బుల్లెట్ ట్రైన్ సాధన సమితి ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు విజయవంతంగా 53వ రోజుకు చేరాయి. అఖిల పక్ష మద్దతుతో జరుగుతున్న ఈ దీక్షల్లో భాగంగా సోమవారం భారతీయ జనతా పార్టీ సూర్యాపేట పట్టణ నాయకులు దీక్షా శిబిరంలో కూర్చున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు శ్రీ సంకినేని వెంకటేశ్వర రావు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సంకినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం మొదట ప్రతిపాదించిన రెండు అలైన్‌మెంట్లు సూర్యాపేట స్టేషన్ మీదుగానే ఉన్నాయని, అయితే రాష్ట్ర ప్రభుత్వం తన స్వార్థ ప్రయోజనాల కోసం ఈ ప్రతిపాదనలను మార్చిందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు తమ రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసం, స్వలాభం కోసమే రూట్‌ను మార్చారని ధ్వజమెత్తారు. సూర్యాపేటకు ఎప్పటి నుంచో రైలు మార్గం లేదనే విషయాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఇక్కడి నుండి బుల్లెట్ రైలు మార్గాన్ని ఇవ్వాలని చూస్తే, రాష్ట్ర ప్రభుత్వం అడ్డుపడటం దుర్మార్గమన్నారు. జిల్లాకు చెందిన మంత్రులు, ప్రజాప్రతినిధులు ఈ తీవ్రమైన విషయంపై వెంటనే స్పందించాలని, లేకపోతే వారు భవిష్యత్తులో చరిత్రహీనులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని, లేనిపక్షంలో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరియు భవిష్యత్తు రాజకీయాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి, ఇక్కడి పాలకులకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. సూర్యాపేట ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి తాము త్వరలోనే కేంద్ర రైల్వే శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్‌ను కలిసి ఈ అలైన్‌మెంట్ మార్పుపై ఫిర్యాదు చేయబోతున్నామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబిద్, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల నరసింహ, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన జిల్లా కన్వీనర్ సలిగంటి వీరేందర్, పట్టణ అధ్యక్షులు బూర మల్సూర్ గౌడ్, మండల అధ్యక్షులు తాళ్లపల్లి మధు, మాధవరపు అనిల్, జిల్లా నాయకులు పోలగాని ధనుంజయ్ గౌడ్, అయితగాని జానయ్య గౌడ్, పేర్వాల లక్ష్మణరావు, గట్ల ఉమేష్, గోగుల రమేష్, ఆకారపు పరిపూర్ణ చారి, గిలకత్తుల కరుణాకర్, ఎల్గూరి రామ్మూర్తి, జోగం శ్రీనివాస్, కారింగుల ఉపేందర్, శివరాత్రి రవి, సిరిపంగి ప్రసాద్, బండపల్లి శ్రీనివాస్, చేన్నబోయిన రాజేష్, బిట్టు నాగరాజు, అప్పాజీ, ఆరూరి శివ, బొల్లం సాంబశివరావు, వలపట్ల మహేష్, ధరావత్ లక్ష్మణ్, మల్యాల రామారావు, కుంచం సురేష్, అయితగాని జనార్ధన్, కంచి లింగరాజు, బత్తుల బాబు, షేక్ సలీం పాషా, రాపోలు ఉపేందర్, శివ, జోగం సాయి, పెంద్ర కృష్ణ, ఏక స్వామి, తండ అంజయ్య, విజయ భాస్కర్, మహిళా నాయకురాలు గుండు కల్పన, వీరవెల్లి ఉమా, శోభ మరియు అఖిలపక్ష నాయకులు, బుల్లెట్ ట్రైన్ సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.

## మరోసారి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి.. పాలకూరి అశోక్

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం నాదే

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 5 (వార్తా వేదిక సూర్య )



ఖమ్మం—వరంగల్—నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరోసారి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు పాలకూరి అశోక్ ప్రకటించారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రధాన పార్టీలకు గట్టి పోటీ ఇచ్చానని, ఈసారి ఎన్నికల్లో విజయం తనదేనని ధీమా వ్యక్తం చేశారు. సోమవారం నల్లగొండలోని ఎస్పీఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు 30 వేల మొదటి ప్రాధాన్యత ఓట్లు, 90 వేల రెండో ప్రాధాన్యత ఓట్లు లభించాయని అశోక్ సార్ తెలిపారు. తన పోటీ కారణంగానే బీఆర్ఎస్‌కు నష్టం జరిగిందని అశోక్ సార్ పేర్కొన్నారు. ఈసారి కూడా ప్రధాన పార్టీలకు గట్టి పోటీ ఇస్తానన్నారు.

### బీసీలకు ప్రాతినిధ్యం కల్పించాలి

కాంగ్రెస్ పార్టీ బీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంలో విఫలమైందని అశోక్ విమర్శించారు. బీఆర్ఎస్ కూడా అగ్రవర్ణాలకే ప్రాధాన్యం ఇచ్చే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. "ఓట్లు మావి.. సీట్లు మీవా?" అని ప్రశ్నించారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరగాలని డిమాండ్ చేశారు.

### నిరుద్యోగుల సమస్యలపై పోరాటం

గత 15 ఏళ్లుగా నిరుద్యోగుల సమస్యలపై పోరాడుతున్నానని అశోక్ తెలిపారు. తనపై బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో 18 కేసులు నమోదయ్యాయని, అయినా నిరుద్యోగుల పక్షాన పోరాటం కొనసాగించానన్నారు. మూడు సార్లు ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టానని, ఆన్‌లైన్ ద్వారా లక్షలాది మందికి తక్కువ ఫీజుతో, ఉచితంగా పాఠాలు బోధించానని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే హామీ మేరకు ఉద్యోగాలు కల్పించలేదని ఆయన విమర్శించారు. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేసిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. పవర్ సెక్టార్‌లో 5,300 ఉద్యోగాలకు ఆర్థిక శాఖ ఆమోదం లభించినా నోటిఫికేషన్ ఇవ్వలేదని ఆరోపించారు. 25 వేల ఉద్యోగాలతో మెగా డీఎస్సీని ప్రకటించినప్పటికీ అమలుకు నోచుకోలేదన్నారు.

### స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించాలి

తెలంగాణ యువతకు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు కల్పించడమే తన ప్రధాన ఎన్నికల నినాదమని అశోక్ తెలిపారు. హైదరాబాద్‌లో స్థానికులకు ఉద్యోగావకాశాలు పెంచాలని డిమాండ్ చేశారు. నాన్‌లోకల్ అంశంపై ఉద్యమం చేపట్టనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు శిక్షణతోపాటు ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరారు. ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేయాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### సామాజిక తెలంగాణ కోసం పోరాటం

భౌగోళిక తెలంగాణ ఏర్పడినా సామాజిక తెలంగాణ సాధించాల్సి ఉందని అశోక్ పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల్లో రాజకీయ చైతన్యం పెరగాలని, బీసీలంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. బడ్జెట్‌లో విద్యకు 18 శాతం నిధులు కేటాయించాలని,విద్య,వైద్యాన్ని పూర్తిగా ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కె.వి.గౌడ్, ప్రణీత్, నవీన్‌రెడ్డి, కిరణ్, రవి, కొండల్, మహేష్, సురేష్, సంధ్య, ఇందు తదితరులు పాల్గొన్నారు.16

## సన్మానం చేసిన ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు

నాంపల్లి అక్టోబర్ 5(వార్త వేదిక సూర్య)

నల్గొండ జిల్లా నాంపల్లి మండలం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు సన్మానం సన్మానం చేశారు. మురళీకృష్ణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం నా యొక్క బాధ్యత మరింత పెరిగిందని, విద్యార్థుల కోసం ఇంకా బలమైన ఉద్యమాలు నిర్వహిస్తానని, మండలం విద్యార్థులు, జిల్లా విద్యార్థుల సహకారం ప్రోత్సాహంతో బలమైన ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు.

## ప్రజా ఫిర్యాదులపై వేగంగా స్పందించాలి

### జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్

సూర్యాపేట బ్యూరో అక్టోబర్ 05:( వార్త వేదిక సూర్య)



సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం పోలీస్ గ్రీవెన్స్ డే (ప్రజావాణి) కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు ఇచ్చిన వినతి పత్రాలను పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలు ఇచ్చే ఫిర్యాదులపై పోలీసులు తక్షణమే స్పందించాలని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు భరోసా కల్పించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు అవసరమైన సేవలు, తక్షణ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని, ప్రజా రక్షణ కోసం పోలీస్ సిబ్బంది అనుక్షణం విధులు నిర్వర్తిస్తున్నారని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు గొడవలు, తగాదాలకు దూరంగా ఉండాలని, సమస్యలు వచ్చినప్పుడు దాడులకు పాల్పడకుండా ఇరు వర్గాల పెద్దల సమక్షంలో సామరస్యపూర్వకంగా, చట్ట పరిధిలోనే సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఎస్పీ తెలిపారు.

## ప్రజావాణికి ఒక్క ఫిర్యాదు

సూర్యాపేట బ్యూరో, అక్టోబర్ 05:(వార్త వేదిక సూర్య)



సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో సుష్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన 14 మంది అధికారులు హాజరయ్యారు.ప్రజల సమస్యలు, ఫిర్యాదులను స్వీకరించేందుకు నిర్వహించిన ప్రజావాణికి ఒక ఫిర్యాదు మాత్రమే అందినట్లు ఎంపీడీవో సుష్మ తెలిపారు. అందిన ఫిర్యాదును సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. వివిధ శాఖల అధికారులు ఫిర్యాదారులు తదితరులు పాల్గొన్నారు.

## పాత నోట్‌బుక్స్‌తో కొత్త నోట్‌బుక్స్

### యూత్ ఫర్ సేవా సహకారంతో నాగార్జున కళాశాలలో రీసైక్లింగ్ కార్యక్రమం

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 5 (వార్తా వేదిక సూర్య )



పర్యావరణ పరిరక్షణలో భాగంగా నాగార్జున డిగ్రీ, పీజీ కళాశాల ఫిజిక్స్ విభాగం, 'యూత్ ఫర్ సేవా' స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో రీసైక్లింగ్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాలలో ఉపయోగంలో లేని పాత రికార్డులు, నోట్‌బుక్స్‌ను సేకరించి 'యూత్ ఫర్ సేవా' సహకారంతో రీసైక్లింగ్ చేయించారు. రీసైక్లింగ్ చేసిన కాగితంతో తయారు చేసిన నూతన నోట్‌బుక్స్‌లో తొలి పుస్తకాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపయోగించిన నోట్‌బుక్స్‌ను రీసైక్లింగ్ చేసి తిరిగి కొత్త నోట్‌బుక్స్ తయారు చేయడం ద్వారా కాగితం వినియోగాన్ని తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడవచ్చన్నారు. ఇలాంటి రీసైక్లింగ్ కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగించేందుకు కళాశాల తరపున పూర్తి సహకారం అందిస్తామని ఉపేందర్ తెలిపారు. ఫిజిక్స్ విభాగం హెచ్‌ఓడీ శ్రీనివాస్ రెడ్డి, 'యూత్ ఫర్ సేవా' నల్గొండ జిల్లా ఇన్‌చార్జ్ నాగేందర్‌తో పాటు వివిధ విభాగాల అధ్యాపకులు, లెక్చరర్లు పాల్గొన్నారు.

## హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలి

### ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి నాయకులు కంచుకట్ల సుభాష్

గట్టుప్పల్అక్టోబర్ 5 (వార్త వేదిక సూర్య):



గట్టుప్పల్ మండల పరిధిలోని నామాపురం గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రజావాణిలో ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి నాయకులు కంచుకట్ల సుభాష్ సోమ వారం ఎంపీడీవో వి. హిమబిందుకు వినతి పత్రం అందజేశారు. వేల మంది జనాభా ఉన్న నమాపురం గ్రామానికి సమీపంలో గిరిజన తండా కూడా ఉందని, ఆరోగ్య సమస్యలు వస్తే ప్రైవేటు ఆసుపత్రులు, పట్టణాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు.

మంగళవారం
6 అక్టోబర్, 2026
సంపుటి: 2
సంచిక: 138
https://epaper.vaarthavedikasurya.com
PRGI NO: TGTEL/25/A0305
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## సూర్యాపేట

# దాడిని చేసిన అమర్ నాధ్ గౌడ్ ను అరెస్ట్ చేయాలి

### నిందితుడి అరెస్ట్ లో పోలీసులు నిర్లక్ష్యం వీడాలి కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు

### పీకే మల్లేపల్లిలో మాధవి కుటుంబాన్ని పరామర్శించిన ప్రజాసంఘాల రాష్ట్ర నేతలు

దేవరకొండ, అక్టోబర్ 5 (వార్త వేదిక సూర్య):

అక్టోబర్ 2న గ్రామసభ జరుగుతుండగా దళిత మహిళ వివోఏ గనిపల్లి మాధవి నీ కులం పేరుతో దూషించి కాలితో తల్లి కింద పడేసి హత్యాయత్నానికి పాల్పడిన పీకే మల్లేపల్లి గ్రామ పెత్తందారుడు కొప్పోలు అమర్ నాధ్ గౌడ్ ను తక్షణమే అరెస్టు చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కెలాబ్ బాబు వీసీకే పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తెలంగాణ శ్యామ్ కెవిపిఎస్న ల్గొండ జిల్లాకార్యదర్శి పాలడుగు నాగార్జున పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. సోమవారం నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం పీ.కే. మల్లెపల్లి గ్రామంలోబాధిత దళిత మహిళ వీఓఏ గనిపల్లి మాధవి కుటుంబాన్ని కేవీపీఎస్, విసికే ప్రజాసంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు పరామర్శించారు. మాధవి నుండి ఘటన పూర్వాపరాలు అడిగి తెలుసుకున్నారు.ఆమె తెలిపిన వివరాల ప్రకారం దాడి చేసిన దుండగుడి భార్య గతం లో డ్వాక్రా గ్రూపు సభ్యురాలిగా గ్రామ సర్పంచ్ గా ఉండడం రెగ్యులర్ డబ్బులు చెల్లించకపోవడంతో పలుమార్లు అడిగినానని సర్పంచ్ గా ఉన్న మమ్ముల్ని డబ్బులు ఇఅడుగుతావ అని అప్పటి నుండి కక్ష్య పెంచుకున్నదాన్ని తాను అవినీతికి పాల్పడితే జిల్లా అధికారులకు పిర్యాదు చేసి చట్టబద్ధంగా వ్యవహరించాలి కాని గ్రామ సభలో తనను మాదిగ లంజ అని కులం పేరుతో దూషించి కింద పడేసి కొట్టి హత్య చేయడానికి ప్రయత్నించడని ఆవేదన వ్యక్తం చేశారు తనకు బెస్ట్ వి ఓ ఏ అవార్డ్ వచ్చిందని తనను కావాలని కక్షతో దౌర్జన్యం చేస్తున్నారని.చెప్పారు సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను గ్రహించాలన్నారు తక్షణమే అరెస్టు చేయాలని ఆమె చెప్పింది. అమర్ నాధ్ తో తనకు ప్రాణహాని ఉందని తమ కుటుంబానికి ఏమి జరిగినా అమర్ నాథ్ కుటుంబం బాధ్యత వహించాలనీ ఆమె చెప్పారు. కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కెలాబ్ బాబు మాట్లాడుతూ గ్రామ సభ సందర్భంగా గనిపల్లి మాధవిని అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడికి పాల్పడిన ఘటన అత్యంత ఆందోళనకరమని అన్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో కూడా వెలుగులోకి వచ్చిందన్నారు దళిత మహిళపై బహిరంగంగా దాడి చేయడం ప్రజాస్వామ్య సమాజంలో సహించగూడదని చెప్పారు గ్రామ సభలు ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాల్సి ఉండగా, ఒక మహిళను కులం పేరుతో అవమానించడం, అసభ్య పదజాలంతో దూషించడం, దాడికి పాల్పడటం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. బాధితురాలికి న్యాయం జరిగేలా అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు వర్తించే ఇతర చట్టాల కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత దళిత మహిళకు తక్షణ రక్షణ కల్పించడంతో పాటు, ఆమెకు న్యాయం జరిగేలా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. వి సి కే రాష్ట్ర అధికార ప్రతినిధి తెలంగాణ శ్యామ్ మాట్లాడుతూ బహిరంగంగా ప్రజల సమక్షంలో దళిత మహిళపై దాడి జరిగితే పోలీసులు నేటి వరకు అరెస్ట్ చేయకపోవడం విచారకరమన్నారు దాడులు జరిగినప్పుడు చట్టపరమైన పూర్తి రక్షణ కల్పించాలన్నారు గ్రామంలో పెత్తందారులు మహిళలందరినీ ఏకం చేసి మాధవి కుటుంబం పై దౌర్జన్యానికి ఉసిగొల్పు తున్నారని చెప్పారు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి





పాలడుగు నాగార్జున మాట్లాడుతూ నల్లగొండ జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా పర్యవేక్షించి, ఆ జిల్లాలో దళితులు, గిరిజనులపై జరుగుతున్న దాడులు, కుల వివక్ష ఘటనలను అరికట్టేందుకు కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు చట్టపరమైన రక్షణ, న్యాయం అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. దళితులు, గిరిజనులపై కుల వివక్షకు, దాడులకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యవాదులు, సామాజిక న్యాయాన్ని కోరుకునే ప్రతి ఒక్కరూ ఈ దారుణాన్ని ఖండించాలన్నారు. ఈ పర్యటనలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను జిల్లా ఉపాధ్యక్షులు కోడి రెక్క మల్లయ్య ,దేవరకొండ నియోజక వర్గ కార్యదర్శి పెరిక విజయ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు రాములు ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు29

## ప్రజా ఫిర్యాదులపై సత్వర చర్యలు తీసుకోవాలి

### అధికారులకు ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశం

నలగొండ బ్యూరో, అకోబర్ 5 (వారా వేదిక సూర్య)



ప్రజా ఫిర్యాదులపై సత్వర స్పందనతో పాటు బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డేలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ సుమారు 53 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధి నుంచి వచ్చిన బాధితులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను సవివరంగా తెలుసుకున్నారు. భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక లావాదేవీలు, మోసాలు, ఆస్తి సంబంధిత వివాదాలు తదితర అంశాలపై బాధితులు ఫిర్యాదులు సమర్పించారు. ప్రతి ఫిర్యాదును పరిశీలించిన ఎస్పీ.. సంబంధిత పోలీసు అధికారులు, సిబ్బందితో మాట్లాడి సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను నిర్ధారించిన అనంతరం చట్టపరమైన నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకుండా, కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీసు శాఖపై నమ్మకంతో వస్తున్నందున, వారి ఫిర్యాదులను గౌరవంగా స్వీకరించి నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఎస్పీ సూచించారు.

## ఎంపీడీవోకు ఏఐవైఎఫ్ వినతి పత్రం

నాంపల్లి, అక్టోబర్ 05 (వార్త వేదిక సూర్య):



నలగొండ జిల్లా నాంపల్లి మండలంలోని పలు ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత యువజన సమాఖ్య (AIYF) నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మండలంలో అప్రకటిత విద్యుత్ కోతలు విధించకుండా రైతులకు, గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో ఖాళీగా ఉన్న డాక్టర్లు, స్టాఫ్ నర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేసి పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు.అలాగే బంగారుగడ్డ నుండి కొండమల్లేపల్లి వరకు వెళ్లే రహదారి డాంబర్ పనులను వేగవంతం చేయాలని, లక్ష్మాపురం ప్రాజెక్టు పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు.

## ఉపాధ్యక్షులుగా గరిడేపల్లి రాము నియామకం

సూర్యాపేట, బ్యూరో అక్టోబర్ 05:(వార్త వేదిక సూర్య)



తెలంగాణ జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ (టీజేజేఏసీ)లో సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులుగా గరిడేపల్లి రాముని నియమిస్తూ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్ ఈ నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బుంగ చాందిని తెలిపారు. నూతనంగా నియమితులైన జిల్లా ఉపాధ్యక్షులుగా తమ హోదాలో తక్షణమే అధికారిక బాధ్యతలు చేపట్టాలని ఆమె కోరారు. జేఏసీ నియమ నిబంధనలను పాటిస్తూ, క్రమశిక్షణతో పనిచేయడంతో పాటు సంస్థ చేపట్టే తదుపరి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన గరిడేపల్లి రాము కి ఈ సందర్భంగా జేఏసీ నాయకులు, సభ్యులు పలువురు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

### ప్రజావాణికి 86 దరఖాస్తులు - పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని అధికారులకు ఆదేశం

సూర్యాపేట, బ్యూరో అక్టోబర్ 05:( వార్త వేదిక సూర్య)



ప్రజల సమస్యల పరిష్కార వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణికి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. ప్రతి అధికారి తమ లాగిన్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, లేనియెడల వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. మండల స్థాయి సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని పేర్కొన్నారు. **86 దరఖాస్తులు:** సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 86 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. వీటిలో భూ సమస్యలు, రెవెన్యూకు సంబంధించి 49, డిపిఓ 9, డిఎం అండ్ హెచ్ ఓ 3, డిఇఓ 2, మిగిలిన 23 వివిధ శాఖలకు చెందినవని, వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, డిఆర్డిఓ పిడి సన్యాసయ్య, డిఎంహెచ్వో వెంకటరమణ, డిఏఓ శ్రీధర్ రెడ్డి, జిల్లా స్పోర్ట్స్ అండ్ యూత్ వెల్ఫేర్ అధికారి వెంకటరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి ఉపేందర్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు హాజరయ్యారు.24

## భవిత సెంటర్, అగ్రిమార్ట్ ప్రారంభం

### కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

సూర్యాపేట బ్యూరో అక్టోబర్ 05:(వార్త వేదిక సూర్య)



సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రంలోని ఎం ఆర్ సి ప్రాంగణంలో సమగ్ర శిక్ష నిధులు రూ.9 లక్షలతో నిర్మించిన భవిత సెంటర్‌ను, మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అగ్రిమార్ట్ ను కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా భవిత సెంటర్‌లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అవసరమైన విద్య, శిక్షణ, సహాయక సేవలు అందించడంలో భవిత సెంటర్లు కీలకంగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా సేవలు అందిస్తూ, వారి సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు కృషి చేయాలని సూచించారు.

## పాత్రికేయుల పాత్ర కీలకం

### నల్లగొండ తహశీల్దార్ , ఎంపీడీవోలు

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 5 (వార్తా వేదిక సూర్య):



ప్రజా సమస్యల వెలికితీతలో పాత్రికేయుల పాత్ర కీలకమని నల్లగొండ తహశీల్దార్ కె. పరుశురాం, ఎంపీడీవో భూక్యా యాకూబ్ నాయక్ లు పేర్కొన్నారు. ఇటీవల టీయూడబ్ల్యూజే (హెచ్–143) జర్నలిస్టుల సంఘం నల్లగొండ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన సీనియర్ జర్నలిస్ట్ చిక్కుల యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పేరం సుభాష్ లను వేర్వేరుగా తమ కార్యాలయాల్లో శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిష్పక్షపాతంగా, నిజాయితీగా వార్తలు అందిస్తూ సమాజ సేవ చేస్తున్న పాత్రికేయుల కృషి అభినందనీయమని కొనియాడారు. జర్నలిస్టులకు ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిటి అజీంఖాన్, సీనియర్ అసిస్టెంట్ శంకర్, ఆయా పార్టీల నాయకులు చింత ముత్యాలరావు, జగ్జీవన్ రామ్, గాదె యాదయ్య, జి.చెన్నారం సర్పంచ్ సాంబయ్య, పగిళ్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.25

## జగన్ రెడ్డికి కీలక బాధ్యతలు

### తెలంగాణ రాష్ట్ర రక్షణ సేన నేరేడుగొమ్ము మండల అధ్యక్షుడిగా నియామకం

### దేవరకొండ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడిగా జిల్లెల్ల ఆంజనేయులు

దేవరకొండ అక్టోబర్ 5 (వార్త వేదిక సూర్య):



తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) సంస్థాగత నిర్మాణంలో భాగంగా నూతన నియామకాలు చేపట్టింది. నేరేడుగొమ్ము మండల టీఆర్ఎస్ అధ్యక్షుడిగా ఇప్ప జగన్ రెడ్డిని నియమించారు. ఈ మేరకు టీఆర్ఎస్ రాష్ట్ర వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత జగన్ రెడ్డికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అదేవిధంగా దేవరకొండ నియోజకవర్గ టీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడిగా జిల్లెల్ల ఆంజనేయులను నియమించారు. బీసీ వర్గాల సమస్యలను పార్టీ దృష్టికి తీసుకురావడంతో పాటు నియోజకవర్గంలో బీసీ సెల్‌ను మరింత చురుకుగా పనిచేసేలా కృషి చేయాలని నాయకత్వం సూచించింది. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఇప్ప జగన్ రెడ్డి, జిల్లెల్ల ఆంజనేయులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన టీఆర్ఎస్ వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవితకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే దేవరకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి నేనావత్ శివ నాయక్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ నాయకత్వం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ కార్యకర్తలతో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి నేనావత్ శివ నాయక్, నేరేడుగొమ్ము మండల అధ్యక్షుడు ఇప్ప జగన్ రెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షుడు నీలా జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## 20 ఏళ్ల తర్వాత ఒక్కటైన పూర్వ విద్యార్థులు

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 5 (వార్తా వేదిక సూర్య )

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం మునిపంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006–07 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకుని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, పాత మిత్రులను ఆప్యాయంగా పలకరించుకుంటూ ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. పాఠశాల దశలో ఉపాధ్యాయులు అందించిన విద్య, క్రమశిక్షణ, విలువలు తమ జీవితంపై ఎంతో ప్రభావం చూపాయని గుర్తుచేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. తమ వద్ద చదువుకున్న విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడి మంచి స్థానాల్లో కొనసాగుతుండటం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల విజయమే ఉపాధ్యాయులకు నిజమైన సంతృప్తి అని పేర్కొన్నారు.

### 140 మందితో ప్రారంభమై..

### 106 మందితో పదో తరగతి పూర్తి

2004 లో ఎనిమిదో తరగతిలో 140 మంది విద్యార్థులతో ప్రారంభమైన తమ బ్యాచ్.. పదో తరగతికి వచ్చేసరికి 106 మంది విద్యార్థులతో కొనసాగిందని పూర్వ విద్యార్థులు తెలిపారు. పదో తరగతి విద్యను పూర్తిచేసుకున్న అనంతరం గత 20 ఏళ్లుగా వివిధ రంగాల్లో స్థిరపడ్డామని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాలు, వ్యవసాయం, వ్యాపారం, ప్రైవేటు ఉద్యోగాలు తదితర రంగాల్లో బాధ్యతలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠ శాల అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో పూర్వ విద్యార్థులు సుమారు రూ.20 వేల వ్యయంతో స్కూల్ బోర్డును తయారు చేయించి, అదే రోజు పాఠశాల ఆవరణలో



ఏర్పాటు చేశారు. అనంతరం ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు కలిసి గ్రూప్ ఫొటోలు దిగుతూ ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

సంపుటి: 138
సంచిక: 2
https://epaper.vaarthavedikasurya.com
PRGI NO: TGTEL/25/A0305
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
మంగళవారం
6 అక్టోబర్ 2026

# మంత్రుల పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**జిల్లాకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, లక్ష్మణ్**
**- పులిచింతల, గడ్డిపల్లి, మునగాలలో కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన**

సూర్యాపేట, బ్యూరో అక్టోబర్ 05:(వార్త వేదిక సూర్య)



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సూర్యాపేట జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. ప్రజాప్రతినిధుల రాక, పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్థానిక అధికారులతో కలిసి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించారు. మంత్రులు ముందుగా పులిచింతల హైడ్రో పవర్ ప్రాజెక్ట్ సమీపంలోని హెలిప్యాడ్‌కు చేరుకుంటారని, అక్కడ పులిచింతల హైడ్రో పవర్ ప్రాజెక్ట్‌ను సందర్శించి టి జి జెన్కో మరియు ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని కలెక్టర్ తెలిపారు. తదుపరి గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలో రూ. 200 కోట్లతో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను పరిశీలిస్తారని, గడ్డిపల్లి నుంచి హెలికాప్టర్‌లో మునగాలకు చేరుకుంటారని, మునగాలలో రూ. 9.60 కోట్లతో హరే కృష్ణ మిషన్ ఆధునిక కమ్యూనిటీ కిచెన్‌కు భూమిపూజ చేస్తారని తెలిపారు. ఈ క్రమంలో కలెక్టర్ ముందుగా గడ్డిపల్లిలోని ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ నిర్మాణ ప్రాంగణాన్ని పరిశీలించి పర్యటన సమయానికి అంతా సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మునగాల మండలం సయ్యద్ ముజావర్ పేటలో నూతనంగా నిర్మించనున్న 'కమ్యూనిటీ కిచెన్' శంకుస్థాపన స్థలాన్ని, పులిచింతల మినీ హైడల్ ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడ చేపట్టాల్సిన వేదిక ఏర్పాటు, భద్రత, ప్రోటోకాల్ అంశాలపై సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు

### "ఎలాంటి లోటు రానివ్వొద్దు":

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్య నాయకులు, మంత్రుల పర్యటన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పులిచింతల ప్రాజెక్ట్, గడ్డిపల్లి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, మునగాల శంకుస్థాపన ప్రాంగణాల వద్ద ట్రాఫిక్, భద్రత, తాగునీరు తదితర ప్రాథమిక సౌకర్యాల్లో ఎలాంటి లోటుపాట్లు రాకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, జెన్‌కో ఎస్సీ నరేష్ కుమార్, నారాయణ సింగ్, దేశ్ నాయక్, జెన్‌కో సిబ్బంది, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటరాక్టివ్ అవగాహన సదస్సు

పెద్దపల్లి, అక్టోబర్ 15 (వార్త వేదిక సూర్య)



వన్యప్రాణి సప్తాహ వేడుకల్లో భాగంగా సోమవారం రామగుండం లోని కేజీబీవీ పాఠశాలలో వ్యాసరచన పోటీ చిత్రలేఖన పోటీలు నిర్వహించడంతో పాటు, విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఇంటరాక్టివ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడవులు, వన్యప్రాణులు, జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యతలో వాటి కీలక పాత్రతో పాటు, వాటి పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించబడింది. అనంతరం వన్యప్రాణి సంరక్షణపై క్విజ్ పోటీ నిర్వహించి, పాల్గొన్న విద్యార్థులందరితో వన్యప్రాణి సంరక్షణ ప్రతిజ్ఞ చేయించబడింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో వన్యప్రాణుల సంరక్షణ మరియు పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన, బాధ్యతాయుతమైన భావన మరియు ఆసక్తి పెంపొందించడంలో విజయవంతమైంది. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారి సతీష్ కుమార్ మాట్లాడుతూ...చెట్లను నరికివేయడం వన్యప్రాణులను అక్రమంగా వేటాడడం చట్టరీత్యా శిక్షార్హమైన నేరాలమని హెచ్చరించారు. అటవీ వనరుల రక్షణ పరిరక్షణలో విద్యార్థులు,ప్రజలు చురుకుగా భాగస్వాములు కావాలని ఆయన కోరారు. అక్రమంగా వన్యప్రాణులను వేటాడడం లేదా పోచింగ్‌కు పాల్పడుతున్నట్లు గుర్తించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామనితెలిపారు.

## పత్రికలో వచ్చిన వాస్తవాలను తప్పుదోవ పట్టిస్తున్నారు

**డిపిఆర్ పాఠశాలపై తల్లిదండ్రుల ఆవేదన..**
**సమగ్ర విచారణకు విద్యార్థి సంఘాల డిమాండ్**

దేవరకొండ, అక్టోబర్ (వార్త వేదిక సూర్య )




డిపిఆర్ పాఠశాలలో ఫీజుల వసూళ్లపై ప్రజాపక్ష పత్రికలో వచ్చిన వార్తలోని వాస్తవాలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని పాఠశాలలో గతంలో చదివిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. ఫీజుల విషయంలో తమకు ఎదురైన ఇబ్బంద లను అధికారులు పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని వారు కోరారు. చందంపేట మండలం చిత్రియాల గ్రామానికి చెందిన తల్లిదండ్రులు బందెల వెంకటయ్య, సుగూరి సత్తయ్య తదితరులు సోమవారం పాఠశాలకు వెళ్లి ఫీజుల విషయంపై యాజమాన్యాన్ని ప్రశ్నించారు. పత్రికలో వచ్చిన ఆరోపణలకు సరైన వివరణ ఇవ్వకుండా విషయాన్ని పక్కదారి పట్టించడం సరికాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఎన్ ఎస్ యు ఐ ఆర్ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్ మాట్లాడుతూ, ఫీజుల వసూళ్లపై వచ్చిన ఆరోపణలపై విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి కుంభం నరేష్ మాట్లాడుతూ యూకేజీ విద్యార్థుల నుంచి పుస్తకాల పేరుతో రూ.3,800 వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై అధికారులు విచారణ జరపాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ శివ మాట్లాడుతూ అనుమతులు లేకుండా హాస్టల్ నిర్వహిస్తున్నారనే ఆరోపణలపై తనిఖీలు నిర్వహించి విద్యార్థుల భద్రత, వసతులను పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ చందంపేట మండల కార్యదర్శి జూలూరి మహేష్ మాట్లాడుతూ పాఠశాల పక్కనే లోతైన నీటి బావి ఉండటం, టాయిలెట్లకు సమీపంలో విద్యార్థులు భోజనం చేస్తున్నారన్న అంశాలపై అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. విద్యార్థుల భద్రత విషయంలో నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు ఈశ్వర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, విద్యార్థుల సమస్యలను అధికారులు పట్టించుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఫీజుల వసూళ్లు, హాస్టల్ నిర్వహణ, విద్యార్థుల భద్రత, మౌలిక వసతులపై పూర్తి స్థాయి విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆరోపణలు నిజమని విచారణలో తేలితే నిబంధనల ప్రకారం పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## మాజీ కేంద్ర మంత్రి వెంకటస్వామి
# సేవలు చిరస్మరణీయం

**మంథని కాంగ్రెస్ నాయకులు**

మంథని, అక్టోబర్ -05 (వార్త వేదిక సూర్య)



నిరుపేదలు, కార్మికులు, తెలంగాణ హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మాజీ కేంద్రమంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కాకా గడ్డం వెంకటస్వామి సేవలు చిరస్మరణీయమని మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఆయన జయంతి సందర్భంగా సోమవారం మంథనిలో కాకా వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర ఐటీ, ఈసీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంథని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి అయిలి శ్రీనివాస్, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, మాజీ ఎంపీపీ కొండ శంకర్, మాజీ మార్కెట్ చైర్మన్ అజీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాకా వెంకటస్వామి నిరుపేదల పక్షపాతిగా నిలిచారని పేర్కొన్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పేదలు గుడిసెలు వేసుకుని నివసిస్తున్న సమయంలో వాటిని తొలగించేందుకు భూస్వాముల గుండాలు ప్రయత్నించినప్పుడు పేదల తరఫున నిలబడి వారికి అండగా నిలిచారని గుర్తుచేశారు. పేదల కోసం పోరాడి వారికి తిరిగి గుడిసెలు ఏర్పాటు చేయించడంతో ఆయనకు 'గుడిసెల వెంకటస్వామి' అనే పేరు వచ్చిందన్నారు. తొలి తెలంగాణ ఉద్యమంలో పాల్గొని బుల్లెట్ గాయాలపాలైన కాకా వెంకటస్వామి, మలి తెలంగాణ ఉద్యమంలోనూ కీలక పాత్ర పోషించారని తెలిపారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ)లో తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను బలంగా వినిపించారని పేర్కొన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలోనూ ఆయన భాగస్వామ్యమయ్యారని గుర్తుచేశారు. యువజన కాంగ్రెస్ ద్వారా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన కాకా వెంకటస్వామి ఎంపీగా, ఎమ్మెల్యేగా, కేంద్ర మంత్రిగా, సీడబ్ల్యూసీ ఉపాధ్యక్షుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా వివిధ పదవులు చేపట్టి ప్రజలకు సేవలందించారని అన్నారు. కార్మిక నాయకుడిగా సింగరేణి సంస్థ నష్టాల్లో ఉన్న సమయంలో కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి సంస్థను లాభాల బాట పట్టించేందుకు కృషి చేశారని తెలిపారు. కార్మికుల సంక్షేమం, ప్రైవేటు కార్మికుల పింఛన్లు, కార్మికుల పిల్లల విద్య, కార్మికుల ఆదాయపు పన్ను సమస్యల పరిష్కారం కోసం పోరాడారని పేర్కొన్నారు. ఎఫ్‌సీఐ పునరుద్ధరణ కోసం కూడా కాకా వెంకటస్వామి విశేష కృషి చేశారని అన్నారు. స్వర్గీయ శ్రీపాదరావుతో కలిసి ఈ ప్రాంత అభివృద్ధికి కాకా వెంకటస్వామి చేసిన సేవలు మరువలేనివని నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధనకు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దుద్దిళ్ల శ్రీనుబాబు నాయకత్వంలో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పశువుల అక్రమ రవాణా పట్టివేత

**మంథని ఎస్ సందీప్ కుమార్**

మంథని, అక్టోబర్ 05, (వార్త వేదిక సూర్య)

వధ కోసం పశువులను అక్రమంగా తరలిస్తున్న డీసీఎం వ్యాన్‌ను మంథని పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటనలో 22 ఆవులు, 9 ఎద్దులు కలిపి మొత్తం 31 పశువులను రక్షించి, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో మంథని పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఖట్టుపల్లి రోడ్డుపై పోలీసులు రాత్రి పెట్రోలింగ్, వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో భూపాలపల్లి వైపు నుంచి మంథని వైపు వస్తున్న టీఎస్ 12 యూడీ 4009 నంబరు డీసీఎం వ్యాన్‌ను ఆపి తనిఖీ చేశారు. వ్యాన్‌లో 22 ఆవులు, 9 ఎద్దులను ఇరుకుగా కట్టి, తగినంత స్థలం, మేత, నీటి సదుపాయాలు లేకుండా తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పశువులకు సంబంధించిన యాజమాన్య పత్రాలు, రవాణా అనుమతి, పశువైద్య ధ్రువపత్రాలను వాహనంలో ఉన్న వ్యక్తులు చూపించలేకపోయారు. విచారణలో పశువులను వధ కోసం తరలిస్తున్నట్లు వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్**

పెద్దపల్లి, అక్టోబర్ 05(వార్త వేదిక సూర్య)

జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 9వ తేదీ శుక్రవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేకే ఎంటర్ప్రైసెస్ సంస్థలో మొత్తం 40 ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని, ఇందులో సోలార్ ఫిట్టింగ్ టెక్నీషియన్లు 10 పోస్టులు, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్/సేల్స్ ఆఫీసర్స్ 30 పోస్టులు ఉన్నాయని తెలిపారు. ఈ ఉద్యోగాల పని ప్రదేశం పెద్దపల్లి ప్రాంతంలో ఉంటుందని పేర్కొన్నారు. సోలార్ ఫిట్టింగ్ టెక్నీషియన్ పోస్టులకు మెకానికల్/ఎలక్ట్రికల్ బ్యాక్‌గ్రౌండ్ కలిగిన పురుష అభ్యర్థులు అర్హులని, ఎంపికైన వారికి నెలకు రూ.15,000 వేతనం అందజేస్తారని తెలిపారు.సేల్స్ ఎగ్జిక్యూటివ్స్/సేల్స్ ఆఫీసర్స్ పోస్టులకు ఎస్ఎస్‌సీ/ఇంటర్/డిగ్రీ/ఎంబీఏ విద్యార్హతలు కలిగిన పురుషులు, మహిళలు అర్హులని, ఎంపికైన వారికి నెలకు రూ.20,000 వేతనం అందజేస్తారని జిల్లా ఉపాధి కల్పనాధికారి తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు అక్టోబర్ 9వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు తమ అప్‌డేటెడ్ సీవీ/రెజ్యూమ్, విద్యార్హతల జిరాక్స్ కాపీలు, అప్‌డేటెడ్ ఆధార్ జిరాక్స్, అనుభవ ధ్రువీకరణ పత్రం (ఉంటే)తో సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం మొదటి అంతస్తులోని రూమ్ నంబర్ 233, పెద్దకల్వల, పెద్దపల్లిలోని జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయానికి హాజరై తమ పేర్లను నమోదు చేసుకోవాలని , మరిన్ని వివరాలకు 8985336347, 8121252443 నంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



# పెద్దపల్లి

## విద్యార్థి కుటుంబానికి బీర్ల ఐలయ్య అండ

**ఆసుపత్రి ఖర్చుల కోసం రూ.50 వేల ఆర్థిక సాయం**

ఆలేరు, అక్టోబర్ 5(వార్త వేదిక సూర్య):



నాగార్జునసాగర్ గురుకుల పాఠశాలలోని మూడో అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు కిందపడిన మిర్యాలగూడకు చెందిన గురుకుల విద్యార్థి ఆవుల నరేందర్ తీవ్రంగా గాయపడి ఎల్‌బీ నగర్‌లోని వెల్‌నాక్స్ రిహాబిలిటేషన్ సెంటర్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆసుపత్రికి వెళ్లి నరేందర్‌ను పరామర్శించారు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, వైద్యులను అడిగి చికిత్స వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నరేందర్ కుటుంబ సభ్యులను ఓదార్చిన బీర్ల ఐలయ్య, విద్యార్థి పూర్తిగా కోలుకునే వరకు కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయంగా రూ.50 వేల ఆర్థిక సాయాన్ని నరేందర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. నరేందర్‌కు మెరుగైన వైద్యం అందేలా అవసరమైన సహాయ సహకారాలు కొనసాగిస్తామని, బాధిత కుటుంబానికి అండగా ఉంటామని బీర్ల ఐలయ్య హామీ ఇచ్చారు.

## 600 గొర్రెలను కోల్పోయిన కిష్టయ్య

**కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ అండ**

**రూ.50 వేల ఆర్థిక సాయం అందజేసిన బీర్ల అనిత**

భువనగిరి, అక్టోబర్ 5 (వార్త వేదిక సూర్య):



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్–ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ల మధ్య కొండమడుగు సమీపంలో జరిగిన తీవ్ర రైలు ప్రమాదంలో సుమారు 600 గొర్రెలు మృతి చెందడంతో జీవనాధారాన్ని కోల్పోయిన కిష్టయ్య కుటుంబాన్ని బీర్ల ఫౌండేషన్ ఆదుకుంది. గొర్రెల పెంపకమే జీవనాధారంగా కొనసాగిస్తున్న కిష్టయ్య కుటుంబం ఈ ప్రమాదంతో ఒక్కసారిగా తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంది. విషయం తెలుసుకున్న బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత బాధిత కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి ధైర్యం కల్పించారు. బీర్ల అనిత మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్న పేద, బాధిత కుటుంబాలకు బీర్ల ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. బాధిత కుటుంబానికి అందించిన ఆర్థిక సహాయం కొంతమేర ఉపశమనం కలిగిస్తుందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, జీవనాధారమైన గొర్రెలను కోల్పోయిన బాధిత రైతు కిష్టయ్యకు ప్రభుత్వం నుంచి తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇప్పటికే అధికారులను కోరారు.

## హామీ ఇచ్చి 8 నెలలు.. గుంతలమయంగానే రోడ్డు!

**రోడ్డు పనులు ఎప్పుడు పూర్తి చేస్తారంటూ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ప్రశ్నిస్తున్న గ్రామస్థులు**

ఆలేరు, అక్టోబర్ 5 (వార్త వేదిక సూర్య):



ఆలేరు మండలంలోని గుళ్లెగూడెం–శివాల తండా–పటేల్‌గూడెం–శ్రీనివాస్‌పురం గ్రామాల మధ్య రహదారి గుంతలమయంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి అధ్వానంగా మారడంతో వాహనదారులు, ప్రయాణికులు నిత్యం అవస్థలు పడుతున్నారు. వర్షాలు కురిసిన సమయంలో గుంతల్లో నీరు నిలవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ ఎన్నికలకు ముందు రోడ్డు పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని, ఎన్నికలు పూర్తై సుమారు ఎనిమిది నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభం కాలేదని గ్రామస్థులు పేర్కొంటున్నారు. హామీ ఇచ్చిన రోడ్డు పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు? ఎప్పుడు పూర్తి చేస్తారంటూ వారు ప్రశ్నిస్తున్నారు. గుళ్లెగూడెం, శివాల తండా, పటేల్‌గూడెం, శ్రీనివాస్‌పురం గ్రామాల ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రోడ్డు పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయంపై ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్పష్టత ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకారణ

మంథని, అక్టోబర్ -05 (వార్త వేదిక సూర్య )

మండల ప్రజా పరిషత్ కార్యాలయం మంథనిలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన 19 మంది అధికారులు హాజరయ్యారు. ప్రజల నుంచి సమస్యలపై దరఖాస్తులను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఒక దరఖాస్తు, రెవెన్యూ శాఖకు సంబంధించి ఒక దరఖాస్తు అందాయి. మొత్తం రెండు దరఖాస్తులు ప్రజావాణిలో స్వీకరించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీజారెడ్డి తెలిపారు. సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు.

# గిరిబోయినగూడెంలో నిధుల దుర్వినియోగంపై విచారణ జరపాలి

**- సర్పంచ్, ఉప సర్పంచ్‌ల నిర్లక్ష్యంపై కలెక్టర్‌కు గ్రామస్తుల ఫిర్యాదు**

**- ఉపాధి హామీ పనుల్లో అక్రమాలు, ప్రైవేటు భూముల్లో ప్రభుత్వ నిధులతో రోడ్లు**

**మోటకొండూరు, (వార్త వేధిక సూర్య):-**

మోటకొండూరు మండలములోని గిరిబోయినగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ నిధుల వినియోగం, అభివృద్ధి పనుల్లో భారీ అవకతవకలు జరిగాయని, దీనిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సర్పంచ్, ఉపసర్పంచ్‌ల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

**గ్రామసభకు డుమ్మా.......**

అక్టోబర్ 2న నిర్వహించిన గ్రామసభకు ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరైనప్పటికీ సర్పంచ్, ఉప సర్పంచ్ గైర్హాజరయ్యారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వారు ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని ఆరోపించారు.

**ఉపాధి హామీ పనుల్లో అక్రమాలు .......**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని గ్రామస్తులు ఆరోపించారు. పనులకు హాజరుకాని వారి పేర్లతో మస్టర్లు వేయడం, పనులు చేయకుండానే తప్పుడు బిల్లులు సృష్టించి చెల్లింపులు తీసుకున్నారని, రికార్డులను పరిశీలిస్తే వాస్తవాలు బయటపడతాయని తెలిపారు.

**నిధులపై ప్రత్యేక ఆడిట్ చేయాలి ......**





2019-2024 మధ్య కాలంలో గ్రామ పంచాయతీకి వచ్చిన నిధుల వినియోగంపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని కోరారు. ప్రైవేట్ వ్యక్తుల భూముల్లో ప్రభుత్వ నిధులతో రోడ్లు నిర్మించారని, దీనిపై రెవెన్యూ రికార్డుల ఆధారంగా విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు చేసిన నిధులను రికవరీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

**ప్రభుత్వ రోడ్డుకు అడ్డంగా కంచె......**

ప్రజల రాకపోకల కోసం నిర్మించిన రోడ్డుకు అడ్డంగా కంచె వేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే స్పందించి కంచెను తొలగించి రోడ్డును అందుబాటులోకి తేవాలని కోరారు.

**ముదిరాజ్‌లకు అన్యాయం .......**

గిరిబోయిన గూడెం మదిర గ్రామం మెడికుంటపల్లి చెరువు విషయంలో స్థానిక ముదిరాజ్ మత్స్యకారులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. స్థానికులకు కాకుండా వేరే వ్యక్తికి చెరువును అప్పగించారని, ఇందులో సర్పంచ్, ఉప సర్పంచ్, కార్యదర్శి పాత్ర ఉందన్న అనుమానాలు వ్యక్తం చేశారు. దీనిపై విచారణ జరిపి మత్స్యకారులకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు సమర్పించిన వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కొంతం వెంకటరెడ్డి, గిరబోయిన మల్కయ్య, కొత్తపేట విట్టల్, కొత్తపేట అంజయ్య, కొత్తపెల్లి నరసయ్య, కొత్తపేట చంద్రయ్య, కొత్తపేట స్వామి, గిరిబోయిన గోపి, బోళ్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి

## మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి




**వలిగొండ, అక్టోబర్ 05 (వార్తా వేదిక సూర్య):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు నోడల్ అధికారి జి. జలంధర్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరై, ప్రజల నుంచి సమస్యలు మరియు వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మొత్తం 3 దరఖాస్తులు స్వీకరించబడినవి. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు నోడల్ అధికారి జి. జలంధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను ప్రజావాణి కార్యక్రమం ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని కోరారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

**వలిగొండ : అక్టోబర్ 05 ( వార్తా వేదిక సూర్య )**



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ భువనగిరి నందు జరిగిన వాలీబాల్ జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన వలిగొండ మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లోతుకుంట విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 9.10.11, జడ్చర్ల లో జరిగే వాలీబాల్ జరగబోయే పోటీలలో పాల్గొంటారని క్రీడా అధికారులు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన కే వాణి , బి హరీష్ ప్రతిభ కనబరచాలని ప్రిన్సిపాల్ రాహే సున్నీసా బేగం మరియు పిడి ఐలయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శోభనాద్రిపురంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ ఎన్నిక

**రామన్నపేట అక్టోబర్ 5 (వార్త వేదిక సూర్య)**

కాంగ్రెస్ పార్టీకి గ్రామ కమిటీలే పునాదులని నాయకులు పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం శోభనాద్రిపురం గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ ఎన్నిక నిర్వహించారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం, యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ అధ్యక్షులు, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామ శాఖల ఎన్నికలు కొనసాగుతున్నాయని నాయకులు తెలిపారు. శోభనాద్రిపురంలో నిర్వహించిన ఎన్నికకు ముఖ్య అతిథులుగా రామన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు పున్న జగన్మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి హాజరయ్యారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు పూస బాలకృష్ణ, శంబాల వెంకన్న, ఎండీ అక్రమ్, గుత్త నర్సిరెడ్డి, గ్రామ సర్పంచ్ కంచి మధుసూదన్, మాజీ సర్పంచులు నంగునూరి అండాలు యాదయ్య, బొడిగె చంద్రకళ, శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు కొండకింది శేఖర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు కడారి శ్రీనివాస్ యాదవ్, కొండకింది నాగిరెడ్డి, కంచి మల్లేష్, నంగునూరు స్వామి, గౌడ సంఘం అధ్యక్షులు బొడిగె ఆంజనేయులు, యాదవ సంఘం అధ్యక్షులు ముక్కామల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఏటెల్లి పరమేష్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా దేశోజు బిక్షమాచారి, తాడూరి సైదులు, ప్రధాన



కార్యదర్శిగా ముక్కామల సతీష్, కార్యదర్శులుగా బొడిగె కిరణ్ కుమార్, నల్లబోలు లింగయ్య, కోశాధికారిగా జక్కల మహేష్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ సభ్యులకు నాయకులు అభినందనలు తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు.

# పౌష్టిక ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం



**తుర్కపల్లి ,అక్టోబర్ 05 వార్త వేదిక సూర్య :**

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యమని ఐసిడిఎస్ సిడిపిఓ రేఖల స్వరాజ్యం అన్నారు. పోషక మాత్సవంలో భాగంగా సోమవారం నాడు తుర్కపల్లి మండలంలోని తిరుమలాపురం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గర్భవతులకు బాలింతలకు చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించడంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అనంతరం గర్భవతులకు శ్రీమంతం చిన్నారులకు అక్షరాభ్యాసం, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసరన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధోనికన రేణుక వెంకటేష్ , సూపర్వైజర్ జ్యోతి , అంగన్వాడి టీచర్లు ఆరే అనిత, తునికి సునీత , ఆయాలు ,గర్భవతులు,బాలింతలు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోండి

**పాలెం వీరేశం సర్పంచ్ కంకణాలగూడెం**

**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 05 (వార్త వేదిక సూర్య):**



సంస్థాన్ నారాయణపురం మండల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు ప్రకటన

అర్హులైన పట్టభద్రులందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని రాష్ట్రంలోని వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల శాసనమండలి (మీజ) నియోజకవర్గాల ఓటర్ల జాబితా తయారీకి నోటిఫికేషన్ విడుదలైంది అర్హత కలిగిన యువత పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పాలెం వీరేశం కోరుతున్నారు. గతంలో ఓటు హక్కు ఉన్నవారైనా సరే, ఈసారి కొత్తగా మళ్లీ నమోదు చేసుకోవాల్సి ఉంటుంది కాగా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఏదైనా డిగ్రీ లేదా దానికి సమానమైన డిప్లొమా కలిగి ఉండాలి. ప్రారంభ తేదీ: సెప్టెంబర్ 28, 2026 నుండిచివరి తేదీ: నవంబర్ 6, 2026 వరకు దరఖాస్తు చివరి తేదీ అర్హులైన పట్టభద్రులందరూ గడువు ముగిసేలోగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటరుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేయడమైనది.

# బీజేవైఎం ఆధ్వర్యంలో జరిగే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి

**బొమ్మలరామారం అక్టోబర్ 5వార్త వేదిక సూర్య**

భారత ప్రధాని నరేంద్ర మోదీ 25 సంవత్సరాల రాజకీయ జీవితాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా చేపడుతున్న 'సేవా జ్యోతి కలశ్ యాత్రను పురస్కరించుకుని ఈనెల 7వ తేదీన నిర్వహించనున్న బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు పాశం అక్షిత్ పిలుపునిచ్చారు. సోమవారం బొమ్మలరామారం మండల కేంద్రంలో తో బీజేవైఎం మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈనెల 7వ తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు భువనగిరి జిల్లా కేంద్రంలోని సాయిబాబా టెంపుల్ నుంచి ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ సేవా, సుపరిపాలన, ప్రజా సంక్షేమానికి అందిస్తున్న సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బొమ్మలరామారం మండలం నుంచి బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, యువత అధిక సంఖ్యలో బైక్ ర్యాలీలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాశం అక్షిత్ కోరారు. బీజేవైఎం మండల అధ్యక్షులు జూపల్లి సాయికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు వినోద్ నాయక్, రాష్ట్ర ఎండోమెంట్ సెల్ జాయింట్ కన్వీనర్ రంగ రామ



గౌడ్, మహిళా అధ్యక్షురాలు భూక్య మౌనిక, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆనంద గౌడ్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గాంధీ నాయక్, ఎస్టి మోర్చా నాయకులు రమేష్ సాయికుమార్ బిజెపి కార్యకర్తలు నాయకులు బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా చదివితే పోటీ పరీక్షల్లో విజయం

**విద్యార్థులకు పోటీ పరీక్షలపై అవగాహన సదస్సు**

**రామన్నపేట ( వార్త వేదిక సూర్య )అక్టోబర్ 5 :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెరీర్ గైడెన్స్ విభాగం ఆధ్వర్యంలో పోటీ పరీక్షలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖాన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆచార్య రాహత్ ఖాన్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఇప్పటి నుంచే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని సూచించారు. లక్ష్యసాధన కోసం క్రమశిక్షణతో కృషి చేసే విద్యార్థులే భవిష్యత్తులో విజయవంతంగా రాణించగలరని పేర్కొన్నారు. కెరీర్ గైడెన్స్ విభాగం ఇన్‌చార్జి డాక్టర్ చెనగోని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ కళాశాలలో ఎంతోమంది అనుభవజ్ఞులైన అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని, వారి మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించాలని అన్నారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే ప్రతి సబ్జెక్టుపై పట్టు సాధించడంతో పాటు నిరంతర సాధన అవసరమని తెలిపారు.




కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆచార్య ఆర్. రత్న మంజుల, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ డి. కిషన్, అధ్యాపకులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, ఎం. అనిత, జె. నరేష్ తదితరులు పాల్గొని వివిధ పోటీ పరీక్షల విధానం, అవకాశాలు, సన్నద్ధతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో అమర్, రాంబాబుతో పాటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తటూరు గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా దాసరి లింగయ్య యాదవ్

**రామన్నపేట ( వార్త వేదిక సూర్య )అక్టోబర్ 5**

రామన్నపేట మండలం ఉత్త టూరు గ్రామంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష ఎన్నికల్లో దాసరి లింగయ్య యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా గ్రామ సర్పంచ్ కోళ్ల రామకృష్ణ సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు రామన్నపేట వహించినారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షులుగా ఎన్నికైన దాసరి లింగయ్య యాదవ్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పున్న జగన్మోహన్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి మార్కెట్ కమిటీ మెంబర్ కర్నాటి లింగస్వామి సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి శంబాల వెంకన్న ఎండి అక్రమ్ మాజీ సర్పంచ్ జెట్టి బాల మల్లయ్య ఉపసర్పంచ్ జెట్టి కృష్ణ యాదవ్ మాజీ ఎంపీటీసీ మేడి చంద్రయ్య మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు జంగిలి. మల్లేష్ పోతుల. మత్స్యగిరి వార్డ్ మెంబర్స్ మేడి నరసింహ మల్లె పోయిన నరసింహ యాదవ సంఘం అధ్యక్షులు జెట్టి సత్యనారాయణ జంగిలి వెంకటేశం కోళ్ల కృష్ణయ్య జెట్టి దేవేందర్ జెట్టి వెంకన్న జంగిలి నరసింహ గర్శ సోక్కయ్య గొర్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు. పూర్తిస్థాయి ఉత్త టూరు గ్రామ శాఖ కమిటీ వివరాలు...గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి. లింగయ్య యాదవ్ఉపాధ్యక్షులు చెరుకు వసంతప్రధాన కార్యదర్శి కోళ్ల దణేష్ కోశాధికారి పోగుల గోపాల్ సహాయ కార్యదర్శి గర్శ అశోక్ సహాయ,కోశాధికారి ఉప్పునూతల మల్లేష్ సాంస్కృతిక కార్యదర్శి భైరబోయిన రాఘవేంద్ర. గ్రామ శాఖ ఎన్నికలు



పాల్గొన్న మండల పార్టీ నాయకులకు గ్రామ శాఖ నాయకులకు గ్రామ సర్పంచ్ కోళ్ల రామకృష్ణ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు

# ప్రజా మరుగుదొడ్లకు త్వరలో మహర్దశ

**- మరమ్మతులు, శానిటేషన్, నీటి--విద్యుత్ వసతులు కల్పించి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం**

**కౌన్సిలర్ మహమ్మద్ లయిక్ అహ్మద్**



**భువనగిరి టౌన్, అక్టోబర్ 5 వార్త వేదిక సూర్య**

భువనగిరి మున్సిపాలిటీ 30వ వార్డు జగదేవపూర్ రోడ్డు పహాడీనగర్‌లో చాలాకాలంగా మూసివేసి నిరుపయోగంగా ఉన్న ప్రజా మరుగుదొడ్లకు త్వరలో మహర్దశ రానుంది. స్థానిక దుకాణదారులు, ప్రజల విజ్ఞప్తి మేరకు వార్డు కౌన్సిలర్ మహమ్మద్ లయిక్ అహ్మద్ సోమవారం ప్రజా మరుగుదొడ్లను పరిశీలించారు. మరుగుదొడ్ల తాళాలు తెరిపించి లోపల ఉన్న పరిస్థితులను పరిశీలించిన కౌన్సిలర్.. త్వరితగతిన మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మరుగుదొడ్లలో శానిటేషన్‌తో పాటు నీటి, విద్యుత్ వసతులు కల్పించి ప్రజలకు తిరిగి అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. స్వచ్ఛ భువనగిరి లక్ష్యంగా ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని మహమ్మద్ లయిక్ అహ్మద్ తెలిపారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా మున్సిపల్ పరిధిలో సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏరియా ఇన్‌చార్జ్ గుడ్డంకి రాములు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత

**మోత్కూరు, అక్టోబర్ 5 (వార్త వేదిక సూర్య):**

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని 1వ, వార్డులోని గణేష్ నగర్ లో అన్నెపు రెడ్డి యాదమ్మ ఇటీవల ఆకాల మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన యాదమ్మ కుటుంబ సభ్యులకు మున్సిపల్ వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా సోమవారం పరామర్శించి,ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 138 || మంగళవారం || అక్టోబర్ 6, 2026



# యాదాద్రి భువనగిరి

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన హాజీంపేట విద్యార్థి బట్ట సిద్ధార్థ

అడ్డగూడూర్, అక్టోబర్ 5(వార్తా వేదిక సూర్య) :





గట్కా గేమ్ జిల్లా స్థాయి పోటీలు యాదాద్రి భువనగిరి జిల్లాలోని వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా సెక్రటరీ దశరథ్ ఆధ్వర్యంలో తెలంగాణ గట్కా అసోసియేషన్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సూరారపు వెంకన్న పర్యవేక్షణలో ఈ పోటీలు నిర్వహించారు. అండర్ 14, అండర్ 17 బాలురు మరియు బాలికల విభాగాల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీలు హోరాహోరీగా సాగాయి. అండర్ 17 బాలుర విభాగంలో యాదాద్రి భువనగిరి జిల్లా, అడ్డగూడూరు మండలం ఆజింపేట గ్రామానికి చెందిన అట్ట సిద్ధార్థ తండ్రి బట్ట కుమారస్వామి అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జిల్లాస్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించాడు. దీంతోపాటు సిద్ధార్థ రాష్ట్రస్థాయి గట్కా పోటీలకు ఎంపికయ్యాడు. తన ఎంపిక పట్ల కోచ్ ఎస్ వెంకటేష్ అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 10 వ తేదీ నుండి12 వ తేదీ వరకు మేడ్చల్... మల్కాజిగిరి జిల్లా హైదరాబాదులో నిర్వహించనున్నారు. రాష్ట్రస్థాయిలో కూడా సిద్ధార్థ ప్రతిభను కనపరిచి విజయం సాధించి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికై మరింత ఉన్నత స్థాయిలో రాణించాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు ఆకాంక్షించారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బట్ట సిద్ధార్థ ను వివాహకులు, ఈడ సంఘం ప్రతినిధులు, కోతులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు క్రీడాభిమానులు అభినందించారు.

## ప్రజావాణికిలో సమస్యల వెల్లువ




మోత్కూరు, అక్టోబర్ 5 (వార్త వేదిక సూర్య): మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బిక్కేరు వాగు వెంట ఉన్న 9 ఎకరాల ప్రభుత్వ శిఖం భూమిని గ్రామానికి చెందిన కొంతమంది అక్రమంగా సాగు చేసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇట్టి విషయంపై గతంలో అప్పటి జిల్లా కలెక్టర్ కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ ఫిర్యాదులో భాగంగా అప్పటి కలెక్టర్ ఎఫ్.ఐ. 439/ 2012 తేదీ 28బి01బి 2012 భూమిని స్వాధీనం చేసుకొని హెచ్చరిక బోర్డులు పెట్టినప్పటికీ అక్రమ దారులు మళ్ళీ సాగు చేసుకుంటున్నారని, వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని మండల నోడల్ అధికారికి సోమవారం ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా రజక వృత్తిదారులకు గత ప్రభుత్వం రెండు కోట్ల వ్యయంతో మోడ్రన్ ధోబి ఘాట్ నిర్మాణాన్ని చేపట్టగా ఆ పనులు అసంపూర్తిగానే ఉన్నాయని, ఆ పనులను వెంటనే చేపట్టి దోబీ ఘాట్ భవనాన్ని రజక కమ్యూనిటీ భవనంగా మార్చాలని రజక వృత్తిదారుల సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మండల నోడల్ అధికారి కి సోమవారం ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందజేశారు. ప్రజావాణికి 7 దరఖాస్తులు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు 02 మున్సిపల్ శాఖకు 03 ఏ.ఈ.పి.ఆర్. 01 విద్యుత్ శాఖ 01 చొప్పున 7 దరఖాస్తులు వచ్చినట్లు మండల నోడల్ అధికారి బాలాజీ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

## జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి



తుర్కపల్లి 05,(వార్త వేదిక సూర్య): రామోజీనాయక్ తండ గ్రామములో జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ మరియు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి సూచనలతో, మెగా డ్రైవ్ లో భాగంగా, ఈరోజు జిల్లా పరిపాలన, విద్యా శాఖ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి సంయుక్తంగా గ్రామములో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పునః ప్రారంభించారు మరియు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ సహకారంతో గ్రామములో కుట్టు మిషన్ శిక్షణను గ్రామములోని మహిళలకు ప్రారంభించారు. కార్యక్రమంలో న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవి లత, విద్యాశాఖ అధికారులు సి.యం. ఒ పి. లింగారెడ్డి, యం. ఇ. ఒ రాణి, ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ వేణు, మాదాపూర్ ప్రభుత్వ పాఠశాల హెచ్. యం. మాలతి, అదనపు పి.డి, డి. ఆర్. డి. ఒ కె జంగా రెడ్డి, గ్రామ సర్పంచ్ బి. సతీష్, ఉపసర్పంచ్ రాములు, శిక్షణా సంస్థ డైరెక్టర్ కిషన్, ఇన్ స్ట్రక్టర్ శ్రీనివాస్ పాల్గొని, గ్రామములోని ప్రతీ తల్లి తండ్రి తమ పిల్లలను ప్రాథమిక పాఠశాలకు పంపాలని, మహిళలు కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.




# క్రీడాకారులకు దాతల ప్రోత్సాహం అభినందనీయం

- ముత్తిరెడ్డిగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో 100 మంది విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం: వక్తలు

మోటకొండూరు, అక్టోబర్ 5

( వార్త వేధిక సూర్య):-

గ్రామీణ స్థాయి నుంచే విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించడం అభినందనీయమని, దాతల సహకారం క్రీడాకారుల్లో మరింత స్ఫూర్తిని నింపుతుందని జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు గఫర్ అన్నారు. మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 100 మంది విద్యార్థులకు ఉచితంగా క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ చురుగ్గా ఉంటూ.. జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో సత్తా చాటుతున్నారు. విద్యార్థుల ప్రతిభను గమనించిన దాతలు పీసరి ప్రశాంత్ రెడ్డి, ఎండీ హబీబ్‌లు వారిని మరింతగా ప్రోత్సహించాలన్న సదుద్దేశంతో ముందుకు వచ్చారు. తమ సొంత ఖర్చులతో 100 మంది విద్యార్థులకు నాణ్యమైన క్రీడా దుస్తులను కొనుగోలు చేసి అందజేశారు. ఈ క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పీసరి కృష్ణారెడ్డి, కంచర్ల బీరప్ప మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని చెప్పారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు దాతలు ప్రశాంత్ రెడ్డి, హబీబ్ ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని



పెంపొందించేందుకు సమాజంలోని ప్రముఖులు ఇలాగే ముందుకొచ్చి పాఠశాల అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. దాతల ఔదార్యం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఏపీసీ చైర్మన్ దేవరాజు అనిత, మహిళా సంఘం అధ్యక్షురాలు నూనెమంతుల పద్మ, గంధమల్ల పాండు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్ పూర్తిస్థాయిలో అమలు చేయాలి

- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్

భువనగిరి టౌన్, అక్టోబర్ 5 , వార్త వేదిక సూర్య



యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలు, మైనారిటీ పాఠశాలల్లో కామన్ డైట్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్ డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని, సంక్షేమ హాస్టళ్లకు రెగ్యులర్ వార్డెన్లను నియమించాలని కోరారు. ఈ మేరకు సోమవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శాంతికుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ పాఠశాలలు, గురుకులాల్లో కామన్ డైట్ పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇటీవల సంక్షేమ హాస్టళ్ల సందర్శన సందర్భంగా విద్యార్థులు తమ సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. హాస్టళ్లలో రెగ్యులర్ వార్డెన్లు లేకపోవడంతో ఇన్‌చార్జిల పేరుతో కాలయాపన జరుగుతోందని, దీంతో విద్యార్థుల సమస్యలను పర్యవేక్షించడంలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో కొన్ని హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో హాస్టళ్లపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన కలెక్టర్ అనురాగ్ జయంతి జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఏఐఎస్ఎఫ్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కందుల మధు, సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి చేడే చంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, ఉప్పల ముత్యాలు, చెక్క వెంకటేష్, సీపీఐ నాయకులు కల్లెపల్లి మహేందర్, పేరబోయిన పెంటయ్య, బంగారి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు జాను, లోకేష్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ్ కాలనీలో పిచ్చి చెట్ల తొలగింపు

- మున్సిపల్ జేసీబీతో పారిశుధ్య పనులు.. సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత: కౌన్సిలర్ తహేరా బబ్లు



భువనగిరి టౌన్, అక్టోబర్ 5 ,వార్త వేదిక సూర్య : భువనగిరి పట్టణంలోని నీలగిరి టాకీస్ సమీపంలోని యాదవ్ కాలనీలో పేరుకుపోయిన పిచ్చి చెట్లు, పిచ్చి మొక్కలను మున్సిపల్ జేసీబీ సహాయంతో తొలగించి పారిశుధ్య పనులు చేపట్టారు. 8వ వార్డు కౌన్సిలర్ తహేరా బబ్లు ఆధ్వర్యంలో ఈ పనులు నిర్వహించారు.

కాలనీలో పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం పేరుకుపోవడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం గుర్తించిన కౌన్సిలర్ వెంటనే మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి శుభ్రత పనులు చేపట్టించారు. పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా, దోమలు, ఇతర కీటకాలు వృద్ధి చెందకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పిచ్చి చెట్లను తొలగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ తహేరా బబ్లు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రమైన వాతావరణం కోసం వార్డులో పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను గుర్తించి మున్సిపల్ అధికారుల సహకారంతో ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని చెప్పారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు కూడా మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. కాలనీ సమస్యను వెంటనే పరిష్కరించి పరిసరాలను శుభ్రం చేయించిన కౌన్సిలర్ తహేరా బబ్లుకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## నాలెడ్జ్‌హబ్ సేవలకు జాతీయ స్థాయి గుర్తింపు

రామన్నపేట (వార్తా వేదిక సూర్య) అక్టోబర్5 : విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులకు డిజిటల్ సమాచారాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట లైబ్రేరియన్ డాక్టర్ రాచమల్ల శ్రీనుకు 'ఇన్నోవేటివ్ లైబ్రేరియన్ అవార్డు--2026' దక్కింది. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్లయర్స్ చారిటబుల్ ట్రస్ట్, ఏసీటీ అకాడమీ ఆధ్వర్యంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. 2020లో ప్రారంభించిన ద్వారా విద్య, ఉపాధి, వినోదానికి సంబంధించిన సమాచారాన్ని ఒకే వేదికపై అందిస్తున్నారు. నేషనల్ డిజిటల్ లైబ్రరీ, స్వయం ప్రభ, ఈ--పీజీ పాఠశాల, విద్యామిత్ర, టీఎస్ఏటీ, స్వయం, సాథీ తదితర విద్యా వేదికలతో పాటు పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్, ఆన్‌లైన్ కోర్సులు, ఉద్యోగ నోటిఫికేషన్లు, వివిధ పత్రికల లింకులను అందుబాటులో ఉంచ

. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆడియో, వీడియో పాఠాలతో పాటు అంతర్జాతీయ రేడియో, టీవీ, వార్తాపత్రికల సమాచారాన్ని సైతం బ్లాగ్‌లో పొందుపరిచారు. డిజిటల్ సమాచారాన్ని అందరికీ చేరువ చేస్తున్న శ్రీనుకు ఈ అవార్డు లభించడం పట్ల కళాశాల వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

## ఆలేరు ఎంఎల్ఎస్ పాయింట్ నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా కందుల శ్రీకాంత్



యాదాద్రి భువనగిరి జిల్లా /వార్తా వేదిక సూర్య:-

ఆలేరు పట్టణంలో సోమవారం రేషన్ డీలర్ల ఎంఎల్ఎస్ పాయింట్ సమావేశం జరిగింది. డీలర్లకు పీడీఎస్ బియ్యం సక్రమంగా పంపిణీ జరిగేలా చూడాలన్న లక్ష్యంతో నాలుగు మండలాల డీలర్లు, సంఘం రాష్ట్ర, జిల్లా నాయకుల సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆలేరు ఎంఎల్ఎస్ కేంద్రం నూతన అధ్యక్షుడిగా కందుల శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా ఎండీ మదార్, ప్రధాన కార్యదర్శిగా బొల్లెపల్లి కృష్ణారెడ్డి, కోశాధికారిగా కలకుంట్ల పోషయ్య ఎన్నికయ్యారు. అలాగే ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా నమిలె నర్సింహులు, జిట్ట ఉపేందర్, గంగిశెట్టి శివకుమార్, ఎండీ ఖలీల్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఏ.రాజయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుర్వి వెంకటేష్ గౌడ్, నాయకులు గుజ్జ అశోక్, నీలా నర్సింహులు, పలు మండలాలకు చెందిన డీలర్లు పాల్గొన్నారు.

## భువనగిరి పట్టణ సీఐగా వెంకటేశ్వర్లు బాధ్యతల స్వీకరణ

- శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు, మీడియా సహకరించాలి

- డ్రగ్స్ విక్రయాలు, రవాణాపై కఠిన చర్యలు సీఐ వెంకటేశ్వర్లు



భువనగిరి రూరల్, అక్టోబర్ 5, వార్త వేదిక సూర్య

భువనగిరి పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ నుంచి బదిలీపై వచ్చిన ఆయన గతంలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండలో సీఐగా విధులు నిర్వహిం చారు. ఇప్పటివరకు భువనగిరి పట్టణ సీఐగా పనిచేసిన రమేష్ కుమార్ హైదరాబాద్‌కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు ప్రజలు, మీడియా ప్రతినిధులు సహకరించాలని కోరారు. ముఖ్యంగా జిల్లాలో డ్రగ్స్ విక్రయాలు, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా పోలీసులను సంప్రదించాలని సూచించారు.

## మహిళా సర్పంచ్ భర్త పెత్తనాన్ని అరికట్టాలి

- గ్రామపంచాయతీ పాలనలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

- అఖిలపక్ష నాయకుల డిమాండ్




యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 5(వార్త వేధిక సూర్య ):-సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెరువు గ్రామంలో మహిళా సర్పంచ్ భర్త పెత్తనాన్ని అరికట్టాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష నాయకులు సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ పాలనలో మహిళా సర్పంచ్ భర్త జోక్యం చేసుకుంటూ పెత్తనం చెలాయిస్తున్నారని ఆరోపించారు. గ్రామసభలో ప్రజా సమస్యలను ప్రశ్నిస్తున్న గ్రామస్థులపై సర్పంచ్ భర్త దుర్భాషలాడుతూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా ప్రశ్నించే హక్కును కల్పించాలని, గ్రామపంచాయతీ పాలనలో ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. గ్రామసభలు పారదర్శకంగా నిర్వహించి, ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఈ వ్యవహారంపై అధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ధర్నాలో సీపీఐ జిల్లా నాయకుడు సుర్వి నరసింహగౌడ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఏర్పుల రాజేష్, సుర్వి శేఖర్‌గౌడ్, లింగస్వామి, గుండు లింగన్నగౌడ్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బాత్క శేఖర్‌యాదవ్, బీఎస్పీ జిల్లా కార్యదర్శి ఏర్పుల సురేష్, సీపీఎం మండల నాయకులు గుండు జంగయ్య, గంగాదేవి బిక్షపతి, మాజీ వార్డు సభ్యులు గుండు రాజు, అఖిలపక్ష నాయకులు హనుమంతు, వెంకటేష్, బాత్క రమేష్ తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# రంగారెడ్డి

# కార్మికుల వేతనాల్లో కోతలు విధిస్తే సహించేది



## - రాజేంద్రనగర్ జోన్‌లో ఒకే విధమైన వేతనాలు అమలు చేయాలి
## - జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం
## అందజేసిన వనంపల్లి జైపాల్ రెడ్డి

రాజేంద్రనగర్, అక్టోంబర్ 05 ( వార్త వేదిక సూర్య ) :

కార్మికుల వేతనాల్లో కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా కోతలు విధిస్తే సహించేది లేదని తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి హెచ్చరించారు. రాజేంద్రనగర్ జోన్ పరిధిలో పనిచేస్తున్న శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాల్లో కాంట్రాక్టర్లు కోతలు విధిస్తున్న అంశంపై జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టర్ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వమే కార్పొరేషన్ ఏర్పాటు చేసి కార్మికులకు నేరుగా వేతనాలు చెల్లించాలని కార్మిక సంఘాలు ఉద్యమిస్తున్నాయని తెలిపారు. జీహెచ్ఎంసీ నుంచి ఎలాంటి కోతలు లేకుండా వేతనాలు మంజూరవు తున్నప్పటికీ, కాంట్రాక్టర్లు కార్మికుల వేతనాల్లో ఇష్టానుసారంగా కోతలు విధించడం దారుణ మన్నారు. రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని అన్ని సర్కిళ్లలో కార్మికులకు ఒకే విధమైన వేతన విధానం అమలు చేయాలని కోరారు. ఈఎస్ఐ, ఈపీఎఫ్ మినహాయింపుల అనంతరం రూ.17,174 వేతనం అందేలా గతంలో అమలైన విధానాన్ని పునరుద్ధరిం చేందుకు చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్‌ను కోరారు. స్పందించిన జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, కాంట్రాక్టర్ కోత విధించిన వేతనాలను కార్మికులకు వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాజేంద్రనగర్ జోన్ పరిధిలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఒకే విధమైన వేతనాలు అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్లు అనిల్, చంద్రయ్య, చంద్రమోహన్, వినయ్, శంకరయ్య, కృష్ణ, శ్రీకాంత్, వెంకటేష్, సురేష్, జగదీష్, శాంసన్, రాజు, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## తక్షణమే రోడ్డు మరమ్మతులు చేపట్టాలి
### బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్

సికింద్రాబాద్, అక్టోబర్ 05(వార్త వేదిక సూర్య)

బౌద్ధనగర్ డివిజన్ ఈశ్వరి బాయి నగర్ కౌశల్ మజీద్ నుండి మార్కండేయ టెంపుల్ రోడ్డు వరకు మమత మెడికల్ హాల్ నందు గత కొన్ని రోజులుగా రహదారి అధ్వాన్నంగా మారడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై పలుచోట్ల పెద్దపెద్ద గుంతలు ఏర్పడి, రాళ్లు బయటకు రావడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్ మంద జగన్ అక్కడికి చేరుకొని పరిశీలించి రహదారికి మరమ్మతులు చేపట్టాలని అధికారులకు కోరారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ.. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చడంతో పాటు, అవసరమైన చోట పూర్తిస్థాయి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చింతకింది మల్లేష్, జానకిరామ్, కన్నా, నరసింహ, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో రూ.91 లక్షలతో మురుగునీటి పైప్‌లైన్ పనులు
### - శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, అక్టోంబర్ 05 ( వార్త వేదిక సూర్య ) :



నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా రూ.91 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన మురుగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు ఆధ్వర్యంలో ఈ పనులు చేపట్ట నున్నారు. మ్యాక్ క్యాజిల్ అపార్ట్‌మెంట్స్ నుంచి జన చైతన్య కాలనీ ఫేజ్-1లోని ప్లాట్ నంబర్ 51, రోడ్ నంబర్ 4 వరకు 300 మిల్లీమీటర్ల వ్యాసంతో నూతన మురుగునీటి పైప్‌లైన్ నిర్మించనున్నారు. ఈ పైప్‌లైన్ నిర్మాణ పనులు పూర్తయితే ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు చర్యలు చేపట్టారు.

## బుద్వేల్‌లో ఇంకుడు గుంత ప్రారంభం
### భూగర్భ జలాల పరిరక్షణకు చర్యలు -- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, అక్టోంబర్ 05 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బుద్వేల్ జెడ్‌పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన వర్షపు నీటి సంరక్షణ ఇంకుడు గుంతను ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ లాంఛనంగా ప్రారంభించారు. జల సంరక్షణలో భాగంగా హైదరాబాద్ మహానగర నీటి సరఫరా, మురుగునీటి పారుదల మండలి ఆధ్వర్యంలో ఈ ఇంకుడు గుంతను నిర్మించారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకించడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించడమే దీని ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో నీటి సరఫరా, మురుగునీటి పారుదల మండలి అధికారులు, స్థానిక నాయకులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. వర్షపు నీటిని వృథా చేయకుండా సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించవచ్చని పేర్కొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక

సికింద్రాబాద్, అక్టోబర్ 05 (వార్త వేదిక సూర్య)



మోండా మార్కెట్ ప్రాంతంలో కొనసాగుతున్న ప్యాచ్‌వర్క్ పనులతో పాటు స్టార్మ్ వాటర్ క్యాచ్‌పిట్ నిర్మాణ పనులను సోమవారం మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా వర్షాకాలంలో రోడ్లపై నీరు నిలిచిపోకుండా, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా పనిచేసేలా క్యాచ్‌పిట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రోడ్లపై ఏర్పడిన గుంతలు, దెబ్బతిన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన చోట్ల ప్యాచ్‌వర్క్ చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితూగుప్త, గణేష్, నర్సింగ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రోడ్డుపై డ్రైనేజీ మురుగు.. పట్టించుకోని అధికారులు!



### - గణేష్ నగర్--భావన ఋషి కాలనీ మార్గంలో దుర్భర పరిస్థితులు

రాజేంద్రనగర్, అక్టోంబర్ 05 ( వార్త వేదిక సూర్య ) :

గణేష్ నగర్ నుంచి భావన ఋషి కాలనీకి వెళ్లే ప్రధాన మార్గంలో డ్రైనేజీ మురుగు నీరు రోడ్డుపైకి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై మురుగు నీరు నిలిచిపోవడంతో పాటు చెత్త, చెదారం పేరుకుపోయి పరిసరాలు అస్తవ్యస్తంగా మారాయి. ఈ మార్గంలో ప్రతిరోజూ విద్యార్థులు, ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారులు, స్థానిక ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. మురుగు నీటిని తప్పించుకునే క్రమంలో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. దుర్వాసనతో పాటు దోమలు పెరిగి ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యలు కళ్లముందు కనిపిస్తున్నా అధికారులు స్పందించకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జీహెచ్ఎంసీ, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి, మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, రోడ్డుపై పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇకనైనా అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేని రహదారిని అందించాలని కోరుతున్నారు.

## ఏసీబీ వలలో రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్ఓ స్వర్ణకుమారి



### రూ. లక్ష లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన అధికారిణి

రాజేంద్రనగర్ , అక్టోంబర్ 05 ( వార్త వేదిక సూర్య ) :

నూతన ఆసుపత్రి ప్రారంభానికి అనుమతి మంజూరు చేసేందుకు గాను బాధితుడి వద్ద నుంచి రూ. లక్ష లంచం డిమాండ్ చేసిన రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి (డీఎంహెచ్ఓ) డాక్టర్ స్వర్ణకుమారిని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు సోమవారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ?కేసు వివరాలు : రంగారెడ్డి జిల్లా పరిధిలో కొత్తగా ఆసుపత్రి ఏర్పాటుకు అవసరమైన అనుమతుల కోసం ఒక వ్యక్తి దరఖాస్తు చేసుకోగా, ఆ అనుమతి మంజూరుకు డీఎంహెచ్ఓ స్వర్ణకుమారి రూ. 1,00,000 లంచం డిమాండ్ చేశారు. లంచం ఇవ్వడం ఇష్టం లేని బాధితుడు ఈ విషయమై అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ?బాధితుడి ఫిర్యాదు మేరకు పక్కా ప్రణాళిక రూపొందించిన ఏసీబీ అధికారులు, శివరాంపల్లిలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో బాధితుడి నుంచి డీఎంహెచ్ఓ స్వర్ణకుమారి లంచం సొమ్ము స్వీకరిస్తుండగా దాడి చేసి పట్టుకున్నారు. ఈ లంచం వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన హెల్త్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌ను కూడా ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. కార్యాలయంలో గంటల తరబడి సోదాలు నిర్వహించిన ఏసీబీ బృందం, కీలక దస్త్రాలను స్వాధీనం చేసుకుంది. ప్రస్తుతం డీఎంహెచ్ఓ స్వర్ణకుమారి, హెల్త్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ మరియు డ్రైవర్‌ను ఏసీబీ అధికారులు ముమ్మరంగా విచారిస్తున్నారు.

## 45వ సబ్-జూనియర్ నేషనల్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ విద్యార్థిని ఎంపిక



బాలానగర్, అక్టోబర్ 05 (వార్త వేదిక సూర్య) :

బిలాయ్‌లో జరగనున్న 45వ సబ్-జూనియర్ నేషనల్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ 2026--27 పోటీలకు హైదరాబాద్ హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ కు చెందిన ఎమ్.భవిష్య ఎంపికైంది. హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ లో పనిచేస్తున్న జగదీష్ కుమార్తె ఎమ్.భవిష్య, ప్రస్తుతం శ్రీ చైతన్య పాఠశాల, వివేకానందనగర్‌లో 8వ తరగతి చదువుతోంది. భవిష్య తన బాల్ బ్యాడ్మింటన్ శిక్షణను హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ గ్రౌండ్స్‌లో కొనసాగిస్తూ, ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. భవిష్య ఎంపిక పట్ల హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ క్రీడాకారులు, క్రీడాభిమానులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ, జాతీయ స్థాయిలో మరింత ప్రతిభ కనబరచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా సెక్రటరీ సాయినాథ్, రంగారెడ్డి జిల్లా ట్రెజరర్ బాలాజీ, తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ వివి.రమణ, హెచ్ యే ఎల్ బాల్ బ్యాడ్మింటన్ కెప్టెన్ జోగారావు, అలాగే కోచ్ పి.ఎమ్.పి సారధిరావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి ప్రోత్సాహం, మార్గదర్శకత్వం, శిక్షణతో భవిష్య ఈ స్థాయికి చేరుకుందని పేర్కొన్నారు.



## చింతల్‌మెట్ వీరభద్ర స్వామి ఆలయ భూముల్లో అక్రమ నిర్మాణాలపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆగ్రహం

రాజేంద్రనగర్, అక్టోంబర్ 05 ( వార్త వేదిక సూర్య ) :



చింతల్‌మెట్‌లోని ఆస్థాన వీరభద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ సోమవారం పరిశీలించారు. ఆలయ పరిధిలో అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయన్న ఫిర్యాదుల నేపథ్యంలో రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ దేవాలయ భూములు, ఆస్తులను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఆలయ పరిధిలో జరిగిన అక్రమ నిర్మాణాలపై తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి, అక్రమ కట్టడాలను నివరించడంతో పాటు బాధ్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆలయ పవిత్రతతో పాటు దేవాదాయ శాఖకు చెందిన భూములు, ఆస్తులను పరిరక్షించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ, సంబంధిత ప్రభుత్వ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
### లివన్ వార్డ్ ఎవ్రీ డే సమీక్ష సమావేశంలో డిసి చాముండేశ్వరి, మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్.

కూకట్ పల్లి, అక్టోబర్ 05 (వార్త వేదిక సూర్య):



శేర్లింగంపల్లి నియోజక వర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ శంషిగూడ డివిజన్ పరిధిలోని శంషిగూడ వార్డు కార్యాలయంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసీ) ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన 'వన్ వార్డ్ ఎవ్రీ డే' సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై, శంషిగూడ డివిజన్ పరిధిలో ఉన్న పలు కాలనీలలో ఉన్న సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల గురించి కాలనీల రేసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి, డి.సి చాముండేశ్వరి తో సిఎంసీ పలు విభాగాల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ వన్ వార్డ్ ఎవ్రీ డే కార్యక్రమంలో భాగంగా కాలనీల రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో సిఎంసీ అధికారులతో ముఖాముఖి సమావేశం నిర్వహించుకోవడం జరిగినదని అన్నారు. కాలనీల సమస్యలను ప్రథమ ప్రాధాన్యత గా తీసుకొని అభివృద్ధి పనులలో అలసత్వం ప్రదర్శించకుండా త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చూడలని తెలియచేసారు. పరిసల పరిశుభ్రతే లక్ష్యంగా పనిచేస్తూ కాలనీలలో రోడ్లమీద గానీ, నాలాల్లో గానీ చెత్త వేయకుండా సిఎంసీ అధికారులు, కాలనీ అసోసియేషన్ వారు ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో సిఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, టౌన్ ప్లానింగ్ విభాగం, జలమండలి విభాగం, నాయకులు, కార్యకర్తలు, కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ పోస్టులు విడుదల.
### కూకట్‌పల్లి నియోజకవర్గ ఎస్సీ డిపార్ట్‌మెంట్ ప్రెసిడెంట్‌గా మట్టే ప్రసన్న కుమార్ నియామకం.

కూకట్‌పల్లి, అక్టోబర్ 05 (వార్త వేదిక సూర్య):



మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన నూతన పోస్టులు విడుదలైన సందర్భంగా, కూకట్‌పల్లి నియోజకవర్గ ఎస్సీ డిపార్ట్‌మెంట్ ప్రెసిడెంట్‌గా మట్టే ప్రసన్న కుమార్ సోమవారం కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం హేమదుర్గా భవన్‌లో నియామక పత్రాన్ని స్వీకరించారు.

ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ నూతనంగా నియమితులైన మట్టే ప్రసన్న కుమార్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ఎస్సీ వర్గాల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేస్తూ పార్టీకి మరింత సేవలందించాలని బండి రమేష్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ డిపార్ట్‌మెంట్ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 138
మంగళవారం
06 అక్టోబర్ 2026



## ఇండియా కూటమి నాయకుల మీడియా సమావేశం

**- ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి**

**- ఇండియా కూటమి నాయకులు**

సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య అక్టోబర్ 5:



సంగారెడ్డి పట్టణంలో డీసీసీ అధ్యక్షుడు పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన ఇండియా కూటమి నాయకులు, సభ్యుల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియపై తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకం నిలబెట్టేందుకు ఎన్నికల కమిషన్ పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, నారాయణఖేడ్ ఆత్మ కమిటీ చైర్మన్ వినోద్ పాటిల్, టీజేఎస్ తుల్జా రెడ్డి, సంతోష్, కిరణ్ గౌడ్ నారాయణఖేడ్ ప్రతినిధులు, ఇండియా కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులపై వేగంగా స్పందించాలి

**- జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్**

**జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి - ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడిన ఎస్పీ**

సూర్యాపేట బ్యూరో అక్టోబర్ 05:( వార్త వేదిక సూర్య)



సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం పోలీస్ గ్రీవెన్స్ డే (ప్రజావాణి) కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు ఇచ్చిన వినతి పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలు ఇచ్చే ఫిర్యాదులపై పోలీసులు తక్షణమే స్పందించాలని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు భరోసా కల్పించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు అవసరమైన సేవలు, తక్షణ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని, ప్రజా రక్షణ కోసం పోలీస్ సిబ్బంది అనుక్షణం విధులు నిర్వర్తిస్తున్నారని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు గొడవలు, తగాదాలకు దూరంగా ఉండాలని, సమస్యలు వచ్చినప్పుడు దాడులకు పాల్పడకుండా ఇరు వర్గాల పెద్దల సమక్షంలో సామరస్యపూర్వకంగా, చట్ట పరిధిలోనే సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఎస్పీ తెలిపారు.

## ప్రజావాణికి ఒక్క ఫిర్యాదు

సూర్యాపేట బ్యూరో, అక్టోబర్ 05:(వార్త వేదిక సూర్య)



సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో సుష్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన 14 మంది అధికారులు హాజరయ్యారు.ప్రజల సమస్యలు, ఫిర్యాదులను స్వీకరించేందుకు నిర్వహించిన ప్రజావాణికి ఒక ఫిర్యాదు మాత్రమే అందినట్లు ఎంపీడీవో సుష్మ తెలిపారు. అందిన ఫిర్యాదును సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ఫిర్యాదారులు తదితరులు పాల్గొన్నారు,

## పాత నోట్‌బుక్స్‌తో కొత్త నోట్‌బుక్స్

**యూత్ ఫర్ సేవా సహకారంతో నాగార్జున కళాశాలలో రీసైక్లింగ్ కార్యక్రమం**

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 5 (వార్తా వేదిక సూర్య )

పర్యావరణ పరిరక్షణలో భాగంగా నాగార్జున డిగ్రీ, పీజీ కళాశాల ఫిజిక్స్ విభాగం, 'యూత్ ఫర్ సేవా' స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో రీసైక్లింగ్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాలలో ఉపయోగంలో లేని పాత రికార్డులు, నోట్‌బుక్స్‌ను సేకరించి 'యూత్ ఫర్ సేవా' సహకారంతో రీసైక్లింగ్ చేయించారు. రీసైక్లింగ్ చేసిన కాగితంతో తయారు చేసిన నూతన నోట్‌బుక్స్‌లో తొలి పుస్తకాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపయోగించిన నోట్‌బుక్స్‌ను రీసైక్లింగ్ చేసి తిరిగి కొత్త నోట్‌బుక్స్ తయారు చేయడం ద్వారా కాగితం వినియోగాన్ని తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడవచ్చన్నారు. ఇలాంటి రీసైక్లింగ్ కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగించేందుకు కళాశాల తరపున పూర్తి సహకారం అందిస్తామని ఉపేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ విభాగం హెచ్‌ఓడీ శ్రీనివాస్ రెడ్డి, 'యూత్ ఫర్ సేవా' నల్గొండ జిల్లా ఇన్‌చార్జ్ నాగేందర్‌తో పాటు వివిధ విభాగాల అధ్యాపకులు, లెక్చరర్లు పాల్గొన్నారు.

# "క్యాష్ లెస్ హెల్త్ కార్డుల కోసం సీఎం రేవంత్ కు పోస్టుకార్డులు రాసిన జర్నలిస్టులు"

**టీయుడబ్ల్యుజె హెచ్ 143 ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం**

సూర్యాపేట బ్యూరో అక్టోబర్ 05:(వార్త వేదిక సూర్య)



తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడంలో ప్రధాన భూమిక పోషిస్తున్న జర్నలిస్టులు నేడు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని టీయుడబ్ల్యుజె హెచ్- 143 జిల్లా అధ్యక్షులు వజ్జె వీరయ్యయాదవ్ అన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన జర్నలిస్టుల హెల్త్ కార్డులను ప్రస్తుత ప్రభుత్వం వచ్చి మూడేళ్ళు గడుస్తున్నా హెల్త్ కార్డులను కొనసాగించే పరిస్థితి లేక పోవడంతో అనారోగ్యానికి గురైన జర్నలిస్టులు ఆర్థికంగా దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హెల్త్ కార్డులను పునరుద్దరించి క్యాష్ లెస్ హెల్త్ కార్డులు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టీయుడబ్ల్యుజె హెచ్ 143 ఆధ్వర్యంలో సోమవారం స్థానిక వాణిజ్యభవన్ సెంటర్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్టుకార్డులు వేసే ఉద్యమాన్ని చేపట్టి మాట్లాడారు. తక్షణమే పాలక ప్రభుత్వం జర్నలిస్టుల క్యాష్ లెస్ హెల్త్ కార్డులను పునరుద్దరించి నూతనంగా జర్నలిస్టులుగా వచ్చిన వారందరికి హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకురాష్ట్ర వ్యాప్తంగా టీయూడబ్ల్యుజె హెచ్ 143 నాయకులు అల్లం నారాయణ ఆధ్వర్యంలో ఈ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళు తామన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రభుత్వాలను నిలబెట్టడంలో ప్రధాన భూమిక పోషించే జర్నలిస్టుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అవసరమైన జర్నలిస్టుల హెల్త్ కార్డుల విషయంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ప్రభుత్వం స్పదించి క్యాష్ లెస్ హెల్త్ కార్డులను పునరుద్దరించేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో భవిష్యత్తులో దశల వారీగా ఉద్యమాలను ఉధృతం చేసి ప్రభుత్వాలను, ప్రభుత్వ కార్యాకలాపాలను స్తంబింపజేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే ఉన్న అక్రిడేషన్లు తగ్గించి కేబుల్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని 239 జీవో ప్రకారం చేసి అందరికి అక్రిడేషన కార్డులు ఇవ్వడంతో పాటు క్యాష్ లెస్ హెల్త్ కార్డులు అమలు చేసి ప్రభుత్వం జర్నలిస్టుల పక్షపాతిగా ఉండాలన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో మీడియా అకాడమీ ప్రతినిధులు చొరవ చూపాలని లేని పక్షంలో యూనియన్లకు అతీతంగా టీయుడబ్ల్యుజె హెచ్143 ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యుజె హెచ్ 143 ప్రతినిధులు గుండా శ్రీనివాసగుప్తా, పెద్దింటి శ్యాంసుంధర్ రెడ్డి, చల్లా చంద్రశేఖర్, పాలవరపు శ్రీనివాస్, గునగంటి సురేష్, అమరగాని నాగేందర్, రాపర్తి మహేష్, దేవరగట్ల సతీష్,పిన్నెల్లి వెంకటేష్, చౌగాని నరేందర్, గుగులోతు వీరన్న, ఉట్కూరి రవిందర్, బంధు వీరయ్య, మడూరి బ్రహ్మచారి, బచ్చు పురుషోత్తం, జహంగీర్, బొజ్జ ఎడ్వర్డ్, వల్దాస్ ప్రవీణ్, నిదుర శ్రవణ్, శరత్, యాకయ్య, రామాచారి, దుర్గం బాలు, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట మీదుగానే బుల్లెట్ రైలు అలైన్‌మెంట్ ఉండాలి

**మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు డిమాండ్**

**53వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు - బీజేపీ నేతల సంఘీభావం**

సూర్యాపేట, బ్యూరో అక్టోబర్ 05:(వార్త వేదిక సూర్య)




శంషాబాద్ నుండి చెన్నై బుల్లెట్ రైలు అలైన్‌మెంట్‌ను సూర్యాపేట స్టేషన్ మీదుగానే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బుల్లెట్ ట్రైన్ సాధన సమితి ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు విజయవంతంగా 53వ రోజుకు చేరాయి. అఖిల పక్ష మద్దతుతో జరుగుతున్న ఈ దీక్షల్లో భాగంగా సోమవారం భారతీయ జనతా పార్టీ సూర్యాపేట పట్టణ నాయకులు దీక్షా శిబిరంలో కూర్చున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు శ్రీ సంకినేని వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సంకినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం మొదట ప్రతిపాదించిన రెండు అలైన్‌మెంట్లు సూర్యాపేట స్టేషన్ మీదుగానే ఉన్నాయని, అయితే రాష్ట్ర ప్రభుత్వం తన స్వార్థ ప్రయోజనాల కోసం ఈ ప్రతిపాదనలను మార్చిందని మండిపడ్డారు.

రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు తమ రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసం, స్వలాభం కోసమే రూట్‌ను మార్చారని ధ్వజమెత్తారు. సూర్యాపేటకు ఎప్పటి నుంచో రైలు మార్గం లేదనే విషయాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఇక్కడి నుండి బుల్లెట్ రైలు మార్గాన్ని ఇవ్వాలని చూస్తే, రాష్ట్ర ప్రభుత్వం అడ్డుపడటం దుర్మార్గమన్నారు.

జిల్లాకు చెందిన మంత్రులు, ప్రజాప్రతినిధులు ఈ తీవ్రమైన విషయంపై వెంటనే స్పందించాలని, లేకపోతే వారు భవిష్యత్తులో చరిత్రహీనులుగా మిగిలిపోతారని హెచ్చరించారు.

దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని, లేనిపక్షంలో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరియు భవిష్యత్తు రాజకీయాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి, ఇక్కడి పాలకులకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.

సూర్యాపేట ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి తాము త్వరలోనే కేంద్ర రైల్వే శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్‌ను కలిసి ఈ అలైన్‌మెంట్ మార్పుపై ఫిర్యాదు చేయబోతున్నామని ఆయన వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబిద్, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల నరసింహ, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన జిల్లా కన్వీనర్ సలిగంటి వీరేందర్, పట్టణ అధ్యక్షులు బూర మల్సూర్ గౌడ్, మండల అధ్యక్షులు తాళ్లపల్లి మధు, మాధవరపు అనిల్, జిల్లా నాయకులు పోలగాని ధనుంజయ్ గౌడ్, అయితగాని జానయ్య గౌడ్, పేర్వాల లక్ష్మణరావు, గట్ల ఉమేష్, గోగుల రమేష్, ఆకారపు పరిపూర్ణ చారి, గిలకత్తుల కరుణాకర్, ఎల్గూరి రామ్మూర్తి, జోగం శ్రీనివాస్, కారింగుల ఉపేందర్, శివరాత్రి రవి, సిరిపంగి ప్రసాద్, బండపల్లి శ్రీనివాస్, చేన్నబోయిన రాజేష్, బిట్టు నాగరాజు, అప్పాజీ, ఆరూరి శివ, బొల్లం సాంబశివరావు, వలపట్ల మహేష్, ధరావత్ లక్ష్మణ్, మల్యాల రామారావు, కుంచం సురేష్, అయితగాని జనార్ధన్, కంచి లింగరాజు, బత్తుల బాబు, షేక్ సలీం పాషా, రాపోలు ఉపేందర్, శివ, జోగం సాయి, పెండ్ర కృష్ణ, ఏక స్వామి, తండ అంజయ్య, విజయ భాస్కర్, మహిళా నాయకురాలు గుండు కల్పన, వీరవెల్లి ఉమా, శోభ మరియు అఖిలపక్ష నాయకులు, బుల్లెట్ ట్రైన్ సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం నాదే



**మరోసారి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి.. పాలకూరి అశోక్**

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 5 (వార్తా వేదిక సూర్య )

ఖమ్మం--వరంగల్--నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరోసారి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు పాలకూరి అశోక్ ప్రకటించారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రధాన పార్టీలకు గట్టి పోటీ ఇచ్చానని, ఈసారి ఎన్నికల్లో విజయం తనదేనని ధీమా వ్యక్తం చేశారు. సోమవారం నల్లగొండలోని ఎస్‌పీఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు 30 వేల మొదటి ప్రాధాన్యత ఓట్లు, 90 వేల రెండో ప్రాధాన్యత ఓట్లు లభించాయని అశోక్ సార్ తెలిపారు. తన పోటీ కారణంగానే బీఆర్‌ఎస్‌కు నష్టం జరిగిందని అశోక్ సార్ పేర్కొన్నారు. ఈసారి కూడా ప్రధాన పార్టీలకు గట్టి పోటీ ఇస్తానన్నారు.

**బీసీలకు ప్రాతినిధ్యం కల్పించాలి**

కాంగ్రెస్ పార్టీ బీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంలో విఫలమైందని అశోక్ విమర్శించారు. బీఆర్ఎస్ కూడా అగ్రవర్ణాలకే ప్రాధాన్యం ఇచ్చే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. "ఓట్లు మావి.. సీట్లు మీవా?" అని ప్రశ్నించారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరగాలని డిమాండ్ చేశారు.

**నిరుద్యోగుల సమస్యలపై పోరాటం**

గత 15 ఏళ్లుగా నిరుద్యోగుల సమస్యలపై పోరాడుతున్నానని అశోక్ తెలిపారు. తనపై బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో 18 కేసులు నమోదయ్యాయని, అయినా నిరుద్యోగుల పక్షాన పోరాటం కొనసాగించానన్నారు. మూడు సార్లు ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టానని, ఆన్‌లైన్ ద్వారా లక్షలాది మందికి తక్కువ ఫీజుతో, ఉచితంగా పాఠాలు బోధించానని చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే హామీ మేరకు ఉద్యోగాలు కల్పించలేదని ఆయన విమర్శించారు. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేసిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. పవర్ సెక్టార్‌లో 5,300 ఉద్యోగాలకు ఆర్థిక శాఖ ఆమోదం లభించినా నోటిఫికేషన్ ఇవ్వలేదని ఆరోపించారు. 25 వేల ఉద్యోగాలతో మెగా డీఎస్సీని ప్రకటించినప్పటికీ అమలుకు నోచుకోలేదన్నారు.

**స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించాలి**

తెలంగాణ యువతకు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు కల్పించడమే తన ప్రధాన ఎన్నికల నినాదమని అశోక్ తెలిపారు. హైదరాబాద్‌లో స్థానికులకు ఉద్యోగావకాశాలు పెంచాలని డిమాండ్ చేశారు. నాన్‌లోకల్ అంశంపై ఉద్యమం చేపట్టనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు శిక్షణతోపాటు ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరారు. ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేయాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు పెంచాలని అన్నారు.

**సామాజిక తెలంగాణ కోసం పోరాటం**

భౌగోళిక తెలంగాణ ఏర్పడినా సామాజిక తెలంగాణ సాధించాల్సి ఉందని అశోక్ పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల్లో రాజకీయ చైతన్యం పెరగాలని, బీసీలంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. బడ్జెట్‌లో విద్యకు 18 శాతం నిధులు కేటాయించాలని, విద్య, వైద్యాన్ని పూర్తిగా ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కె.వి.గౌడ్, ప్రణీత్, నవీన్‌రెడ్డి, కిరణ్, రవి, కొండల్, మహేష్, సురేష్, సంధ్య, ఇందు తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ



## పోలీస్ విధుల్లో పారదర్శకతకు ప్రాధాన్యం

**ఎస్పీ శరత్ చంద్ర పవార్**

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 5 (వార్తా వేదిక సూర్య )

పోలీస్ విధుల్లో పారదర్శకత, క్రమశిక్షణ, నిష్పక్షపాతానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని మరింత బలోపేతం చేసేలా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. సోమవారం పోలీస్ అధికారులు, ఎస్‌హెచ్‌ఓలు, ఇతర అధికారులు, సిబ్బందితో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాలో శాంతిభద్రతలు, నేర నియంత్రణ, రాత్రి గస్తీ, వాహనాల తనిఖీలు, చెక్‌పోస్టులు, ఎన్‌ఫోర్స్‌మెంట్, ర్యాలీలు, ప్రజా భద్రత, విలేజ్ పోలీసింగ్, సిబ్బంది సంక్షేమంపై ఎస్పీ సమీక్షించారు. పోలీస్ విధుల్లో రాజకీయ, వ్యక్తిగత లేదా ఇతర ప్రభావాలకు తావులేకుండా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి ఒక్కరికీ చట్టప్రకారం సమానంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ శాఖలో అవినీతికి తావు ఉండకూడదని ఎస్పీ స్పష్టం చేశారు. ముఖ్యంగా వాహనాల తనిఖీలు, చెక్‌పోస్టులు, రాత్రి పెట్రోలింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, కేసుల దర్యాప్తు వంటి విధుల్లో సిబ్బంది డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలు లేదా సమాచారం వస్తే తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. జిల్లాలో పగలు, రాత్రి నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ అక్రమ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచాలని ఆదేశించారు. రాత్రి విధుల్లో ఉన్న సిబ్బంది అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, కార్యకలాపాలను గుర్తించి అవసరమైన చోట వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల నుంచి విలేజ్ పోలీస్ ఆఫీసర్ల ద్వారా ముందస్తు సమాచారాన్ని సేకరించాలని ఎస్పీ ఆదేశించారు. నేరాలు, అక్రమ కార్యకలాపాలు, అసాంఘిక శక్తుల కదలికలు, శాంతిభద్రతలకు సంబంధించిన సమస్యలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఎస్‌హెచ్‌ఓలు తమ పరిధిలోని గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ విలేజ్ పోలీస్ ఆఫీసర్లతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. విధి నిర్వహణలో పోలీస్ శాఖ క్రమశిక్షణ, ప్రవర్తనా నియమాలు, యూనిఫామ్, డ్రెస్ కోడ్‌ను తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం, అలసత్వం, క్రమశిక్షణా రాహిత్యాన్ని ఉపేక్షించబోమని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే, బాధ్యతాయుతమైన, పారదర్శకమైన పోలీసింగ్ అందించడమే లక్ష్యంగా పనిచేయాలని శరత్ చంద్ర పవార్ సూచించారు. పోలీస్ శాఖ ప్రతిష్ట, ప్రజల విశ్వాసం ప్రతి అధికారి, సిబ్బంది పనితీరుపైనే ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాలోని పోలీస్ అధికారులు, ఎస్‌హెచ్‌ఓలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులపై సత్వర చర్యలు తీసుకోవాలి

**అధికారులకు ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశం**

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 5 (వార్తా వేదిక సూర్య )



ప్రజా ఫిర్యాదులపై సత్వర స్పందనతో పాటు బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డేలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ సుమారు 53 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధి నుంచి వచ్చిన బాధితులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను సవివరంగా తెలుసుకున్నారు. భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక లావాదేవీలు, మోసాలు, ఆస్తి సంబంధిత వివాదాలు తదితర అంశాలపై బాధితులు ఫిర్యాదులు సమర్పించారు. ప్రతి ఫిర్యాదును పరిశీలించిన ఎస్పీ.. సంబంధిత పోలీసు అధికారులు, సిబ్బందితో మాట్లాడి సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు.

ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను నిర్ధారించిన అనంతరం చట్టపరమైన నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకుండా, కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీసు శాఖపై నమ్మకంతో వస్తున్నందున, వారి ఫిర్యాదులను గౌరవంగా స్వీకరించి నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఎస్పీ సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండటం, వారి సమస్యలను పరిష్కరించడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా జిల్లా ఎస్పీని కలిసి తమ సమస్యలను వివరించే అవకాశం కల్పిస్తున్నామని శరత్ చంద్ర పవార్ తెలిపారు. ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతతో పరిశీలించి, చట్ట పరిధిలో సత్వర పరిష్కారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలి

**ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి నాయకులు కంచుకట్ల సుభాష్**

గట్టుప్పల్.అక్టోబర్ 5.వార్త వేదిక సూర్య:



గట్టుప్పల్ మండల పరిధిలోని నామాపురం గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రజావాణిలో ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి నాయకులు కంచుకట్ల సుభాష్ సోమవారం ఎంపీడీవో వి. హిమబిందుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేల మంది జనాభా ఉన్న నమాపురం గ్రామానికి సమీపంలో గిరిజన తండా కూడా ఉందని, ఆరోగ్య సమస్యలు వస్తే ప్రైవేటు ఆసుపత్రులు, పట్టణాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. వ్యాక్సిన్ల కోసం అంతంపేట, మర్రిగూడెం వెళ్లాల్సి రావడంతో రవాణా సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో సబ్ సెంటర్ ఏర్పాటు చేస్తే వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో వి. హిమబిందు, తహసీల్దార్ కె.రాములు,ఎంఈఓ అమృత దేవి వివిధ గ్రామాల సర్పంచ్ లు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్



## వార్త వేదిక సూర్య కు స్పందన..

### మిషన్ భగీరథ పైపులైన్‌కు మరమ్మతులు..

### అధికారుల చర్యలతో లీకేజీకి చెక్.. గ్రామస్తుల హర్షం..

**మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 5 (వార్తా వేదిక సూర్య):**


వార్త వేదిక సూర్య
04 Oct 2026 - Page 6
https://epaper.vaarthavedikasurya.com/clip/27799
మిషన్ భగీరథ నీటి వృథా.. అధికారుల నిర్లక్ష్యమేనా?
నవాబుపేట మండలం యన్మన్‌గండ్ల ప్రధాన రహదారి పక్కన నెలలుగా లీకేజీ

మిషన్ భగీరథ నీరు వృథాగా పోతున్న విషయంపై ఆదివారం వార్తా వేదిక సూర్యలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. నవాబుపేట మండలంలోని యన్మన్ గండ్ల ప్రధాన రహదారి వద్ద మిషన్ భగీరథ పైపులైన్‌లో ఏర్పడిన లీకేజీని గుర్తించి మరమ్మతులు చేపట్టారు.

పైపులైన్ నుంచి నీరు బయటకు వచ్చి రహదారి పక్కన నిల్వ ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సంబంధిత అధికారులు సిబ్బందిని అక్కడికి పంపించి లీకేజీని సరిచేయడంతో నీటి వృథాకు అడ్డుకట్ట పడింది.

సమస్యను గుర్తించి వెంటనే చర్యలు తీసుకున్న అధికారులను స్థానికులు అభినందించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో అధికారులు స్పందించి పరిష్కారం చూపడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## మూగజీవాల ఆరోగ్యానికి ప్రత్యేక చర్యలు..

### పశువుల శాంపిల్స్ సేకరణ, సురక్షిత రవాణా వాహనం ప్రారంభం...

### వేగవంతమైన పరీక్షలతో సకాలంలో వ్యాధి నిర్ధారణ: కలెక్టర్ ఖుష్బూ గుప్తా..

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 5 (వార్తా వేదిక సూర్య):**



గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న పాడి రైతులకు అండగా నిలుస్తూ పశువుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పశువులకు సోకే వ్యాధులను సకాలంలో గుర్తించి, వెంటనే చికిత్స అందించేందుకు మరో ముందడుగు పడింది.

జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువుల రక్తం, మూత్రం తదితర నమూనాలను సేకరించి ప్రయోగశాలలకు సురక్షితంగా తరలించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన వాహనాన్ని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా యెన్నం మాట్లాడుతూ గ్రామాల్లో పశువులకు అకస్మాత్తుగా వ్యాధులు సోకినప్పుడు వాటిని నిర్ధారించడంలో జాప్యం జరిగితే రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉంటుందన్నారు. ఇకపై ప్రత్యేక వాహనం ద్వారా క్షేత్రస్థాయిలోనే శాంపిల్స్ సేకరించి, వాటిని నాణ్యత దెబ్బతినకుండా ల్యాబ్‌కు తరలించే అవకాశం కలుగుతుందని తెలిపారు.

శాంపిల్స్‌ను వేగంగా పరీక్షించి వ్యాధిని నిర్ధారించడం ద్వారా పశువులకు సరైన సమయంలో చికిత్స అందించడంతో పాటు వ్యాధులు ఇతర ప్రాంతాలకు వ్యాప్తి చెందకుండా నియంత్రించవచ్చన్నారు. రైతులు పశుసంవర్ధక శాఖ అందిస్తున్న ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**సకాలంలో వ్యాధి నిర్ధారణే లక్ష్యం...**

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ పశువుల నుంచి సేకరించిన నమూనాలను ప్రయోగశాలలో త్వరితగతిన పరీక్షించేలా సమన్వయ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షల ఫలితాలను సంబంధిత పశువైద్యులకు వెంటనే చేరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

దీంతో వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్యం అందించడంతో పాటు అంటువ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. పాడి రైతులు ఈ సౌకర్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కోరారు.

కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ సిజే బెనహర్, జిల్లా గొర్రెల కాపరులు సహకార సంఘం అధ్యక్షుడు శాంతన్న యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయ కులు సిరాజ్ ఖాద్రీ, మైత్రి యాదయ్య, ఫయాజ్, పశుసంవర్ధక శాఖ అధికారులు, పశువైద్యులు, ల్యాబ్ నిపుణులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సినిమా షూటింగ్ పూజా కార్యక్రమానికి మాజీ మంత్రి లక్ష్మారెడ్డి...

### 'పోతిరెడ్డిపల్లి' చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి

**మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 5 (వార్తా వేదిక సూర్య):**



ఎల్బి నగర్ లోని రామానాయుడు స్టూడియోలో సోమవారం నిర్వహించిన 'పోతిరెడ్డిపల్లి' సినిమా షూటింగ్ ప్రారంభ పూజా కార్యక్రమానికి మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిత్ర బృందాన్ని అభినందించి, సినిమా విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

**ఇమ్మడి ఆనంద్ సంస్మరణ సభకు లక్ష్మారెడ్డి హాజరు...**

అనంతరం జడ్చర్ల పట్టణంలోని బీఆర్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఇటీవల మృతి చెందిన సీనియర్ నాయకుడు ఇమ్మడి ఆనంద్ సంస్మరణ సభ, దశదినకర్మ కార్యక్రమానికి మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఇమ్మడి ఆనంద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆనంద్‌తో తనకున్న సన్నిహిత అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి పార్టీకి, వ్యక్తిగతంగా తనకు తీరని లోటని పేర్కొంటూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్లు అందించాలి

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 05 ( వార్త వేదిక సూర్య ) :**



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ లో గల మహాత్మా గాంధీ విగ్రహం ముందు సోమవారం ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డు ద్వారా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు,జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్లు అందించాలని రాతపూర్వకంగా జర్నలిస్టులు పోస్టు కార్డుల ఉద్యమానికి శ్రీకారం చుట్టా రు. ఈ సందర్భంగా అబ్దుల్లా ఖాన్ చందు నాయక్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులను అందించాలని డిమాండ్ చేశారు. గతంలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఎంతో ఉపయోగపడ్డాయని ప్రస్తుతం జర్నలిస్టుల హెల్త్ కార్డులకు కార్పొరేట్ స్థాయి ఆసుపత్రులలో చిన్నాచితికా వైద్యం కూడా అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో నాల్గవ స్తంభంగా చెప్పుకునే మీడియా రంగంలో పనిచేసే జర్నలిస్టులకు కనీసం హెల్త్ కార్డు సౌకర్యం కూడా లేకపోవడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టుల సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని హెల్త్ కార్డులను ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా జారీ చేయాలని కోరుతున్నామన్నారు. అదేవిధంగా జర్నలిస్టులకు ఇండ్లు ఇళ్ల స్థలాలను కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మీడియా వృత్తినే సర్వస్వంగా భావించి ఈ వృత్తిలో కొనసాగుతున్న వారికి ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్న వృత్తినే నమ్ముకొని పనిచేస్తున్న వారికి కనీసం గూడు కూడా లేకపోవడం బాధాకరమైన అంశం కాబట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు కేటాయించిన నాలుగు ఎకరాలలో స్థలాలు కేటాయిస్తూ శాశ్వత పట్టాలు అందించాలని ఇందుకోసం ఎమ్మెల్యే కూచకుల్ల రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీకూచకుల్లా దామోదర్ రెడ్డి లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులను వెంటనే జారీ చేసి జర్నలిస్టులకు మేలు చేయాలని డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూజే హెచ్ 143 పోరాట ఫలితంగా మూడవ విడత అక్రిడేషన్ కార్డులను నాగర్ కర్నూల్ జిల్లాలో జారీ చేయడం జరిగిందని అనేక ఉద్యమాల ఫలితంగా మూడవ విడతలు కార్డులు వచ్చాయని దీనిని కార్డులు వచ్చిన రోజే ప్రత్యర్థి యూనియన్ వారు తమ వల్లే అక్రిడేషన్ వచ్చినట్లు సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. అధికారపక్షమైన యూనియన్ సభ్యులు అయి ఉండి కనీసం జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మొదటి రెండవ పూర్తి చేయాల్సి ఉండగా లోపాభూఇష్టమైన కమిటీ వ్యవహారం వల్ల జర్నలిస్టులకు తీరని ఆలస్యం జరిగిందని వారు ఆరోపించారు. జిల్లాలో జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల ఆలస్యానికి కారణం ఎవరో అందరికీ తెలుసు అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ లు శేఖరాచారి, ఏటి గడ్డ వెంకటేష్,పులిజాల బాలస్వామి, రమేష్, అహ్మదుల్లా ఖాన్, యూనియన్ రాష్ట్ర నాయకులు వంగా శ్రీనివాస్ గౌడ్, జర్నలిస్టులు మహమ్మద్ సాదిక్,శేఖర్, రామకృష్ణ, జంగిటి రాజేష్, గంధం ప్రసాద్, సయ్యద్ రబ్బాని, వెంకటస్వామి, ఇర్ఫాన్ ఖాన్, విజయేందర్ రెడ్డి, అచ్చంపేటకు చెందిన జర్నలిస్టులు ప్రకాష్, గోపి, బాలిశ్వర్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరును విద్యా హబ్‌గా తీర్చిదిద్దుతాం..

### 7.95 కోట్లతో ఎంవీఎస్ జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల పాఠశాలకు భూమిపూజ..

### ప్రభుత్వ విద్యాసంస్థల్లో కార్పొరేట్ స్థాయి వసతులు కల్పిస్తాం: ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి...

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 5 (వార్తా వేదిక సూర్య):**



ప్రభుత్వ విద్యాసంస్థల్లో కార్పొరేట్ స్థాయి మౌలిక వసతులు కల్పిస్తూ మహబూబ్‌నగర్‌ను రాష్ట్రంలోనే అగ్రగామి విద్యా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ నగరంలోని ఎంవీఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, మార్కెట్ రోడ్డులోని ప్రభుత్వ బాలికల పాఠశాల నూతన భవనాల నిర్మాణానికి రూ.7.95 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పనులకు ఆయన భూమిపూజ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు అత్యుత్తమ విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్..**

మహబూబ్‌నగర్‌లో త్వరలోనే సుమారు రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు యెన్నం వెల్లడించారు. ప్రభుత్వ గర్ల్స్ జూనియర్ కళాశాలలో కూడా అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

మైనారిటీ విద్యాసంస్థలను పునరుద్ధరించేందుకు ప్రత్యేక దృష్టి సారించామని, మహబూబ్‌నగర్‌కు రెండు మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలలు తీసుకురానున్నట్లు చెప్పారు. ఇందుకోసం సుమారు రూ.50 కోట్ల నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు.

**పాలమూరు యూనివర్సిటీకి రూ.100 కోట్లు..**

పాలమూరు యూనివర్సిటీ అభివృద్ధికి రూ.100 కోట్ల నిధులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మహబూబ్‌నగర్‌కు ట్రిపుల్ ఐటీ రావడం గర్వకారణమని, ఇందుకోసం మొత్తం రూ.600 కోట్ల నిధులు కేటాయించగా తొలి దశలో రూ.200 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ప్రస్తుతం ట్రిపుల్ ఐటీలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన సుమారు 400 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని పేర్కొన్నారు.

**సాంకేతిక విద్యకు పెద్దపీట...**

విద్యార్థులకు ప్రొఫెషనల్ కోర్సుల్లో మంచి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక కోచింగ్ అందిస్తున్నామని తెలిపారు. విద్యా వాలంటీర్ల ద్వారా విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తిస్తున్నామని, ఎన్ఎంఎంఎస్ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నామని చెప్పారు. పదో తరగతి విద్యార్థులకు యానిమేషన్ ఆధారిత పుస్తకాల ద్వారా సాంకేతిక విద్యను అందిస్తున్నామని వివరించారు.

ఏఐ యుగంలో విద్యార్థులకు టెక్నికల్, స్కిల్ ఎడ్యుకేషన్ అత్యంత అవసరమని, అందుకు అనుగుణంగా విద్యా విధానంలో మార్పులు తీసుకువస్తున్నామని అన్నారు. విద్యార్థుల విజయాలను, ఉపాధ్యాయుల సేవలను సమాజానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. మంచి విద్యతో ఉద్యోగాలు పొందడమే కాకుండా.. భవిష్యత్‌లో ఉద్యోగాలు కల్పించే స్థాయికి మహబూబ్‌నగర్ విద్యార్థులు ఎదగాలని ఆకాంక్షించారు. విద్య, పరిశ్రమలు, సంస్కృతి, నైతిక విలువల్లో మహబూబ్‌నగర్‌ను నంబర్‌వన్‌గా నిలిపేందుకు కృషి చేస్తామని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

## అక్రిడిటేషన్ కార్డుల జాప్యంపై కలెక్టర్‌కు జర్నలిస్టుల వినతి..



### దరఖాస్తు చేసుకున్న ప్రతి జర్నలిస్టుకు వెంటనే కార్డులు ఇవ్వాలి...

### డబ్ల్యూ జె ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా..

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 5 (వార్త వేదిక సూర్య )**

అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (డబ్ల్యూ జె ఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తాను కలిసి వినతిపత్రం సమర్పించారు.

అక్రిడిటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఎలాంటి జాప్యం లేకుండా కార్డులు మంజూరు చేయాలని వారు కోరారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ ఆలస్యం కారణంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాల అధికారి (డీపీఆర్ ఓ ) శ్రీనివాస్ వ్యవహారశైలిపై కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ.. అక్రిడిటేషన్ కమిటీ ప్రక్రియలో జాప్యం కారణంగా జర్నలిస్టులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అక్రిడిటేషన్ కార్డులు అందకపోవడంతో వాటికి అనుసంధానంగా లభించే హెల్త్ కార్డుల విషయంలోనూ సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. గతంలో అర్హులైన జర్నలిస్టులకు ఒకేసారి అక్రిడిటేషన్ కార్డులు అందించిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం కూడా దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులకు తక్షణమే కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ కమిటీ సభ్యుడు పసుపుల శ్రీనివాస్, టీ డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు గండీటి నరసింహులు, జిల్లా కార్యదర్శి మొలకలపల్లి గోపాల్ మహారాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు పానుగంటి సురేందర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు, ప్రజాప్రతినిధుల కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే జర్నలిస్టులకు అక్రిడిటేషన్ ఒక ముఖ్యమైన గుర్తింపు అని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం అర్హత ఉన్న వారికి కార్డుల జారీలో అనవసర జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి లింగగళ్ల నరసింహ, జిల్లా నాయకులు వేణుగోపాల్, ఆనందం, పద్మనాభరావు, రమాదేవి, సీనియర్ జర్నలిస్టులు ఎం.వి. రమణ, జగదీష్, రవీందర్ గౌడ్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకం ప్రారంభం

### చిన్నచింతకుంటలో కార్యక్రమాన్ని ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్..

**మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 5 (వార్త వేదిక సూర్య ):**



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉదయం పౌష్టికాహారం అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అల్పాహార పథకం దేవరకద్ర నియోజకవర్గంలో ప్రారంభమైంది. చిన్నచింతకుంట మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 29 లక్షల మంది విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఉదయం అల్పాహారం తీసుకోవడం వల్ల విద్యార్థుల్లో ఆకలి, నీరసం తగ్గడంతో పాటు తరగతుల్లో ఏకాగ్రత పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే స్వర్ణ సుధాకర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## మురళి కృష్ణ కి సన్మానం చేసిన ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు

**నాంపల్లి అక్టోబర్ 5(వార్త వేదిక సూర్య)**

నల్గొండ జిల్లా నాంపల్లి మండలం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు సన్మానం సన్మానం చేశారు. మురళీకృష్ణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం నా బాధ్యత మరింత పెరిగిందని, విద్యార్థుల కోసం ఇంకా బలమైన ఉద్యమాలు నిర్వహిస్తానని, మండలం విద్యార్థులు, జిల్లా విద్యార్థుల సహకారం ప్రోత్సాహంతో బలమైన ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి అన్నేపాక అనిల్, ఏఐవైఎఫ్ మం డల కార్యదర్శి వెంకటాచారి,మండలం నాయకులు ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి : ఎంపీడీవో కు ఏఐవైఎఫ్ వినతి పత్రం

**నాంపల్లి, అక్టోబర్ 05 (వార్త వేదిక సూర్య):**

నలగొండ జిల్లా నాంపల్లి మండలంలోని పలు ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మండలంలో అప్రకటిత విద్యుత్ కోతలు విధించకుండా రైతులకు, గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో ఖాళీగా ఉన్న డాక్టర్లు, స్టాఫ్ నర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేసి పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు.

అలాగే బంగారుగడ్డ నుండి కొండమల్లేపల్లి వరకు వెళ్లే రహదారి డాంబర్ పనులను వేగవంతం చేయాలని, లక్ష్మాపురం ప్రాజెక్టు పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. మండలంలోని 32 గ్రామ పంచాయతీలలో మిషన్ భగీరథ కృష్ణానీటి పైప్‌లైన్ల సమస్యను పరిష్కరించి తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని ఎంపీడీఓ గారికి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ మండల కార్యదర్శి కామ్రేడ్ చిన్నోజు వెంకటాచారి, సిపిఐ ముఖ్య నాయకులు కామ్రేడ్ గిరి స్వామి, పల్లెటూరు దశరథ, గుడ్డేటి రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్టుల జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు గా గరిడేపల్లి రాము నియామకం

**సూర్యాపేట, బ్యూరో అక్టోబర్ 05:( వార్త వేదిక సూర్య )**

తెలంగాణ జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ (టీజేజేఏసీ)లో సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులుగా గరిడేపల్లి రాము ని నియమిస్తూ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్ ఈ నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బుంగ చాందిని తెలిపారు. నూతనంగా నియమితులైన జిల్లా ఉపాధ్యక్షులుగా తమ హోదాలో తక్షణమే అధికారిక బాధ్యతలు చేపట్టాలని ఆమె కోరారు. జేఏసీ నియమ నిబంధనలను పాటిస్తూ, క్రమశిక్షణతో పనిచేయడంతో పాటు సంస్థ చేపట్టే తదుపరి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన గరిడేపల్లి రాము కి ఈ సందర్భంగా జేఏసీ నాయకులు, సభ్యులు పలువురు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం..

### ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డి.జానకి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 5 (వార్తా వేదిక సూర్య):**

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపడమే పోలీస్ శాఖ లక్ష్యమని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ అన్నారు.

సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎస్పీ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడిన ఎస్పీ వారి సమస్యలను ఓపికగా విని, సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రతి ఫిర్యాదుపై సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి, చట్టపరిధిలో విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా తీసుకోవాలని, నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించి నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా పోలీస్ అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పోలీస్ సంబంధిత సమస్య ఎదురైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని ఎస్పీ డి.జానకి సూచించారు.

## డుగ్ డుగ్ బైక్‌లపై ట్రాఫిక్ పోలీసుల ఉక్కుపాదం

### మాడిఫైడ్ సైలెన్సర్లతో శబ్ద కాలుష్యానికి చెక్..

### సుమారు 30 డుగ్ డుగ్ బుల్లెట్లను సీజ్ చేసిన ట్రాఫిక్ పోలీసులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 5 (వార్త వేదిక సూర్య ):**

నగరంలో మాడిఫైడ్ సైలెన్సర్లతో అధిక శబ్దాలు చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న బుల్లెట్ బైక్‌లపై మహబూబ్‌నగర్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా ఎస్పీ డి.జానకి, ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అధిక శబ్దం వచ్చేలా మార్పులు చేసిన సుమారు 30 డుగ్ డుగ్ బుల్లెట్ బైక్‌లను గుర్తించి సీజ్ చేశారు. వాహనాల నుంచి మాడిఫై చేసిన సైలెన్సర్లను తొలగించి, నిబంధనలకు అనుగుణంగా ఉండే సైలెన్సర్లను అమర్చేలా పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కొందరు వాహనదారులు కంపెనీకి చెందిన ఒరిజినల్ సైలెన్సర్లను తొలగించి అధిక శబ్దం వచ్చే మాడిఫైడ్ సైలెన్సర్లను అమర్చుకుని రోడ్లపై తిరుగుతున్నారని తెలిపారు. ఇలాంటి శబ్దాలతో సాధారణ ప్రజలతో పాటు వృద్ధులు, చిన్నారులు, విద్యార్థులు, రోగులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. సీజ్ చేసిన వాహనాలను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు తరలించి, మెకానిక్‌ల సహాయంతో అనధికారికంగా అమర్చిన సైలెన్సర్లను తొలగించినట్లు తెలిపారు. వాహనదారులకు శబ్ద కాలుష్యంతో కలిగే దుష్పరిణామాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. మాడిఫైడ్ సైలెన్సర్లు, అనధికారిక వాహన మార్పులు, ఇతర ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక తనిఖీలు ఇకముందు కూడా కొనసాగుతాయని ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. వాహనదారులు నిబంధనలు పాటిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా వాహనాలను మార్పులు చేయవద్దని సూచించారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 137
సోమవారం
05 అక్టోబర్ 2026



# నాకు ఎవరూ ఏ గిఫ్ట్ ఇవ్వలేదు

ఐటీ సోదాల నేపథ్యంలో తన పేరును ప్రస్తావించడంపై హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ స్పందించారు. ఆ సోదాలతో తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. వాస్తవాలు తెలుసుకుని మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె అన్నారు. ఈ మేరకు ఇన్?స్టాగ్రామ్?లో సుదీర్ఘమైన స్టేట్?మెంట్ రిలీజ్ చేశారు. ఇటీవల జరిగిన ఐటీ సోదాలతో తనకు ఎలాంటి సంబంధం లేదని రకుల్? ప్రీత్ సింగ్ తెలిపారు. 'నాది ఆర్మీ నేపథ్యం ఉన్న కుటుంబం. నేను ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చాను. బాధ్యతాయుత పౌరురాలిగా 20 ఏళ్ల వయసు నుంచే టాక్స్ కడుతున్నాను. వ్యక్తిగతంగా గానీ, ఏ ఇతర నిర్మాణ సంస్థ తరఫున గాని నేను ఎలాంటి అక్రమ విదేశీ లావాదేవీల్లో పాలుపంచుకోలేదు. దేశ విదేశాల్లో ఎవరి పేరు మీద నాకు బినామీ ఆస్తులు లేవు. నాకు ఎవరూ ఎలాంటి ఆస్తులను గిఫ్ట్?గా ఇవ్వలేదు. అలాంటి కాస్ట్?లీ గిఫ్ట్?లను ఎవరైనా ఇచ్చినా సరే తీసుకోకూడదన్నది నా నియమం' అని రకుల్ ప్రీత్?సింగ్ తనపై వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. కాగా, గతనెల 29న ముంబయిలో ఆమె మామ, నిర్మాత వాసు భగ్నానీ, పనోరమా స్టూడియోస్‌కు సంబంధించిన పలు ప్రాంతాల్లో ఐటీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అయితే ఆ సోదాలను తనకు లింక్? చేస్తుండడంపై ఆమె తాజాగా స్పందించడం ప్రస్తుతం హాట్ టాపిక్?గా మారింది.తెలుగుతో పాటు పలు భాషల్లో వరుస సినిమాలు చేసిన రకుల్ ప్రీత్ సింగ్, నిర్మాత జాకీ భగ్నానీని 2024లో వివాహం చేసుకున్నారు. జాకీ భగ్నానీ ప్రముఖ నిర్మాత వాసు భగ్నానీ కుమారుడు. ఇక వాసు భగ్నానీ బాలీవుడ్‌లో ప్రముఖ నిర్మాతగా గుర్తింపు పొందారు. ఆయన కుటుంబానికి చెందిన పూజా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ ద్వారా ఎన్నో సినిమాలు నిర్మించారు. 'హీరో నంబర్ 1', 'బీవీ నంబర్ 1', 'బడే మియా ఛోటే మియా', 'రెహ్నా హై తేరే దిల్ మే' వంటి చిత్రాల నిర్మాణంలో ఆయన భాగస్వామిగా ఉన్నారు. పనోరమా స్టూడియోస్? సంస్థ హిందీ చిత్ర పరిశ్రమలో నిర్మాణం, పంపిణీ రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. అజయ్ దేవగణ్ నటించిన 'దృశ్యం' చిత్రాలతో పాటు 'రైడ్', 'మిషన్ రాణిగంజ్' వంటి సినిమాలతో ఆ సంస్థకు సంబంధం ఉంది. ఇటీవల అధికారులు సంస్థకు సంబంధించిన ఆర్థిక పత్రాలు, ప్రాజెక్టులకు వచ్చిన నిధులు, ఖర్చులు, విదేశీ లావాదేవీల వివరాలను పరిశీలించినట్లు సమాచారం. అయితే ఏయే లావాదేవీలపై అనుమానాలు ఉన్నాయనే విషయాన్ని మాత్రం అధికారులు ఇప్పటివరకు అధికారికంగా వెల్లడించలేదు.



# అక్టోబర్ 9న హనుమాన్ అంశ్ తెలుగు ట్రైలర్




చిన్న సినిమాగా వచ్చి బాక్సాఫీస్ వద్ద హిస్టరీ క్రియేట్ చేసిన చిత్రం ' హనుమాన్ అంశ్ '. కేవలం రూ. 2కోట్లతో తీసిన హనుమాన్ అంశ్ హిందీలో రూ. 400 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించి సంచలనం సృష్టించింది. ఇప్పుడీ సినిమా తెలుగు ప్రేక్షకులను అలరించడానికి రెడీ అయింది. అక్టోబర్ 9న థియేటర్లలో రిలీజ్ కానుంది. ప్రచారంలో భాగంగా తాజాగా తెలుగు ట్రైలర్ రిలీజ్ అయింది. ఆధ్యాత్మిక గురువు నీమ్ కరోలి బాబా జీవితం ఆధారంగా 'హనుమాన్ అంశ్' సినిమా తెరకెక్కింది. ఇందులో శోభిత్ శ్రీవాత్సవ ప్రధాన పాత్ర పోషించారు. చందన్ ఆనంద్, పూర్ణిమ తివారి ఇతర కీలక పాత్రల్లో నటించారు. విశాల్ చతుర్వేది దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని త్రివిక్రమ్ శ్రీనివాస్ తెలుగులో రిలీజ్ చేయాలని భావించారు. కానీ చివరి నిమిషంలో ఆయన వెనక్కి తగ్గడంతో, ఓవర్ సీస్ లో రిలీజ్ చేసిన హోంబలే ఫిల్మ్స్.. ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేయడానికి ముందుకొచ్చింది. హిందీలో ప్రభంజనం సృష్టించిన ఈ సినిమా తెలుగు ప్రేక్షకులను ఏ మేరకు అలరిస్తుందో చూడాలి.



# చేతులెత్తి వేడుకుంటున్నా.. నా పేరు వాడొద్దు

సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ పేరు మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. గత కొన్ని రోజులుగా ఆయనకు రాజకీయంగా కీలక పదవి దక్కబోతోందంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారంపై బండ్ల గణేష్ తాజాగా స్పందించారు. తన పేరు ఉపయోగించి లేనిపోని ప్రచారాలు చేయొద్దని, వాటి వల్ల తన వ్యక్తిగత జీవితానికి ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు ఎలాంటి పదవులు, హోదాలపై ఆసక్తి లేదని స్పష్టం చేశారు. తాజాగా ఆయన చేసిన పోస్టు చర్చనీయాంశంగా మారింది. బండ్ల గణేష్ తన పోస్టులో.. 'దయచేసి మీ టైమ్‌పాస్ కోసం నా పేరు వాడి, నా జీవితానికి అన్యాయం చేయొద్దని చేతులెత్తి నమస్కరిస్తున్నాను' అంటూ విజ్ఞప్తి చేశారు. తనకు ఎలాంటి పదవులు, హోదాల మీద వ్యామోహం కానీ, ఆశ కానీ లేదని తేల్చి చెప్పారు. అంతేకాదు.. లేనిపోని విషయాలు మాట్లాడి తన పేరును ఉపయోగించడం ద్వారా తనకు ఇబ్బందులు కలిగించొద్దని కోరారు. తన పరిస్థితిని అర్థం చేసుకుని, తన పేరు ఉపయోగించకుండా తనకు ఎలాంటి ఇబ్బందులు కలిగించొద్దని మరోసారి చేతులెత్తి నమస్కరిస్తున్నానని పేర్కొన్నారు. సాధారణంగా తనదైన శైలిలో ఘాటుగా స్పందించే బండ్ల గణేష్ ఈసారి చాలా సున్నితంగా, భావోద్వేగంతో విజ్ఞప్తి చేయడం ఆసక్తిని కలిగిస్తోంది. ఇటీవల బండ్ల గణేష్‌కు రాజకీయంగా ఏదైనా కీలక పదవి దక్కబోతోందంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ ప్రచారంపై ఆయన ఇప్పటివరకు నేరుగా స్పందించలేదు. తాజా పోస్టులో మాత్రం తనకు ఎలాంటి పదవులు, హోదాలపై ఆసక్తి లేదని ప్రత్యేకంగా చెప్పడంతో.. ఈ వ్యాఖ్యలు రాజకీయ పదవుల ప్రచారాన్ని ఉద్దేశించే చేశారా? అనే చర్చ మొదలైంది. అయితే బండ్ల గణేష్ తన పోస్టులో ఎవరినీ, ఏ ప్రచారాన్ని నేరుగా ప్రస్తావించలేదు. బండ్ల గణేష్ గత కొంతకాలంగా సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటున్నారు. తనకు ఆత్మీయులైన వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పడంతో పాటు, తనను టార్గెట్ చేసే వారికి కూడా కొటేషన్ల రూపంలో కౌంటర్లు ఇస్తున్నారు. 'నా మౌనాన్ని బలహీనత అనుకోవద్దు.. సమయం కోసం ఆగుతున్నాను' అంటూ కామెంట్స్ సోషల్ మీడియాలో ఆసక్తి రేపారు. అలాగే కష్టాలు, పట్టుదల, నిజాయితీ, విజయం గురించి వరుస పోస్టులు చేస్తూ తనదైన శైలిలో స్పందించారు. అయితే, ఇప్పుడు మాత్రం పూర్తిగా భిన్న ధోరణిలో తన పేరు ఉపయోగించవద్దని చేతులెత్తి వేడుకోవడం చర్చనీయాంశంగా మారింది. తాజా పోస్టు చూసిన కొందరు నెటిజన్లు 'బండ్లన్నా.. ఏమైంది?' అంటూ ప్రశ్నిస్తున్నారు. మరికొందరు ఆయనకు మద్దతుగా స్పందిస్తున్నారు. ఇంకొందరు మాత్రం గతంలో ఆయన చేసిన ఘాటు పోస్టులను గుర్తు చేస్తూ కామెంట్లు చేస్తున్నారు. దీంతో బండ్ల గణేష్ తాజా పోస్ట్‌పై సోషల్ మీడియాలో భిన్నమైన స్పందనలు కనిపిస్తున్నాయి. ఇటీవల తన కుమార్తె వివాహం సందర్భంగా కూడా బండ్ల గణేష్ వార్తల్లో నిలిచారు. ఆ తర్వాత పబ్లిక్ ఈవెంట్లలో పెద్దగా కనిపించకపోయినా సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్‌గానే ఉన్నారు. తనకు నచ్చిన విషయాలపై స్పందిస్తూ, తనను ఉద్దేశించి వచ్చే వ్యాఖ్యలకు కౌంటర్లు ఇస్తూ కనిపించారు.





# అక్టోబర్ 15న 'జైలర్ 2'

సూపర్‌స్టార్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'జైలర్ 2' సినిమా మరో పది రోజుల్లో థియేటర్లలోకి రానుంది. రజనీకాంత్ కథానాయకుడిగా దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ తెరకెక్కిస్తున్న మూవీ ఇది. బ్లాక్ బస్టర్ 'జైలర్' సీక్వెల్ గా రూపొందుతోంది. దసరా కానుకగా అక్టోబర్ 15న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై భారీ అంచనాలు క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ ట్రైలర్ ను లాంచ్ చేశారు.

'జైలర్' కథ ఎక్కడ ముగిసిందో అక్కడి నుంచే 'జైలర్ 2' కథ ప్రారంభం అవుతుంది. మొదటి భాగానికి మించి ఉండేలా, భారీ స్థాయిలో స్టార్ కాస్టింగ్ తో ఈ సీక్వెల్ రూపొందించారు. ఇందులో టైగర్ ముత్తువేల్ పాండియన్ గా రజనీకాంత్ తిరిగొచ్చారు. ఆయన భార్యగా రమ్యకృష్ణ, కోడలిగా మిర్నా కనిపించారు. మిథున్ చక్రవర్తి, విద్యాబాలన్, ఎస్జే సూర్య, సూరజ్ వెంజరమూడు, అన్నా రాజన్, యోగిబాబు, జతిన్ శర్మ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మోహన్ లాల్, శివ రాజ్ కుమార్, హృతిక్ రోషన్, విజయ్ సేతుపతి, జాకీ ష్రాఫ్ స్పెషల్ క్యామియో రోల్స్ చేశారు. సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ భారీ బడ్జెట్ తో 'జైలర్ 2' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనిరుధ్ సంగీతం సమకూర్చగా.. విజయ్ కార్తీక్ కన్నన్ సినిమాటోగ్రఫీ నిర్వహించారు. నిర్మల్ ఎడిటింగ్ చేశారు. సితార ఎంటర్టైన్మెంట్స్ ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తోంది.



## ఆదర్శ కుటుంబం రిలీజ్ వాయిదా..

విక్టరీ వెంకటేష్, శ్రీనిధి శెట్టి, నారా రోహిత్, నివేదా పేతురాజ్, రావు రమేష్, సత్య బ్రహ్మాజీ నటించిన చిత్రం ఆదర్శ కుటుంబం. ఈ సినిమాకు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహించారు. హారిక హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై ఎస్ రాధాకృష్ణ నిర్మించారు. శ్రీమతి మమతా సమర్పించారు. ఈ సినిమా సాంకేతిక విభాగాల వివరాల్లోకి వెళితే.. మ్యూజిక్: ఎస్ తమన్, సినిమాటోగ్రఫి: రవి కే చంద్రన్, ఎడిటర్: నవీన్ నూలీ, ఆర్ట్ డైరెక్టర్: ఏఎస్ ప్రకాశ్, స్టంట్స్: కెవిన్ కుమార్ తమ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సినిమా అక్టోబర్ 9వ తేదీన రిలీజ్ కావాల్సి ఉంది. కానీ ఈ సినిమా విడుదలను వాయిదా వేస్తున్నట్టు నిర్మాత నాగవంశీ అధికారికంగా ప్రకటించారు. ఆదర్శ కుటుంబం సినిమా గురించిన సర్‌ప్రైజ్‌లు ఏమీ చెప్పడం లేదు. రాత్రి నుంచి మాపై సోషల్ మీడియాలో వేసుకొంటున్నారు. నాలుగు రోజుల క్రితమే తప్పుకుండా రిలీజ్ అవుతుందని చెప్పాం. కానీ ఆదివారం ఉదయం వరకు 4, లేదా 5 రోజులు ల్యాగ్‌లో ఉన్నాం. అప్పటికీ సినిమా తీసుకు రావొచ్చని అనుకొన్నాం. కానీ ఫ్రైడ్ మార్నింగ్ సినిమా రిలీజ్ అయితే మేము కూడా థియేటర్లోనే చూడాల్సిన పరిస్థితి ఉంది. నిన్న మార్నింగ్ వరకు ఓవర్సీస్ మార్కెట్‌కు కంటెంట్ ఇవ్వలేకపోయాం. అందుకే ఈ సినిమా రిలీజ్ వాయిదా వేయాలని అనుకొంటున్నాం అని నాగవంశీ తెలిపారు. ఈ సినిమాను సేఫ్ ప్రాజెక్టుగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నాం. ఆ తర్వాత కూడా సినిమా నచ్చుతుందా? లేదా? అనేది వేరే విషయం. ఈ సినిమాలో ఏ ఒక్క సీన్ కూడా వేలెత్తి చూపకుండా, విమర్శలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అనుకొన్నాం. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు, ధాని వల్ల భయం వల్ల మేము సరైన ప్రాజెక్ట్ ఇవ్వలేకపోతున్నాం అని ఆయన అన్నారు. ఈ సినిమా విషయంలో ముందే జాగ్రత్త పడి ఉంటే.. అక్టోబర్ 9వ తేదీకి వేరే సినిమాలు వచ్చి ఉండేవేమో. అలా చేయలేకపోయినందుకు సారీ. వెంకటేష్ ఫ్యాన్స్ నుంచి పబ్లిసిటీ సరిపోలేదనే ఫిర్యాదు కూడా ఉంది. అలాగే తమన్ బీజీగా ఉండటంతో ట్రైలర్ కూడా రెడీ కాలేదు. నాలుగు రోజుల ముందు సినిమాను వాయిదా వేయడం సరికాదు.

Printed, Published and Owned by POLOJU SRINIVASA CHARY, and Printed at SURYA DIGITAL PRINTERS, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305, Cell:9985389183. EmailId:vaarthavedhikasurya2025@gmail.com